# శిష్టకరణం లేఖ

శిష్టకరణ సంఘం వారి వార్త లేఖ

సంపుటి 3, సంచిక 9 | ఆగష్టు, 2023 | పుటలు 32


## ఈ సంచికలో...


| | |
|---|---|
| 2-3 | సమాజ వార్తవాహిని |
| 4-7 | కీర్తి కిరీటాలు |
| 8 | సంపాదకీయం |
| 8 | ముఖాముఖీ |
| 9 | బహిరంగ వేదిక |
| 10-12 | ఆలంబన క్షేత్రం |
| 13-14 | ఎ.ఐ.ఎస్.కె.ఎ. |
| 15 | ఎ.ఐ.పి.ఎస్.కె.ఎ |
| 16 | తెలంగాణ |
| 17-24 | ఆంధ్రప్రదేశ్ |
| 25 | యు.ఎస్.ఎ |
| 25 | కర్ణాటక |
| 25 | ఒడిషా |
| 26 | ఛత్తీస్ గఢ్ |
| 26 | పశ్చిమ బెంగాల్ |
| 27-28 | కలం స్నేహితులు |
| 28 | సౌందర్యమస్తు |
| 29 | వివాహ వేదిక |
| 30 | ఆరోగ్యమస్తు |
| 31 | మీ మాట! |
| 32 | ఇక్యవేదికపేజీ |


## సమ్మోహన శక్తి, తిరుగులేని శక్తి, శిష్ఠకరణ శక్తి

మునుపెన్నడు లేనంతగా శిష్టకరణ కుటుంబ సభ్యులు ఎవరికి వారుగా, ఎవరికి తోచిన విధంగా వారి యొక్క ఉద్యోగ వ్యాపారాలలో రోజంతా ఎంత శ్రమించినప్పటికీ, కులం కోసం అహర్నిశలు పాటుపడుతూ, కులానికి ఏదో మంచి చేయాలని తపనతో చేస్తుండడం నిజంగా ఇది ఒక అత్యంత సానుకూల అంశం, మహా అద్భుత విజయం. ఇప్పుడు పెద్దలంతా చేస్తున్న కృషి భావితరాలకు బంగారు బాట అని అనడంలో నిస్సందేహం. సహజంగా ఐక్యత అనే విషయంలో మిగతా వాళ్ళతో పోలిస్తే మనలో ఐక్యత తక్కువ అని మనమే కాదు బయటి వాళ్లు కూడా అంటుంటారు. నేను అంటాను అది ఒకప్పటి మాట.

నేటి మాట శిష్ఠకరణ శక్తి, సమ్మోహన శక్తి, తిరుగులేని శక్తి .

ఓబీసీ లో చేర్చమని శిష్ఠకరణ కార్పొరేషన్ ఛైర్మన్ శ్రీమతి అనూష పట్నాయక్ శ్రీ ఎస్.ఎం.కె మహంతి, శ్రీ బెనర్జీ, శ్రీ DV కృష్ణారావు, శ్రీ పోలుమహంతి ఉమా మహేశ్వరరావు, శ్రీ సన్ మూర్తి అనునిత్యం మన కులాన్ని OBC చేర్పించే అంశమై రాష్ట్ర కేంద్ర ప్రభుత్వ అధికార అనధికార వర్గాలను కలుస్తూ వారికి మన కులాన్ని ఓబీసీ లో చేర్పించే అంశాన్ని, దాని ఆవశ్యకతను వారికి వివరిస్తూ ఎనలేని కృషి చేస్తున్నారు. ఈరోజు మనకులాన్ని OBC లో చేర్పించేందులకు రాష్ట్ర ప్రభుత్వ సిఫారసు NCBC కి వెళ్లిందంటే, దాని వెనుక ఎంతోమంది అవిశ్రాంత శ్రమ ఉండనడంలో నిశ్శందేహం. అలాగే జాతీయ అధ్యక్షులు శ్రీ DV కృష్ణా రావు, పోలుమహంతి ఉమామహేశ్వరరావు, శ్రీ డబ్బీరు శ్రీనివాస్ (గాస్ వాసు), శ్రీ సదాశివుని కృష్ణ, నర్సన్నపేట, మరియు ఎందరో కుల పెద్దలు శ్రీకాకుళం నుండి, సన్ మూర్తి, శ్రీమతి పావని నాగార్జున, టీమ్ గా ఢిల్లీ వెళ్లి NCBC ఆఫీస్ కు విజ్ఞాపనలను అందజేయడం, మనయొక్క వాణిని వినిపించడం, అలాగే క్షేత్రస్థాయి సంఘాలను బలోపేతం చేసే విషయమై ఒక్కొక్క జిల్లాకు ఎన్నికలు నిర్వహిస్తూ చాలా కార్యక్రమాల్లో తాను ఒక భాగమై ముందుండి నడిపిస్తుండడం, నిజంగా మూడేళ్ల క్రితం ఏ సంఘంతో మాట్లాడిన నిరాశ, నిస్పృహ, తప్పు, మరెటువంటి ముందడుగు చర్యలు ఉండేవి కావు. ఈరోజు అన్ని జిల్లాలలో ఎన్నో రకాల వివాహ వధూవరు పరిచయ సమ్మేళనాలు జరుపుతూ జరిపిస్తూ, కులాంత వివాహాలు చేసుకున్న వాళ్లకి నిజంగా కులంలో ఉంటే ఎంత బాగున్నో కదా! అనే విధంగా ఈమధ్య విజయనగరంలో జరిగిన వివాహ వేదిక స్పష్టం చేసింది, అనడంలో నిస్సందేహం.

కరణాలలో రెండు వర్గాలు రెండు రైలు పట్టాలు అంటారు, అన్నా అనకపోయినా అది నిజం, కానీ ఒక్క విషయం ప్రస్తుతం ఆ రైలు పట్టాల పైనే ప్రస్తుతం వందే భారత్ రైలు నడిపిస్తున్నారు, కొద్దిరోజుల్లో బుల్లెట్ రైలు కూడా నడిపించే స్థాయికి వస్తారని ఆశిస్తున్నాను.

ఇకపై శిష్ఠకరణ యువతకు అంతా తానై, కథ, రచన, సేకరణ, స్క్రీన్ ప్లే, సహదర్శకత్వం, దర్శకత్వం, మాటల రచన, ప్రచారకత్వం, నాయకుడు, ప్రతినాయకుడు, ఏ ప్రోగ్రాం ని ఎప్పుడు కండక్ట్ చేయాలో, అర్హులేవరో, ప్రోగ్రాం ఎక్కడ జరుగుతుందో, జరగట్లేదో విషయాలన్నింటిని అనుక్షణం ప్రతిక్షణం వాట్సాప్ గ్రూపులలో చక చకా సాక్ష్యాధార ఫోటోలతో ప్రచారాన్ని లైవ్ టెలీకాస్ట్ చేస్తుంటారు. ఎవరైనా తననేమన్నా అంటుంటే తక్షణమే తాను అడ్మిన్ గా గ్రూపులన్నింటినీ LOCK చేసేయడం ఆయన చేస్తారు.

ఏదేమైనా కర్ణపోలను ప్రతిరోజూ మనం కర్ణపోల్లం అని జ్ఞాపకం తెప్పిస్తున్నారనడంలో నిశ్శందేహం.

ఇలా ప్రతి నీటిబొట్టు మహా సముద్రమైనట్లు, సముద్రం పై వారధికి అవతార పురుషుడైన రామునికి ఉడుత సహాయపడినట్లు, ప్రతి దారపు పోగు పెద్ద మోకు తాడైనట్లు ప్రతి ఒక్కరు కులాన్ని ఒకతాటిపై తెచ్చి అవిచ్ఛిన్న శక్తిగా ముందుకు నడుద్దాం...

నడిపిద్దాం...

కులం కోసం శ్రమిద్దాం, మన బలమేమిటో నిరూపిద్దాం, చేయి చేయి కలుపుదాం...

సఖ్యతతో కులాన్ని ముందుకు నడిపిద్దాం!

జై శిష్ఠకరణం, జై జై శిష్ఠకరణం!

యావత్ శిష్ఠకరణాలు ముక్తకంఠం తో కోరుకుంటున్నది ఏమిటంటే మనమంతా ఏకమై ఐక్యతతో OBC ని మీవంటి పెద్దల హయాంలో సాధించాలని, ఆపేరు మీకే అంకితం కావాలి...అంతేగాక మన ఆంధ్రప్రదేశ్ లో BC "A" కూడా సాధించుకుని మన తర్వాత తరాల వారు ఎంతో అభివృద్ధి సాధించాలని కోరుకుంటూ, కుల సమాజ అభివృద్ధికి పాటుపడుతున్న మీ అందరికి పేరుపేరునా పాదాభివందనం తెలియజేసుకుంటూ..


*- వి.ఎస్.ఆర్.ఎన్ .ప్రసాద్*

*టెక్కలి సంతవురిటి, 9494001194*


## కొన్ని అస్వీకారాలు


ఈ పత్రిక శిష్టకరణ సంఘానికి చెందిన ఒక స్వచ్ఛంద బృందం, శిష్టకరణం డిజిటల్ టీమ్ వారి ప్రచురణ. ఒక స్వచ్ఛంద గ్రూపు ప్రచురణగా, ఏ ఇతర అసోసియేషన్ తో ఎలాంటి అనుబంధం లేకపోగా, ఇది వాస్తవానికి, మన సమాజంయొక్క అన్ని అసోసియేషన్ లు మరియు గ్రూపుల నుంచి అప్ డేట్ లను మీకు తీసుకురావడానికి ప్రయత్నిస్తుంది.

ఈ పత్రికకు సంబంధించిన ఒక అంశం, చట్టబద్ధమైన నమోదు (రిజిస్ట్రేషన్) చేయడం గురుంచి చూస్తున్నాం. మా ప్రాథమిక అంచనా ప్రకారం ఈ పత్రికకు, 4 ముఖ్య కారణాల వల్ల, రిజిస్ట్రేషన్ అవసరం లేదు: (1) ఇది ఒక అంకాత్మక పత్రిక (డిజిటల్ మ్యాగజైన్), దీని కొరకు ప్రస్తుతం ఎలాంటి ప్రభుత్వ నిబంధనలు లేవు, (2) ఇది ముద్రిత పత్రిక కాదు, దేనికైతే RNI (రిజిస్ట్రార్ ఆఫ్ న్యూస్పేపర్స్ ఫర్ ఇండియా) యొక్క ఆమోదం అవసరం అవుతుంది (3) ఇది వాణిజ్య కార్యకలాపం కాదు, కేవలం మన సంఘం సభ్యుల సహకార స్వచ్ఛంద ప్రయత్నం, మరియు (4) ఇది ప్రైవేట్ ప్రసరణ కొరకు మాత్రమే, అంటే ఇది శిష్టకరణం సంఘ సభ్యులకు మాత్రమే ఉద్దేశించబడింది. అయితే, ఈ విషయంలో మేం సలహా తీసుకొనేందుకు సిద్ధంగా ఉన్నాం. స్పష్టత ఉంటె అన్ని చట్టబద్ధమైన ఆవశ్యకతలకు కట్టుబడి ఉంటామని పునరుద్ఘాటిస్తున్నాం.

ఇక ఇందులో ప్రచురించిన విషయాలకు వస్తే, ప్రతి విషయమూ, ప్రకటనలతో సహా, పబ్లిషింగ్ టీమ్ కు ఎలాంటి వాణిజ్య ప్రయోజనం లేకుండా ప్రచురింప బడుతుంది. ప్రతి విషయం మన సంఘ సభ్యుల నుంచి స్వచ్ఛందంగా వచ్చినవే, లేదా న్యూస్ మీడియా మరియు సోషల్ మీడియా (ఫేస్ బుక్, వాట్సాప్ వగైరా) లాంటి పబ్లిక్ డొమైన్ లో ఉన్న వనరుల నుంచి వచ్చినవి మాత్రమే.

ఏ విషయం మీదైనా మీకు ఏవైనా అభ్యంతరం ఉన్నట్లయితే, దయచేసి ఐక్యవేదిక డిజిటల్ టీమ్ ని సంప్రదించండి (వారి వివరాలు చివరి పేజీలో).


www.skiv.online

# సమాజ వార్తవాహిని

## ఓబీసీ కొరకు ఢిల్లీ లో శిష్టకరణ నాయకుల ముమ్మర ప్రయత్నాలు

గౌరవ యన్ సి బి సి ఛైర్మన్ ని, గౌరవ కేంద్ర మంత్రి ని, పార్లమెంటు సభ్యులను కలిసి మన ఓబిసి గురించి ప్రయత్నించడానికి ఈ రోజు 2023-7-18 నాడు విశాఖపట్నం ను శ్రీ వెంకటేశ్వర బెనర్జీ, శ్రీ ఆరికతోట చంద్రమౌళి, శ్రీ జయితి ఉమామహేశ్వరరావు, శ్రీ డి హరినాథ్, శేఖరమంత్రి శ్రీనివాసరావు, డొంకాడా అనిల్.

మరో బ్యాచ్ లో శ్రీ పోలుమహంతి ఉమామహేశ్వరరావు,



శ్రీమతి కూరాడపావని మరియు శ్రీ సన్మూర్తి తదితరులు కూడా ఢిల్లీ ప్రయాణమయ్యారు.

19-7-2023, బుధవారం ఉదయం గౌరవనీయులైన రాజ్యసభ సభ్యులు శ్రీ జీవీఎల్ నరసింహారావు గారిని ఢిల్లీలో తన నివాసంలో ఓబీసీ సాధన కోసం శిష్ట కరణం, కలింగ వైశ్య, సొండి, కుల పెద్దలు కలవడం జరిగింది. ఎంపీ గారు మా అందరికీ అల్పాహారం తన నివాసంలో ఏర్పాటు చేయడం జరిగింది. ఓబిసి విషయంలో ఎన్సీబీసీ చైర్మన్ గారిని కలుసుకోవటానికి అపాయింట్మెంట్ తీసుకోవడం జరిగింది. ఓబీసీ సాధన విషయంలో రాజ్యాంగవరంగా ఎలా ముందుకు వెళ్లాలి ఎంపీ చాలా క్లుప్తంగా అన్ని కులాలకు ఏం చేయాలి, ఎలా ముందుకు సాగాలి అని చాలా వివరంగా అందరికీ వివరణ చేయడం జరిగింది. మన శిష్ట కరణం కమ్యూనిటీకి సహకరిస్తున్న శ్రీ జీవి.ఎల్ నరసింహారావు గారికి ధన్యవాదాలు. దశాబ్దాల కల కళింగ వైశ్య, శిష్టకరణ, సోండి కులాల OBC రిజర్వేషన్లు ఢిల్లీ స్థాయిలో ఎంపీ



జీవీఎల్ చొరవతో ప్రారంభమయ్యాయి

వీరందరితో తొలుత తన నివాసంలో సమావేశమైన జీవీఎల్ పూర్తి వివరాలతో మరోసారి కూలంకషంగా చర్చించారు. అనంతరం ఎంపీ జీవీఎల్ వారిని కేంద్ర సామాజిక న్యాయశాఖ మంత్రి డాక్టర్ వీరేంద్రకుమార్, ఎన్సీబీసీ చైర్మన్ శ్రీ హన్సరాజ్ అహిర్‌ల వద్దకు తీసుకెళ్లి పై మూడు సామాజికవర్గాల వెనుకబాటుతనం, కేంద్ర ఓబిసిల జాబితాలో చేర్చాల్సిన ఆవశ్యకతను వారిద్దరికీ క్షుణ్ణంగా వివరించారు.




శ్రీ జీవీఎల్ నరసింహారావు గారికి శ్రీ పోలుమహంతీ ఉమా మహేశ్వరరావు గారు ఒక జ్ఞాపిక అందించారు.

**కేంద్ర సామాజిక న్యాయ శాఖ మంత్రి శ్రీ వీరేంద్ర కుమార్‌తో సమావేశం**

ఎంపీ జీవీఎల్ నరసింహారావు కళింగవైశ్య, శిష్టకరణ, సొండి సంఘాల ప్రతినిధులతో కలిసి కేంద్ర సామాజిక న్యాయశాఖ మంత్రి డాక్టర్ వీరేంద్ర కుమార్‌తో



సమావేశమయ్యారు. వారిని ఓబీసీ కమ్యూనిటీలో చేర్చాల్సిన ఆవశ్యకతపై ఆయా సంఘాల ప్రతినిధుల సమక్షంలో జీవీఎల్ తన నివేదికను సమర్పించారు. మంత్రి తక్షణమే స్పందించాలని మంత్రివర్గ అధికారులను పిలిపించి పరిశీలించి తదుపరి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

**NCBC ఛైర్మన్ శ్రీ హన్సరాజ్ అహిర్‌తో సమావేశం**

ఆ తర్వాత ఎంపీ జీవీఎల్ నరసింహారావు జాతీయ వెనుకబడిన తరగతుల కమిషన్ ఛైర్మన్ శ్రీ హన్సరాజ్ అహిర్‌ను కలిసేందుకు కళింగవైశ్య, శిష్టకరణ, సోండి సంఘం ప్రతినిధులతో వెళ్లారు. శ్రీ అహిర్, ఎంపీ జీవీఎల్



అభ్యర్థన మేరకు, వారి సామాజిక నేపథ్యం మరియు వెనుకబాటుతనాన్ని వివరిస్తూ ఛైర్మన్‌కు వివరించారు.

ఎన్‌సిబిసి ఛైర్మన్ శ్రీ హన్సరాజ్ అహిర్ మాట్లాడుతూ, పైన పేర్కొన్న మూడు తరగతులు మరియు తూరుపు కాపులను ఎన్‌సిబిసి దృష్టికి తీసుకువెళ్లడానికి తాను ఆగస్టు 1వ తేదీన ఆంధ్రప్రదేశ్‌కు వస్తానని తెలిపారు.

ఎంపీ జీవీఎల్ నిర్వహించిన బ్యాక్ టు బ్యాక్ సమావేశాలపై మూడు సామాజిక వర్గాల ప్రతినిధులు హర్షం వ్యక్తం చేస్తూ ఎంపీ జీవీఎల్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

**శ్రీ రామ్మోహన్ నాయుడు కు వినతిపత్రం**

శిష్టకరణాలను ఓబీసీలో చేర్చడంలో ముఖ్య పాత్ర వహిస్తూ, గౌరవ పార్లమెంట్ సభ్యులు శ్రీ కింజరాపు రామ్మోహన్ నాయుడు ఇదివరకు 3సార్లు పార్లమెంట్ లో



ఆ విషయాన్ని ప్రస్తావించడం జరిగింది. ఈ నేపథ్యంలో, రాష్ట్ర శిష్టకరణ సంఘ అధ్యక్షుడు శ్రీ పోలుమహంతి. ఉమామహేశ్వరరావు , శ్రీమతి కూరాడ. పావని గారు సన్ మూర్తి, ఢిల్లీ లో శ్రీ రామ్మోహన్ నాయుడు గారిని వారి నివాసం లో కలిసి, వినతిపత్రం అందచేశారు.

**శ్రీ రామ్మోహన్ నాయుడు ఆధ్వర్యం లో మంత్రి శ్రీ వీరేందర్ సింగ్ ను కలిసిన సిక్కోలు నాయకులు**

శిష్టకరణాలు, కళింగ వైశ్యులు, సొండి, కులాల నాయకులు, శ్రీకాకుళం ఎంపి రామ్మోహన్ నాయుడు ఆధ్వర్యంలో కేంద్ర సామాజిక న్యాయ శాఖామంత్రి వీరేందర్ సింగ్ ను కలిసి వినతపత్రం అందజేశారు. పై కులాలను OBC జాబితాలో చేర్చమని అభ్యర్థించారు. కేంద్ర మంత్రి తప్పనిసరిగా చేర్చుతామని హామీఇచ్చారు. అయితే కొన్ని పద్ధతులు ఉన్నాయని అవి పూర్తి అయిన వెంటనే చేస్తామని చెప్పారు. శ్రీకాకుళం సిష్టకరణ సంఘం అధ్యక్షులు డబ్బిరు శ్రీనివాస్ (వాసు) కోశాధికారి పురిటి కిరణ్, తెలుగు దేశం పార్టీ సాధారికత కార్యదర్శి



సదాశివుని వెంకటేశ్వరరావు గారు మరియు రాష్ట్ర తెలుగు దేశం పార్టీ వెనుకబడిన తరగతుల సాధారికత కన్వీనర్ జిల్లా కళింగ వైశ్య అధ్యక్షులు బోయిన గోవింద రాజులు గారు, పివి రమణ మరికొందరు నాయకులు పాల్గొన్నారు.

మన నాయకులు అందరు కలిసి సమిష్టి గ ఓబీసీ సాధన వీరి ప్రయత్నాలు .కు చేస్తున్న ప్రయత్నాలు హర్షణీయం కల అయి మన భావి తరాలకు ఓబీసీ అన్నీ సఫలీకృతం " నెరవేరాలనిలేఖ.మనస్పూర్తిగా కోరుకుంటుంది "

# సమాజ వార్తవాహిని

## పార్లమెంట్ లో ఓబీసీ అంశం లేవనెత్తిన శ్రీ జి వి ఎల్, మంత్రి సమాధానం

26/07/2023 నాడు పార్లమెంట్లు లో తూర్పు కాపులు, శిష్టకరణాలు, కళింగ వైశ్యులు, సోండీలకు OBC హోదా కల్పించడం పై పార్లమెంటులో స్పష్టత కోరిన ఎంపీ జీవీఎల్ నరసింహారావు, పట్టు వదలక తన ప్రయత్నం కొనసాగింపు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నుంచి ఈ కులాలను చేర్చేందుకు ఎలాంటి సిఫారసు రాలేదని స్పష్టం చేసిన కేంద్ర మంత్రి డాక్టర్ వీరేంద్ర కుమార్.

తూర్పు కాపులు, శిష్టకరణాలు, కళింగ వైశ్యులు మరియు సోండీలకు OBC హోదా పొందడంలో తన ప్రయత్నాలను కొనసాగిస్తున్న క్రమంలో ఈ కులాలను ఓబీసీల కేంద్ర జాబితాలో చేర్చేందుకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం నుంచి సిఫారసు వచ్చిందా అని బీజేపీ ఎంపీ జీవీఎల్ నరసింహారావు పార్లమెంట్లో కేంద్ర సామాజిక న్యాయం, సాధికారత శాఖ మంత్రి డాక్టర్ వీరేంద్ర కుమార్ ను ప్రశ్నించారు. దీనిపై మంత్రి స్పందిస్తూ రాష్ట్ర ప్రభుత్వం నుంచి ఈ విషయమై ఎలాంటి సిఫారసు రాలేదనీ స్పష్టం చేశారు.

జీవీఎల్ ఈ విషయం పై సప్లిమెంటరీ ప్రశ్నలు వేస్తూ, ఓబీసీల సెంట్రల్ లిస్ట్‌లో ఏ కులాన్నైనా చేర్చాలంటే అనుసరించాల్సిన విధానం పై కేంద్ర సామాజిక న్యాయ శాఖ సహాయ మంత్రి శ్రీమతి ప్రతిమా భౌమిక్ ను ప్రశ్నించారు. దానికి మంత్రి సమాధానమిస్తూ, OBCల సెంట్రల్ లిస్ట్‌లో ఏదైనా కొత్త కులాన్ని చేర్చాలంటే రాష్ట్ర ప్రభుత్వం మొదటి దశలో అన్ని డాక్యుమెంటరీ రికార్డ్స్ ఆధారాలతో కూడిన నుండి నిర్దిష్ట సిఫార్సు అవసరమని మంత్రి చెప్పారు. తరువాత NCBC సిఫార్సును పరిశీలించి కేంద్ర ప్రభుత్వానికి తగిన సిఫార్సును చేస్తుందనీ, ఈ సిఫార్సును స్వీకరించిన తర్వాత ఆయా కులాలను OBCల కేంద్ర జాబితాలో చేర్చడానికి కేంద్ర ప్రభుత్వం సిఫార్సులను అనుకూలంగా పరిశీలిస్తుంది అని తెలియచేశారు.

ఈ విషయంపై బిజెపి ఎంపి శ్రీ జీవిఎల్ నరసింహారావు మాట్లాడుతూ, ఈ విషయంలో ఎన్‌సిబిసి స్వయంచాలకంగా చర్య తీసుకోవాలి మరియు ఈ కులాల ప్రతినిధులతో బహిరంగ విచారణలు నిర్వహించి నుండి అభిప్రాయాలు మరియు సిఫార్సులను కోరడానికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని సందర్శించాలని తాను అభ్యర్థించినట్లు తెలిపారు. తూర్పుకాపులు, శిష్టకరణాలు, కళింగ వైశ్యులు, సోండీలను కేంద్ర ఒబిసిల జాబితాలో చేర్చే ప్రక్రియను వేగవంతం చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని జీవీఎల్ కోరారు. మరియు ఎన్‌సిబిసి ఛైర్మన్ శ్రీ హన్సరాజ్ అహిర్ ఆగస్టు 1వ తేదీన ఆంధ్రప్రదేశ్‌లో పర్యటించేందుకు అంగీకరించారని, ఈ





కులాలను ఒబిసిల సెంట్రల్ లిస్ట్‌లో చేర్చేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటారని తెలియజేయడానికి తాను సంతోషిస్తున్నాను అని ఎంపి జివిఎల్ నరసింహారావు తెలియచేసారు.

## ఎన్‌సీబీసీకు సిఫార్సు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం లేఖ



ఓబీసీ జాబితాలో చేర్చేందుకు వీలుగా బిల్లుకు తుది రూపం వచ్చేలా కృషి చేస్తున్నారు. ప్రస్తుతం ఓబీసీ అంశం ఎన్‌సీబీసీ వద్ద కీలక దశలో వుంది. శిష్టకరణాల ప్రతినిధులు ఢిల్లీకి వెళ్లారు. ఓబీసీ ప్రక్రియపై రాష్ట్ర ప్రభుత్వం సహకారం అందించాలని ముఖ్యమంత్రి వైఎస్‌జగన్మోహన్ రెడ్డిని ఏపీ శిష్టకరణ వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ఛైర్పర్సన్ శ్రీమతి అనూషా పట్నాయక్ కోరగా సీఎం కూడా సానుకూలంగా స్పందించారు. ఈ సందర్భంలో శిష్టకరణాలను ఓబీసీ జాబితాలో చేర్చాలని సిఫార్సు చేస్తూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం వెనుకబడిన తరగతుల జాతీయ కమిషన్ (ఎన్‌సీబీసీ) కు తాజాగా లేఖ పంపింది. రాష్ట్రప్రభుత్వం నుండి తాజాగా సిఫార్సు లేఖ కావాలని ఎన్‌సీబీసీని కోరిన మేరకు ఏపీ శిష్టకరణ వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ తరపున ఏపీ శిష్టకరణ సంఘం అధ్యక్షులు ఎస్.ఎన్.కే. మహంతి, ప్రధానకార్యదర్శి ఆరికతోట చంద్రమౌళి, కార్యదర్శి డొంకాడ అనిల్ కుమార్, ఉపాధ్యక్షులు బగ్గం శ్రీనివాస రావు 26/07/2023 నాడు అమరావతి వెళ్లారు. ఈ నేపథ్యంలో తాజా సిఫార్సు లేఖను శిష్టకరణాల రాజకీయ ఆర్థిక సామాజిక అంశాలతోకూడిన సమగ్ర నివేదికతో ఎన్‌సీబీసీకి పంపుతూ లేఖ ప్రతిని అనూషాపట్నాయక్‌కి అందజేశారు. ఈపరిణామంతో శిష్టకరణాలను ఓబీసీజాబితాలో చేర్చేందుకు నూటికి నూరు శాతం మార్గం సుగమం అయ్యింది.

## రాష్ట్ర ప్రభుత్వ ఉత్తర్వుల కాపీ అందచేత

6-07-2023 తేదీన, శిష్ట కరణ కులంతో పాటు నాలుగు కులాలను ఒ.బి.సి. జాబితా లో చేర్చటానికి యన్.సి.బి.సి కి మరియు కేంద్ర ప్రభుత్వంనకు సమగ్ర నివేదికను పంపిన రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన



ఉత్తర్వుల కాపీని, న్యూఢిల్లీ లో మన గౌరవ జి.వి.యల్. నరసింహారావు కి స్వయంగా ఢిల్లీ లో అందించిన మన శిష్ట కరణ సంఘం కుల పెద్ద ఒ.బి.సి. ఛైర్మన్ శ్రీ యన్. గజపతి రావు.

## శిష్టకరణాలందరికి వినమ్ర విజ్ఞప్తి

మనకు బిసి-డి గ్రూపులో రెండు తెలుగు రాష్ట్రాలలోనూ, అలాగే బిసిలో తమిళనాడు, పాండిచేరిలోనూ చేర్చబడిఉన్న విషయం తెలిసినదే. అయితే మనలో చాలామంది బిసి-డి సర్టిఫికేటు అవసరం పడక ఇప్పటివరకు తీసుకోలేనట్లు తెలుస్తోంది. ఎందుకంటే చాలామంది మా ఇంటిపేరు సర్టిఫికేటు పంపండి అని అడుగుతున్నారు. దీనిని బట్టే అర్థమవుతోంది. మనకు 2009 లో బిసి డి వచ్చింది. ప్రతీ ఒక్క కుటుంబం కనీసం కుటుంబపెద్ద పేరుతోనైనా బిసి-డి సర్టిఫికేటు తీసుకుని ఉంచుకోండి. దాని ఆధారంగా తరవాత అవసరమైనపుడు వారి పిల్లలకు తీసుకోవడం సులభమవుతుంది. బిసి-డి సర్టిఫికేటు యివ్వడం రానురాను కష్టతరమవుతుంది. వేరేవేరే కొత్తనిబంధనలు పెడతారు. కాబట్టి ఇపుడే తీసుకోండి. ఈ నెలలో అయితే ఉచితంగా గ్రామసచివాలయంలో ఇస్తున్నారు. అందరూ తప్పక తీసుకుని ఉంచుకోండి. రేప్పొద్దున్న ఓబిసి అయితే ఆ సర్టిఫికేటు కావాలంటే బిసి-డి సర్టిఫికేటు చూపమంటారు. ఆలోచించండి. ఈ సర్టిఫికేటు స్కూలు, కాలేజీ అడ్మిషన్లు, ఉద్యోగాలకే కాదు, ఇండ్లు, ఇళ్ళస్థలాలూ, ప్రభుత్వ పథకాలన్నిటికి, రాజకీయ పదవులకు ఎన్నికలలో పోటీచేయడానికి, అత్యంత అవసరం.

అందరికి తెలియపరచండి. అన్ని శిష్టకరణాలగ్రూపులకూ ఫార్వార్డుచేయండి.

*సదాశివుని లక్ష్మణరావు*
*విశాఖపట్నం*

# కీర్తి కిరీటాలు

## వి.జె.ఫ్ ఎన్నికలలో లో శిష్టకరణ అభ్యర్థులు







శ్రీ రఘుపాత్రుని నాగరాజు పట్నాయక్ ప్రధాన కార్యదర్శిగా, శ్రీ శేఖరమహంతి విజయకృష్ణ, కోశాధికారిగా, ఎంతో ప్రతిష్టాత్మకంగా జరుగుతున్న వైజాగ్ జర్నలిస్ట్ ఫోరం కార్యవర్గ ఎన్నికల పోటీచేయనున్నారు.మన శిష్టకరణజర్నలిస్టులందరూ వారి అమూల్యమైన ఓటును వేసి గెలిపించాలని కోరుకుంటున్నాము. “లేఖ“ శుభాభినందనలు.

## ఏ ఎస్ ఎల్ (డి ఆర్ డి వో) డైరెక్టర్ గా శ్రీ పాపారావు



హైదరాబాదు వాస్తవ్యులు, మన శిష్టకరణం అంతరిక్ష శాస్త్రవేత్త డా. బహదూర్షా పాపారావు గారిని హైదరాబాదులోని డి ఆర్ డి వో, అడ్వాన్స్ డ్ సిస్టమ్స్ లేబొరేటరీ (ఏ ఎస్ ఎల్), ఏపీజే అబ్దుల్ కలాం మిస్సైల్ కాంప్లెక్స్ డైరెక్టర్ గా 1-7-2023 నుంచి నియమితులైనందుకు అభినందనలు. (భువన కరణం పేజీలో వీరి గురుంచి చదవండి.)


Asian Council of Science Editors

June 17, 2023

Dear Raghupatruni Bhima Rao,

On behalf of the Asian Council of Science Editors (ACSE), it is my utmost pleasure to extend a warm welcome to you as our newest Basic Members. We are thrilled to have you in our esteemed community of science editors dedicated to promoting excellence in scholarly publishing.

## సైన్స్ సంపాదకీయులుగా డా. భీమారావు

భువనేశ్వర్ వాస్తవ్యులు అయిన డా. రఘుపాత్రుని భీమారావు గారు ఏషియన్ కౌన్సిల్ ఆఫ్ సైన్స్ సంపాదకులలో ఒకరిగా ఎన్నుకోబడ్డారు. వారికి లేఖ శుభాకాంక్షలు అందజేయుచున్నది.

## సినీ మ్యూజిక్ డైరెక్టర్ NS Parsu



హైదరాబాద్ వాస్తవ్యులు శ్రీ నందిగాం శివప్రసాద్. ఈయన మన కమ్యూనిటీకి సంబంధించిన ప్రముఖ మ్యూజిక్ డైరెక్టర్. ఈయన స్వరపరిచిన పాటలు మరియు బ్యాగ్రౌండ్ మ్యూజిక్ తో త్వరలో విడుదలవుతున్న సర్కిల్ అనే సినిమాను ఆదరించండి. ఇందులో శివ ప్రసాద్ గారి స్వరపరిచిన పాటలు విని ఆనందించండి.

గతంలో ఈయన మనసా, ఊహ, చిత్రం, ఒక్కడు మిగిలాడు, అమృతారామం సినిమాలకు మ్యూజిక్ డైరెక్టర్ పని చేశారు ఇప్పుడు సర్కిల్ ద్వారా మరొకసారి తన స్వరాలను మనకు అందిస్తున్నారు. ఈ సినిమా పోస్టర్ పైన NS Parsu అని ఉంటుంది.

## వి ఆర్ ఓ ల ఉపాధ్యక్షుడి గా శ్రీ మురళి



విజయవాడలో జరిగిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గ్రామ రెవెన్యూ అధికారుల సంఘం సర్వసభ్య సమావేశంలో జరిగిన ఎన్నికలలో సాలూరు వాస్తవ్యులు, శ్రీ బెహరా మురళిని రాష్ట్ర ఉపాధ్యక్షునిగా ఏకగ్రీవంగా ఎన్నుకొన్నారు. వీరికి అభినందనలు.

## శ్రీమతి గంగా ప్రసాద్ కు క్యూమ్యాథ్స్ సత్కరణ

శ్రీమతి గంగా ప్రసాద్, బెంగుళూరుకు చెందిన w/o డాక్టర్ చౌదరి ప్రసాద్ని క్యూమ్యాత్స్ మేనేజ్మెంట్, హోటల్ రాడిసన్ బ్లూలో 2 జూలై 2023న వారి డెసెనియల్ వేడుకల్లో భాగంగా సత్కరించింది. ‘లేఖ’ నుండి హృదయపూర్వక అభినందనలు.









## ‘బ్యాక్స్ట్రీట్’ కు బెస్ట్ ట్యాప్రూమ్ అవార్డు

'బ్యాక్స్ట్రీట్ బ్రూవరీ' 'బెస్ట్ ట్యాప్రూమ్ అవార్డు' (ఉత్తమ బీర్) గెలుచుకుంది. జూలై 5న, బెంగుళూరులోని రిట్జ్ కార్ల్టన్లో, 'ఛాంపియన్స్ మరియు రాబోయే సూపర్స్టార్స్' ప్రపంచంలోని ఆహార మరియు పానీయాల పరిశ్రమ విజయాన్ని పురస్కరించుకుని 'ఈజీ డైనర్ ఫుడీ అవార్డ్స్' ఈవెంట్ యొక్క 4వ ఎడిషన్ పాక శాస్త్ర మరియు హాస్పిటాలిటీ దిగ్గజాల సమక్షంలో జరిగింది.






చెన్నైకి చెందిన శ్రీ అరవిందన్ మరియు శ్రీమతి జయంతి అరవిందన్ సగర్వ కుమార్తె అయిన ‘బ్యాక్స్ట్రీట్’ యజమాని మా యువకిశోరం అంకిత అరవిందన్ను ‘లేఖ’ అభినందిస్తోంది. శ్రీమతి జయంతి డబ్బీరు కుటుంబానికి చెందినవారు.



## దస్తావేజు లేఖర్ల జాయింట్ సెక్రెటరీగా శ్రీ శ్రీనివాసరావు ఎన్నిక



ఒంగోలు పట్టణంలో జరిగిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర దస్తావేజు లేఖర్ల సంక్షేమ సంఘం కార్యవర్గ సమావేశం ఎన్నికలలో కూర్మన్నపాలెం వాస్తవ్యులు, మన దస్తావేజు లేఖరి అయిన శ్రీ శేఖరమంత్రి శ్రీనివాసరావు అనకాపల్లి జిల్లా నుండి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర దస్తావేజు లేఖర్ల సంక్షేమ సంఘం జాయింట్ సెక్రెటరీగా ఎన్నికయారు.

## ప్రధాన వక్తగా శ్రీ గౌరీప్రసాద్



ఇన్స్టిట్యూట్ ఫర్ ఇంజినీరింగ్ రీసెర్చ్ అండ్ పబ్లికేషన్ (IFERP) ఇటీవల IFERP-PESITM స్టూడెంట్ చాప్టర్ స్కిల్ డెవలప్మెంట్ ప్రోగ్రామ్ అనే ఒక అద్భుతమైన ఈవెంట్ను నిర్వహించింది, ఇది డేటా అనలిటిక్స్ రంగంలో రాణించడానికి అవసరమైన జ్ఞానం మరియు నైపుణ్యాలతో విద్యార్థులను బలోపేతం చేయడంపై దృష్టి పెట్టింది. ఈ ప్రతిష్టాత్మక కార్యక్రమంలో శ్రీ గౌరీప్రసాద్ మార్కొండపట్నాయికుని ముఖ్య వక్తగా మరియు ముఖ్య వనరుల వ్యక్తిగా వ్యవహరించారు.

# కీర్తి కిరీటాలు

## డాక్టర్ ఎన్.జి.నిహాల్ కు పలు ఫెలోషిప్లు




యువ శిష్టకరణం దిగ్గజం డాక్టర్ ఎన్ జి నిహాల్ (నడుకూరు జ్ఞాన్ నిహాల్) MD (మనోరోగచికిత్స), కౌసల్య కౌన్సెలింగ్ సెంటర్ కన్సల్టెంట్ సైకియాట్రిస్ట్ మరియు తెలంగాణ జర్నల్ ఆఫ్ ఐఎంఎ (2022 నుండి) పీర్ రివ్యూయర్ అందుకున్న పలు ఫెలోషిప్ లకు 'లేఖ' అభినందనలు తెలియజేస్తోంది. అవి వరల్డ్ సైకియాట్రీ అసోసియేషన్ (2022) ఎర్లీ కెరీర్ ఫెలోషిప్; YPCON2023 కాన్ఫరెన్స్‌లో ఆసియా ఫెడరేషన్ ఆఫ్ సైకియాట్రిక్ అసోసియేషన్ (2022) యంగ్ స్కాలర్ ఫెలోషిప్, మరియు ఇండియన్ సైకియాట్రిక్ సొసైటీచే, 2023లో 5 ఆగస్టు 2023న భారతదేశంలోని తాజ్ లేక్‌ఫ్రంట్, భోపాల్‌లో జరగబోయే IPS నేషనల్ యంగ్ సైకియాట్రిస్ట్ కాన్ఫరెన్స్ ఫెలోషిప్.

'GEN-Z మరియు దాని గొడవ పర్యావరణం, సోషల్ మీడియా మరియు A.I.' పరిశోధనా అంశంపై 10 ప్రచురణలు మరియు ప్రెజెంటేషన్‌లను అతని పేరు మీద ఉన్నాయి. ఇతను డాక్టర్ నడుకూరు నూకరాజు (శ్రీ N M పోతురాజు సోదరుడు, మా సీతమ్మధార శిష్టకరణం సంఘం నుండి), రిటైర్డ్ AMC ప్రొఫెసర్ కుమారుడు.

## సీనియర్ సిటిజన్స్ ఉపాధ్యక్షులుగా శ్రీ మల్లేశ్వరరావు ఎన్నిక




సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులుగా శ్రీకాకుళం జిల్లా అధ్యక్షులు బలివాడ మల్లేశ్వరరావు నియమితులయ్యారు. రాష్ట్ర స్థాయి సీనియర్ సిటిజన్ల సర్వసభ్య సమావేశం పశ్చిమ గోదావరి జిల్లా ద్వారకాతిరుమలలో నిర్వహించారు.

ఈ సందర్భంగా జరిగిన ఎన్నికలలో బలివాడ మల్లేశ్వరరావును రాష్ట్ర ఉపాధ్యక్షులుగా, శ్రీ కళ్లేపల్లి సోమసుందర్రావును రాష్ట్ర కార్యవర్గసభ్యునిగా ఎన్నుకున్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రస్థాయిలో సీనియర్ సిటిజన్లకు ఎనలేని సేవలు అందిస్తున్న వీరిరువురూ మన శిష్టకరణాలకు చెందినవారవడం మనకెంతో గర్వకారణం. వీరికి అభినందనలు

## శ్రీ రవీంద్రనాథ్ సేవలు ప్రశంసనీయం


రవీంద్రనాథ్ దంపతులను సన్మానిస్తున్న బంటువానివలస గ్రామపెద్దలు

పార్వతీపురం రూరల్ మండలంలోని నిర్వాసిత గ్రామమైన బంటువాని వలస ప్రాథమిక ఉపాధ్యాయునిగా పని చేసిన పక్కి రవీంద్రనాథ్ మాస్టారు సేవల ప్రశంసనీయమని అడ్డాపుశీల మాజీ సర్పంచ్ బంటు దాసు కొనియాడారు.

పాఠశాల ప్రధానోపాధ్యాయుడుగా పనిచేసిన ఆయన ఇటీవల బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా ఆయన్ను గ్రామస్తులు ఘనంగా సన్మానించారు. అనంతరం బంటు దాసు మాట్లాడుతూ రవీంద్రనాథ్ ఉపాధ్యాయుడుగా పనిచేసిన కాలంలో పాఠశాల అభివృద్ధికి ఎంతో కృషి చేశారన్నారు.

## బిసి ఓబిసి ఉద్యోగుల కార్యనిర్వాహక అధ్యక్షునిగా శ్రీ రామచంద్రరావు



ఏలూరులో జరిగిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బిసి ఓబిసి ఉద్యోగుల సంక్షేమ సంఘం సర్వసభ్య సమావేశంలో జరిగిన ఎన్నికలలో విజయనగరం వాస్తవ్యులు, విజయనగరం జిల్లా కోర్టులో సెంట్రల్ నాజర్ గాపనిచేస్తున్న శ్రీ పి రామచంద్రరావుని రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షునిగా ఏకగ్రీవంగా

## మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ ప్రధాన కార్యదర్శి గా శ్రీ సత్యారావు

దేశవ్యాప్తంగా అనేక బ్రాంచీలు, సుమారు 60000 పైచిలుకు సభ్యులుగల స్వచ్ఛంద సేవాసంస్థ మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ (రి.నెం 402/2004) వారి గాజువాక శాఖ 2023-24 సంవత్సరానికి గాను జరిగిన కార్యవర్గ ఎన్నికల లో ప్రధాన కార్యదర్శి గా ఎన్నుకొనబడిన మన గాజువాక శిష్టకరణ సంక్షేమ సంఘ అధ్యక్షులు, సేవాతత్పరులు అయిన శ్రీ బలివాడ సత్యారావు గారు 6-7-2023 నాడు ప్రమాణ స్వీకారం చేసిన సందర్భంగా అభినందనలు తెలియజేద్దాం.



## తేజస్వినికి జియో ఇంజనీరింగ్ లో డాక్టరేట్



విశాఖపట్నం వాస్తవ్యులైన శ్రీ వెంకుమహంతి రామేశ్వరరావు గారమ్మాయి డా. వెంకుమహంతి తేజస్విని గారిని జియో ఇంజనీరింగ్ లో డాక్టరేట్ తో ఆంధ్ర యూనివర్సిటీ లో సత్కరించారు. లేఖ తరఫున తేజస్విని గారికి అభినందనలు.

## శ్రీయుతులు రాధాకృష్ణ, గోపీకృష్ణ లకు హౌసింగు కార్పొరేషన్ వార్డులు




విజయవాడలో ఘనంగా జరిగిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హౌసింగు కార్పొరేషన్ 45 వ వార్షిక వ్యవస్థాపక దినోత్సవం వేడుకల సందర్భంగా రాష్ట్రస్థాయి అవార్డులకు ఎంపికయి అతిథుల చేతుల మీదుగా అవార్డులను అందుకున్న మన శిష్టకరణాలకు చెందిన బందలుప్పి వాస్తవ్యులు రిటైర్డు అసిస్టెంట్ మేనేజర్ (హౌసింగు) శ్రీకాకుళం శ్రీ ములగవలస రాధాకృష్ణ గారు మరియు జలుమూరు మండలం అసిస్టెంట్ ఇంజనీరు (హౌసింగు) శ్రీ గోపీకృష్ణ గార్లు. వీరికి అభినందనలు తెలియజేద్దాం.




## భూగోళ సంబంధిత గణితశాస్త్ర విశ్వకోశము కో-ఎడిటర్ గా డా. సాగర్




బెంగళూరుకి చెందిన మన శిష్టకరణం ప్రొఫెసర్ డా. బెహరా శేషాద్రి దయాసాగర్ గారు సహసంపాదకత్వంలో అంతర్జాతీయ స్థాయిగల Encyclopedia of Mathematical Geosciences (భూగోళసంబంధిత గణితశాస్త్ర విశ్వకోశము) అనే పుస్తకాన్ని స్విట్జర్లాండ్ కి చెందిన స్ప్రింగర్ ఇంటర్నేషనల్ ప్రచురణసంస్థ వారు ప్రచురించారు. వీరికి అభినందనలు.

# కీర్తి కిరీటాలు

## న్యాయశాస్త్ర జర్నల్స్ లో డా. రాజేశ్వరి ప్రచురణలు

విశాఖపట్నం స్వస్థలంగాగల, చెన్నై వాస్తవ్యురాలయిన చెట్టినాడ్ యూనివర్శిటీ, స్కూల్ ఆఫ్ లా, డీన్ గా విధులు నిర్వహిస్తున్న ప్రొఫెసర్ డాక్టర్ బలివాడ (బగ్గాం) రాజేశ్వరి న్యాయశాస్త్రంలో వీరు రాసిన ఎన్నో పేపర్లు వివిధ న్యాయశాస్త్ర జర్నల్స్ లో ప్రచురించబడి మన్ననలందుకున్నాయి. న్యాయశాస్త్రంలో వీరుచేస్తున్న కృషికి పలువురు ప్రముఖుల అభినందనలందుకోవడం విశేషం. వీరు చెన్నై వాస్తవ్యులు, రిటైర్డు సీనియర్ మేనేజర్ ఫార్మా శ్రీ బి యన్ రావు సతీమణి. వీరికి అభినందనలు.













## గాంధీ ఎసోటెరిక్ ఫిలాసఫీ సెమినార్ లో డా. సురేష్ బాబు

విశాఖపట్నం ఆంధ్రా యూనివర్శిటీ, గాంధియన్ స్టడీస్ సెంటర్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో మన శిష్టకరణ ప్రజావైద్యులు, సమాజ హితమే తన జీవిత గమనముగా మార్చుకొని గత 18సం.ల నుండి ప్రజలకు ఉచిత వైద్య సేవలు, అనేక రక్తదాన శిబిరాలు, వృద్ధాశ్రమాలకు, అనాధాశ్రమాలకు, గిరిజన గ్రామాల ప్రజలకు, ఉచిత సేవలు అందిస్తున్న డా. కుప్పిలి సురేష్ బాబు, గాంధీ ఎసోటెరిక్ ఫిలాసఫీ సెమినార్ లో పాల్గొని ప్రశంసాపత్రాన్ని ఆ విభాగం డైరక్టర్ గారి చేతులమీదుగా అందుకున్నారు. వీరికి అభినందనలు.


ANDHRA UNIVERSITY
Gandhian Studies Centre
CERTIFICATE
This is to certify that Mr/Ms. Dr KUPPILI SURESH BABU
student/Research Scholar of MEDICINE
FOR FREE MEDICAL CAMPS successfully participated and completed the Orientation/Training/Workshop/Seminar on Gandhi and Esoteric Philosophy
from ... to ...
Dr. Challa Ramakrishna
Director

## శతాధిక కవి సమ్మేళనంలో శ్రీ నారాయణ రావుకి పురస్కారం

శ్రీ మోటూరి నారాయణ రావు, హైదరాబాద్ వారికి, శ్రీ శ్రీ కళా వేదిక ఆధ్వర్యంలో న తెలంగాణ సారస్వత పరిషత్తు లో జరిగిన శతాధిక కవి సమ్మేళనంలో కవి పురస్కారం. అనంతరం తెలుగు వెలుగు సాహిత్య వేదిక, జంట నగర కవుల వేదిక ఆధ్వర్యంలో శ్రీ శ్రీ కళా వేదిక చైర్మన్ డాక్టర్ కత్తిమండ ప్రతాప్ ని గౌరవప్రదంగా సత్కరించటం జరిగింది.

## డాక్టర్ కృష్ణకు లండన్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్ గౌరవం

డాక్టర్ కృష్ణను, లండన్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్ వారు "అత్యుత్తమ విద్యావేత్త మరియు మనస్తత్వవేత్త అవార్డు" తో సత్కరించారు.




## శ్రీ పరమేశ్వరరావుకు టర్కీ ప్రెసిడెంట్ క్లబ్ అవార్డు




హైదరాబాద్ కు చెందిన శిష్టకరణంప్రముఖులు శ్రీ బలివాడ పరమేశ్వరరావు, స్టాక్ బ్రోకింగ్ అండ్ వెల్త్ మేనేజ్మెంటు రంగంలో ఉన్న, నువామా వెల్త్ అనే మల్టీనేషనల్ కంపెనీలో సౌత్ ఇండియా హెడ్ గా సేవలందిస్తున్నారు. వీరు ఈమధ్యను ఆ కంపెనీ హెడ్ క్వార్టర్స్ టర్కీదేశంలోని ఇస్తాంబుల్ లో జరిగిన ఒక కార్యక్రమంలో ప్రతిష్టాత్మకమైన ప్రెసిడెంట్ క్లబ్ విన్నర్ అవార్డుని కంపెనీ ప్రతినిధుల చేతుల మీదుగా అందుకున్నారు. వీరికి అభినందనలు.



## స్టీల్ సిటీ రోటరీ క్లబ్ ప్రధానకార్యదర్శి గా శ్రీ తిరుపతిరావు

16-7-2023 నాడు విశాఖపట్నంలో జరిగిన ఎన్నికలలో గాజువాక స్టీల్ సిటీ రోటరీ క్లబ్ ప్రధాన కార్యదర్శి గా ఎన్నికైన శ్రీ బాసంగి తిరుపతిరావు.




## శ్రీ వెంకటరమణకి ఉపాధ్యాయరత్న పురస్కారం



విజయవాడ లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జరిగిన ఒక కార్యక్రమంలో హైదరాబాదుకు చెందిన సర్వేజనాసుఖినోభవంతు అనే స్వచ్ఛంద సంస్థ వారిచే రెండు తెలుగు రాష్ట్రాలు ఆంధ్ర ప్రదేశ్ మరియు తెలంగాణాలోని ఉత్తమ ఉపాధ్యాయులకు పురస్కారాలు అందజేసి సత్కరించారు. ఈ పురస్కారాలందుకున్నవారిలో ఉపాధ్యాయరత్న పురస్కారం అందుకున్న విశాఖపట్నం గాజువాకకు చెందిన మన శిష్టకరణ ఉపాధ్యాయులు శ్రీ వెంకటరమణ పట్నాయక్ (శ్రీ రఘునాథ్ పట్నాయక్ మరియు శ్రీమతి భాగ్యలతా పట్నాయక్ గారి అబ్బాయి ). వీరికి అభినందనలు.

# కీర్తి కిరీటాలు

## విశాఖపట్నం నుంచి ఫరెవర్ ఇండియాకు ఎంపికైన శ్రీమతి దివ్య



బెహరా దివ్య గాజువాక నియోజకవర్గం పరిధిలోని 70 వార్డులో నివాసం ఉంటున్నారు ఈమె ఎంటెక్ వరకు చదువుకున్నారు. ఆంధ్ర యూనివర్సిటీలో ఉన్నత చదువులు చదివి మిస్ ఏయూ 2013 గా విజయం సాధించారు. ఫరెవర్ మిస్ ఇండియా పోటీల్లో బెహరా దివ్య విశాఖపట్నం నుంచి ఒకరే ఎన్నిక కావడం చాలా ఆనందంగా ఉందని తెలిపారు. ఇటీవల రాజస్థాన్లో జరగబోయే జాతీయస్థాయి పోటీల్లో గాజువాక నుంచి దివ్య ఎన్నిక కావడం ఎంతో ఆనందంగా ఉందని కుటుంబ సభ్యులు తెలిపారు..



బెహరా దివ్య సనాతన కుటుంబానికి చెందినది. అమ్మాయి ఉన్నత చదువులు చదవకూడదు, అమ్మాయి పాశ్చాత్య దుస్తులు ధరించకూడదు, అమ్మాయి అబ్బాయిలతో స్నేహం చేయకూడదు.. అనే అన్ని ప్రతికూల నమ్మకాలకు వ్యతిరేకంగా పోరాడిన తన కుటుంబం నుండి ఆమె మొదటి మహిళ. USలో ప్రొఫెసర్గా ఉత్తమ విద్య మరియు ఉత్తమ ఉద్యోగం. ఇప్పుడు ఆమె సోదరీమణులు మరియు తదుపరి తరం వారి విద్యను పొందుతున్నారు. ఎన్నో కుటుంబాల్లో ఈ మార్పు తీసుకురావాలని ఆమె కోరుకుంటోంది. ప్రస్తుతం ఆమె అనవసరమైన సిజేరియన్ల గురించి తల్లులకు మరియు వారి కుటుంబాలకు అవగాహన కల్పించే పనిలో ఉంది. ఆమె ఆడిషన్‌లో ఉత్తీర్ణులైంది మరియు 3 టాలెంట్ రౌండ్‌లను అనుసరించింది మరియు చివరకు ఎప్పటికీ ఇండియా మిసెస్ విశాఖపట్నం 2023 విజేతగా ప్రకటించబడింది.

## బదిలీ అయిన శ్రీ తిరుమల రావు కు వీడ్కోలు సన్మానం



రాజాం పురపాలక సంఘ పరిధిలో గల కొత్తవలస ఎంపియుపి పాఠశాలలో బదిలీ ఉపాధ్యాయులకు వీడ్కోలు సన్మానం జరిగింది. ప్రధానోపాధ్యాయులు బూరి వెంకటనాయుడు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఇటీవల జరిగిన బదిలీల్లో ఈ పాఠశాల నుండి స్థానచలనం పొందిన సేవలను కొనియాడుతూ ఘనంగా సన్మానించారు. నాలుగేండ్ల క్రితం సాంఘిక శాస్త్రోపాధ్యాయునిగా పదోన్నతిపై వచ్చిన శ్రీ కుదమ తిరుమలరావు ప్రధానోపాధ్యాయునిగా కూడా సేవలందించి, కొత్తూరు మండలం కడుము జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు బదిలీ అయ్యారు.

శ్రీ కుదమ తిరుమలరావు ను ఉపాధ్యాయులు, విద్యార్థులంతా శాలువా, జ్ఞాపికలతో ఘనంగా సత్కరించారు. తమకు జరిగిన సన్మానాలకు సత్కారగ్రహీతలు తిరుమలరావు కృతజ్ఞతలు తెలుపుతూ ప్రసంగించారు.

జాతీయ పర్వదినాలు, ప్రభుత్వ విద్యాశాఖ పథకాలన్నీ అందరికీ ఆదర్శవంతమైన రీతిలో నిర్వహించుట ద్వారా తిరుమలరావు గ్రామంలో మండలంలో ఘనకీర్తిని సంపాదించారు. గాంధీ విగ్రహాన్ని ఏర్పాటు చేయుట, వాటర్ బెల్ కార్యక్రమం, దసరా బాణాల పండుగ, పాఠశాల వంటగది నీటి సౌకర్యం టాయిలెట్ల రిపేర్లు, వార్షికోత్సవాల, విజ్ఞాన యాత్రల, భాషోత్సవాల, చిట్టి గురువుల, క్విజ్, న్యూఇయర్ వేడుకల, ర్యాలీల వంటి అనేక కార్యక్రమాలు తిరుమలరావు నిర్వహించి సత్ఫలితాలు సాధించారు.

## కోచింగ్ లేకుండానే ఐఐటీ సీటు సాధించినందుకు చి. సందీప్‌కు కలెక్టర్ సత్కారం




ప్రైవేట్ కోచింగ్ సెంటర్లలో ఎటువంటి కోచింగ్ లేకుండా ఐఐటి సీటు సాధించిన, పార్వతీపురం పట్టణానికి చెందిన చి. తుంబలి సందీప్ కుమార్ (శ్రీ తుంబలి ప్రసాదరావు కుమారుడు, శ్రీ తుంబలి రామకృష్ణ మరియు శ్రీమతి తుంబలి భానుమతి గారి మనవడు) ను 26-7-2023న పార్వతీపురం మన్యం జిల్లా జాయింట్ కలెక్టర్ శ్రీ ఆర్.గోవిందరావు గారిచే సత్కరింపబడినందుకు అభినందనలు తెలుపుదాం.

సందీప్ కుమార్ ను అభినందించిన జాయింట్ కలెక్టర్, కష్టపడితే లక్ష్యాన్ని చేరుకోవచ్చని సందీప్ నిరూపించారని అన్నారు. మండీలోని ఐఐటీలో సీటు వచ్చిందని సందీప్ చెప్పాడు. అతను ఉచిత ఆన్లైన్ కోచింగ్ ప్లాట్ఫామ్లను అనుసరించి ఇంట్లోనే ఐఐటీ పరీక్షకు సిద్ధమయ్యాడు. ఆర్థిక సమస్యల కారణంగా ప్రీమియం కోచింగ్ సంస్థలను ఆశ్రయించలేకపోయానని చెప్పాడు. ఐఐటీ లో చేరాలని ఆశయంతో నిట్ లో చేరలేదని చెప్పారు. ఎంసెట్ లో 900వ ర్యాంకు సాధించానని చెప్పారు. వారి ఆదాయం రూ. లక్ష లోపే ఉందని, అందుకే ఐఐటీలో ఉచిత సీటుకు అర్హుడనయ్యానని చెప్పాడు.

## డాక్టర్ భీమారావుకు "ఉత్తమ పరిశోధకుల అవార్డు"

డాక్టర్ రఘుపాత్రుని భీమారావు, భువనేశ్వర్ 'Scifa' సంస్థ యొక్క ముద్రతో వినూత్న పరిశోధనలో సహకారం మరియు గౌరవప్రదమైన కార్యసాధనకు "ఉత్తమ పరిశోధకుల అవార్డు" లభించింది.




## కార్మిక మంత్రిత్వ శాఖ డిప్యూటీ డైరెక్టర్‌గా శ్రీ ధీరేంద్ర పట్నాయక్ ఎంపిక



01.08.2023న ప్రకటించిన ESIC/UPSC ఆల్ ఇండియా రిజల్ట్‌లో 34వ ర్యాంక్ సాధించి, కార్మిక మంత్రిత్వ శాఖ డిప్యూటీ డైరెక్టర్‌గా ఎంపికైనందుకు, రాయ్‌పూర్‌కు చెందిన శ్రీ నాగుమంత్రి కె ధీరేంద్ర పట్నాయక్‌కు అభినందనలు. అంతకుముందు అతను CSE మెయిన్స్‌కు కూడా ప్రయత్నించాడు. అతను B.E మెకానికల్ మరియు IIM (భోపాల్) నుండి ఫారెస్ట్ మేనేజ్‌మెంట్‌లో పోస్ట్ గ్రాడ్యుయేట్ డిప్లొమా చేసారు. ప్రస్తుతం అతని ఉద్యోగం గౌహతిలోని NIPER (నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫార్మాస్యూటికల్ ఎడ్యుకేషన్ అండ్ రీసెర్చ్ గవర్నమెంట్ ఆఫ్ ఇండియా)లో. మునుపటి అనుభవం: వివిధ హోదాల్లో ప్రభుత్వ రంగంలో పనిచేశారు. అతను శ్రీ ఎన్ ఆర్ పట్నాయక్ మరియు శ్రీమతి ఎన్ విజయలక్ష్మిల కుమారుడు. నాగ్‌పూర్ అసోసియేషన్ ప్రెసిడెంట్ శ్రీ కృష్ణ కుమార్‌కి దగ్గరి బంధువు.

# సంపాదకీయం

## ఆ కొండ పేరే 'నేను'...

సమస్త శిష్టకరణ బంధువులకు హృదయ పూర్వక లేఖ నమస్సుమాంజలి.

ఈ నెల ఆవోలోకనం చేస్తే...ఇంత గా ఓబీసీ గురించి వార్తలు ఎపుడు రాలేదు, ఇది అందరూ గ్రహించివుంటారు కీలక దశ లో చేరుకున్న తరుణం లో ప్రతి ఒక్క నాయకులు తమ తమ పరిధుల్లో ప్రయత్నాలు, వినతి పత్రాలు కొనసా గించారు. ఇది కాల వ్యయం మే కాక ఖర్చు తో కూడుకున్నది. అందులకు వారి ప్రయత్నాలకు "లేఖ" హృదయపూర్వక అభినందనలు.

వారి అందరి ప్రయత్నాలు సఫలీకృతం అయ్యి మన భావితరాల ఉజ్వల భవిష్యత్తు కు ఉపయోగపడుతుందని ఆశిద్దాం.

మాకు అందినంత వరకు, మేము సేకరించి కూడా ఓబీసీ వార్తలు ప్రచురించాము.ఎద్దైనా మిస్ అయితే దయచేసి పంపగలరు.ఎందుకంటే ఓబిసి సాధన కు మన ప్రతి ఒక్కరి ప్రయత్నాలు , ప్రపంచవ్యాప్తగా ఉన్న ప్రతి శిష్టకరణం తెలుసుకోవాలి అని మా ప్రయత్నం.

అంతేకాక రాజకీయాల్లో మనవారు లో వివిధ పార్టీ లు వారు కార్యక్రమము ల్లో కూడా మనవారి ప్రాధాన్యత పెరగడము గమనార్హం.ఇలా ముందుకుపోతు వారి వారి పార్టీల్లో సముచిత స్థానాలు పొందుతూ సభల్లో ప్రాతినిధ్యం వహించే రోజు దగ్గరలోనే ఉంటాయి

పోతే మనవారి లో ఇటువంటి విషయాల్లో కొద్ది గా ఆచితూచి అడుగు వేస్తే ఇంకా ముందు పోవచ్చు. మేము గ్రహించిన కొన్ని ఇక్కడ పొందు పర్చాము.

అవకాశం లభించాలే కాని మనం జ్ఞానులమని ఇతరులు గుర్తించాలనేలా ప్రవర్తిస్తాం. మౌలికంగా కరణాలు, మనం తెలివి కలిగినవారమని మన నమ్మకం. ఇతరులు ఏదైనా చెబితే దాన్ని ఖండించేందుకు మాటలను అన్వేషిస్తాం. అవసరం లేని గర్వాన్ని పెంచుకుంటాం. దానితో అరిషడ్వర్గాలన్నీ మనలను ఆవహిస్తాయి. వీటితోపాటు అతిశయం అంతరంగంలోకి చేరుతుంది. ఈ ప్రపంచంలో తెలివి అన్నది ఏ ఒక్కరి సొత్తు కాదు. ఈ చిన్న నిజాన్ని మనం తెలుసుకోలేకపోతున్నాం. తెలివితేటలంటే మనకున్న కొద్దిపాటి జ్ఞానాన్ని చర్వితచర్వణం చేయడమా?

అందులో మన ప్రజ్ఞ ఎక్కడా ప్రస్ఫుటం కాదు. అన్నీ అరువు తెచ్చుకొన్నవే. మన సొంత జ్ఞానం ఏ పాటిదని మనం ఎందుకు విశ్లేషించుకోం? క్రియాశీలత అంతంతమాత్రమే. ఇది నా ఆలోచన, ఇది నా ప్రజ్ఞావిశేషం, ఇది నేను తెలుసుకొన్న సత్యం- అని ఒక్కటంటే ఒక్కటి... చూపగలుగుతున్నామా? పైగా ఇతరులు ఏదైనా చెప్పే ప్రయత్నం చేస్తే, ససేమిరా వినం.

జీవితం ఎన్నో సంవత్సరాల ప్రస్థానంలో అవసరమైనవీ అనవసరమైనవీ పోగుచేసుకొంటుంది. అవి కొండలుగా పేరుకుపోయి ఉన్నాయి మనలో. ఆ కొండ పేరే 'నేను' అనే మానసం. జన్మజన్మలుగా పేరుకుపోయిన అనవసరమైన చెత్త బరువు మోయలేక జీవచైతన్యం వెలవెలబోతోంది. ఆ బరువు నుంచి స్వేచ్ఛ పొందడమే మానవ జీవితానికి విముక్తి, పవిత్రత! జీవి స్వతంత్రం కావడమే జీవన లక్ష్యం. ఆ లక్ష్యాన్ని చేరామా ..అని బేరీజు వేసుకొని ముందుకు అడుగులు వేస్తె రాజకీయముగా, మన కరణాలను మించిన వారు ఉండరు.

*"సమస్త శిష్టకరణ జన సుఖనోభవంతు"*

*--- జన్నుమహంతి వెంకట చంద్రబాబు*

*ప్రధాన సంపాదకులు, లేఖ.*

# ముఖాముఖీ

## ఉక్కు సింహం

***ఈ రోజు మన శిష్టకరణం సంఘానికి ఎలాంటి పరిచయం అవసరం లేని వ్యక్తి మాతో ఉన్నారు. విశాఖపట్నం స్టీల్ ప్లాంట్‌లో ఉద్యోగిగా చేరి ట్రేడ్ యూనియన్‌లో అత్యున్నత స్థాయికి ఎదిగారు. అతను డిసెంబర్ 3, 2020న ఆన్‌లైన్‌లో మన నెలవారీ డిజిటల్ న్యూస్ లెటర్, "శిష్టకరణం లేఖ" ను ప్రారంభించారు. ఆయన మరెవరో కాదు విశాఖపట్నంకు చెందిన శ్రీ మంత్రి రాజశేఖర్. మనం అతనితో మాట్లాడదాం.***

***మీరు ట్రేడ్ యూనియన్ కార్యకలాపాల్లోకి ఎలా వచ్చారు?***

నేను నడుపూరు గ్రామానికి చెందినవాడిని, విశాఖపట్నం స్టీల్ ప్లాంట్ ఏర్పాటు కోసం మా కుటుంబానికి చెందిన మొత్తం భూములను ప్రభుత్వం స్వాధీనం చేసుకుంది. శ్రీమతి ఇందిరా గాంధీ జీ శంకుస్థాపన మా భూమిలో చేశారు, దీనిని 'పైలాన్' అని పిలుస్తారు, అప్పటి నుండి కంపెనీపై నా ఆసక్తి పెరిగింది. విద్యార్థిగా ఉక్కు కర్మాగారంలో ఉపాధి కోసం భూ నిర్వాసితుల సమస్యలు, నిర్వాసిత కుటుంబాలకు పట్టాలు, జాబ్ కార్డుల మంజూరుపై ఆసక్తి కనబరిచాను. స్టీల్ ప్లాంట్‌లో ఉద్యోగిగా చేరాను. 1982లో INTUC ఆధ్వర్యంలో నేను ఏకగ్రీవంగా ప్రధాన కార్యదర్శిగా ఎన్నికయ్యాను.

సీనియర్ సెక్రటరీ, నేషనల్ ఐఎన్‌టియుసి, జనరల్ సెక్రటరీ, స్టేట్ ఐఎన్‌టియుసి, ప్రెసిడెంట్, జిల్లా ఐఎన్‌టియుసి, నేషనల్ మెటల్ వర్కర్స్ ఫెడరేషన్ వర్కింగ్ ప్రెసిడెంట్ పదవులను నిర్వహించాను. నేను NTPC, పాలిమర్స్ మరియు కోరమాండల్ యొక్క ట్రేడ్ యూనియన్లలో కూడా చురుకుగా పాల్గొంటున్నాను. కార్మిక సంఘాలు, కార్మికుల సమస్యలపై అధ్యయనం చేసేందుకు అనేక దేశాలకు వెళ్లాను. నేను కూడా వైఎస్ఆర్ పార్టీలో రాష్ట్ర నాయకుడిని.

***ఏపీలో మన సంఘానికి బీసీ హోదా రావడంలో మీ పాత్ర గురించి విన్నాం. దయచేసి అదే షేర్ చేయండి.***

శిష్టకరణముల బృందం అప్పటి సీఎం డాక్టర్ వై.ఎస్. రాజశేఖర్‌రెడ్డి గారిని మరుసటి రోజు క్యాబినెట్ మీటింగ్‌లో మన సంఘం పేరు పెట్టాలని క్యాంపు కార్యాలయంలో ఆయనతో కలిసి భోజనం చేస్తూ ఆయనను ఒప్పించ గలిగాం. రేపు ప్రవేశపెట్టే ప్రతిపాదనకు మద్దతు ఇవ్వడానికి నేను క్యాబినెట్ మంత్రులందరితో సమావేశమయ్యాను. కేవీకే రామచంద్రరావుతో నాకున్న వ్యక్తిగత అనుబంధం ఈ విషయంలో నాకు సహకరించింది. మా బృందంలో ఉన్నవారు శ్రీ కె.ఎల్. భూషణరావు, శ్రీ ఎస్.ఎన్.కె. మహంతి, శ్రీ వి. దేవేశ్వరరావు, శ్రీ శివ ప్రసాద్, శ్రీ బి.వి.ఎన్. పత్రి, శ్రీ డి. గౌరీ శంకరరావు, శ్రీ బి. లక్ష్మణ్ రావు, శ్రీ హరి ప్రసాద్.

***శిష్టకరణాలకు OBC హోదా పొందడంపై మీ అభిప్రాయం ఏమిటి?***

మనకు ఓబీసీ హోదా ఎందుకు రాదని చాలా మంది రకరకాల కారణాలతో మాట్లాడుతున్నారు. అలాంటి వ్యాఖ్యలన్నింటినీ విస్మరించండి. రెండు తెలుగు రాష్ట్రాల నుండి మా ప్రతిపాదనలు జాతీయ వెనుకబడిన తరగతుల కమిషన్‌కు చేరాయి, అన్ని లిట్మస్ పరీక్షలలో ఉత్తీర్ణత సాధించి, NCBC / భారత ప్రభుత్వం మంత్రిత్వ శాఖ సామాజిక న్యాయం & సాధికారత ముందు క్రియాశీల పరిశీలనలో ఉన్న సంఘాల జాబితాలో ఇప్పుడు మనం OBC హోదాను పొందబోతున్నాము. మనం ప్రక్రియ ముగింపులో ఉన్నాము మరియు విజయం పట్ల చాలా ఆశాజనకంగా ఉన్నాము.



| | |
|---|---|
| **తండ్రి:** | దివంగత మంత్రి కృష్ణారావు |
| **తల్లి:** | దివంగత మంత్రి సత్యవతి |
| **భార్య:** | మంత్రి అరుణ |
| **కూతురు:** | మంత్రి మౌనిక |
| **అల్లుడు:** | డాక్టర్ కళ్యాణ్ రామన్ |
| **కొడుకు:** | డాక్టర్ మంత్రి హర్షిత్ |
| **స్వస్థలం:** | నడుపూరు |

***రాష్ట్ర మరియు జాతీయ స్థాయిలో శిష్టకరణాల సంఘాలలో మీకు ఏవైనా నాయకత్వ సమస్యలు కనిపిస్తున్నాయా?***

చిన్న సమస్యల కంటే మన నాయకుల ప్రగతిశీల చర్యలను నేను ఎక్కువగా చూస్తున్నాను. మన కమ్యూనిటీకి OBC హోదా పొందడానికి మన సంఘంలోని ప్రముఖ నాయకులందరూ రాష్ట్ర మరియు కేంద్ర స్థాయిలలో తమ వంతు కృషి చేస్తున్నారు. అందరి ఉమ్మడి ఎజెండా అంటే OBC హోదా. మన ఎజెండా ఉమ్మడిగా ఉన్నంత కాలం ప్రభుత్వం దృష్టిలో మన ఐక్యతకు ముప్పు లేదు.

ఏ సమాజంలోనైనా, సాధారణంగా, సంఘాలలో మరియు సంఘాల మధ్య విభేదాలు ఉంటాయి. తమకు నచ్చిన జిల్లా లేదా రాష్ట్ర స్థాయి నాయకత్వంతో అనుబంధాలను కలిగి ఉండడం సంఘాల ఒక సాధారణ అంశం. నిస్వార్థ సేవ అనేది సంఘం యొక్క ప్రాథమిక లక్ష్యం, వ్యక్తి కాదు అని మనం మరచిపోకూడదు. అహంభావాన్ని విడిచిపెట్టి, గౌరవం చూపించి, అందరితో కలిసిపోవాలి.

***అతని మాటల్లో ఆశావాదాన్ని చూసింది లేఖ. అతను సంఘర్షణ నిర్వహణకు బదులుగా అభివృద్ధిపై దృష్టి సారించారు. రాబోయే రోజుల్లో తన గొప్ప పాత్రను పోషించాలని లేఖ కోరుకుంటోంది.***

*-సంకలనం: మంత్రి నర్సింహారావు*

# బహిరంగ వేదిక

## హక్కులు సాధనకు సమైక్యత తో బాటలు వేసుకుందాం

"శిష్టకరణ సమాజనికి OBC రిజర్వేషన్లు కావాలి.. కావాలి!"

శిష్టకరణ సమాజనికి OBC సాధించాలి.. సాధించాలి!

అని వాట్సాప్ లో మెసేజ్ లు, ఫేస్ బుక్ లో ఎవరి వ్యక్తిగత లబ్ది కోసం పోస్ట్ లు పెడితే వస్తుందా?

మరి ఎట్లా సాధించుకోవాలి..!!

ముందుగా ఇరు తెలుగు రాష్ట్రంలో మన శిష్ట కరణం కులానికి చైతన్య పరిచే, నిరంతరం పోరాడగల నమ్మకం కలిగించే ఛరిష్మా గల, రాజకీయ పార్టీ లకు అతీతం గా సమాజ అభివృద్ధి కోసం పోరాడే నాయకుడు కావాలి.

ఆ నాయకుడు పై యావత్ సమాజం నమ్మకం కలిగి ఉండాలి.

ఆ నాయకులు OBC తో పాటు, శిష్ట కరణ పోరాట హక్కులు, సంక్షేమ మరియు ఇతర చిన్న చితక గ్రూపులు అన్ని కలిసి ఒక గొడుగు కిందకు తీసుకొచ్చి"మేమంతా ఒక్కటే" "ఒకే సంఘం" గా ఏర్పడెలా దృష్టి సారించ గలగాలి.

ఆ సంఘానికి శిష్టకరణ సమాజ అభివృద్ధి సేవ సమితి అని నామకరణం చెయ్యాలి. (లేదా ఏ పేరైనా) అలా నామకరణం చేసిన సంఘానికి ఒక జెండా, ఎజెండా రూపొందించాలి.

శిష్ట కరణ సమాజ మేధావులతో చర్చించి అద్భుతమైన రూట్ మ్యాప్ ను రూపకల్పన చేయాలి. అది ఎలా ఉండాలంటే భాగ్యనగర్ (హైదరాబాద్) గడ్డ నుండి ఆంధ్రప్రదేశ్ మారుమూల గ్రామ స్థాయి అడ్డా వరకు శిష్టకరణం జెండా ఎగరాలి, సమాజ అభివృద్ధి పై నినాదం ఉవ్వెత్తున లేసే విధం గా ఉండాలి.

ఏవిధంగా అంటే పోరాట ఉద్యమంలో తెగించి పోరాడే సైన్యం లా కుల సామ్రాజ్య భందువుల మనస్సుల్లో బీజాలు నాటే ఉద్యమ స్ఫూర్తిని కనబరచాలి. ప్రతి ఒక్కరి మదిలో "అరే మనం రా" అని శిష్ట కరణ నినాదం ప్రతి ఒక్క గుండెల్లో పాతుకు పోయేలా చెయ్యాలి.

ఎంతలా అంటే హర్యానా, రాజస్థాన్ రాష్ట్రాలలో రిజర్వేషన్ల కోసం " జాట్ల" కులం వారి స్ఫూర్తిగా పోరాటానికి పునాది వేయాలి. ఎందుకంటే వాళ్ల ఐక్యమత్యం ధాటికి ఆయా రాష్ట్ర ప్రభుత్వాలా వెన్నులో వణకు పుట్టించేలా, ఆఖరికి కేంద్రప్రభుత్వ బలగాలు మోహరించే పరిస్థితి వచ్చేలా చేసిన వారి స్ఫూర్తి మనకు కూడా ఆదర్శం కావాలి. అప్పుడు ఆయా రాష్ట్ర లలో వారి పోరాటమే ఆయుధం గా మారింది. ఆ స్థితి లో ఉన్న వారి ఉద్యమానికే ప్రభుత్వాలే దిగి వచ్చాయి.

మరి మనం...

మనమందరం ఒకసారి ఆలోచన చేయాలి. గోళ్ళు గిల్లుకుంటూ ఎదుటవారి ప్రయత్నాల పై నీల్లు చల్లి హేయమైన సంతోషం తో సంతృప్తి పడటం కాదు. మన కృషి శక్తి తో పిడికలు బిగిద్దాం! ఎదిరించి, పోరాడి, సాదిద్దం. శిష్ట కరణ సంఘాన్ని బలోపేతం చేద్దాం!

తర్వాత దాన్ని రాజకీయ మనుగడ కై అడుగులు వేయాలి. ఎన్నికలలో క్రియాశీల భూమిక పోషించాలి. ఎన్నికల్లో మన నినాదం, శిష్ట కరణ సమాజం అభివృద్దే మన లక్ష్యం గా అడుగులు వేద్దాం. అప్పుడు మనమే ఆయ నియోజకవర్గాన్ని శాసించే స్థాయికి ఎదిగుతాం. ఆరోజే మన హక్కుల కోసం ఎవ్వరినీ చేతులు చాపి అడుక్కొనే అవసరం కూడా ఉండదు.

మన తెలుగు రాష్ట్రాల లో చెలామణి చేస్తున్న కొన్ని ఆధిపత్య కులాల దూకుడును ఆదర్శంగా తీసుకొని మన సత్తా పటిష్టం చేయాలి. అందుకే మనలో ఛరిష్మా గల యువతను ప్రోత్సహిస్తూ, కరుడుకట్టిన నాయకుల సహకారం తో మన శిష్ట కరణం సమాజాన్ని బలోపేతం చేద్దాం. ఏ నాటికైన మనం ధైర్యంతో నిలబడి మన హక్కులు సాధనకు సమైక్యత తో బాటలు వేసుకుందాం.

జై కరణం... జై జై శిష్ట కరణం...



*- కృష్ణా రావు శిష్ట కరణం*
*హైదరాబాద్*
*అధ్యక్షులు AISKA.*

## కవులుగా శిష్టకరణములు – రెండవ భాగం

**క్రిందటి నెల కి కొనసాగింపు.**

**ఈ నెలలో 18 కవుల పేర్లు, వారి కవితలు చూద్దాము. మిగితా 20 కవులు సెప్టెంబర్ సంచిక లో ఇవ్వడం జరుగుతుంది.**

**- జె వి చంద్రబాబు**

1) శ్రీ డబ్బీరు వెంకటరాయ భిషగ్వరుడు: జలుమూరు, 1800 సం ||, వీరి రచనలు: 1. శరీరము ఆయుర్వేద శాస్త్రము - శ్లోక రచన, 2. వేంకటేశ్వర శతకము.

2) శ్రీ డబ్బీరు భాస్కర తీర్థులు: కావ్యతీర్థ బిరుదాంకితులు, జలుమూరు, 1835సం ||, వీరి రచనలు: ఈశ్వర శతకము.

3) శ్రీ కళ్ళేపల్లి వరహానరసింహ వైయాకరణులు: శ్రీకాకుళం: 1838 సం ||, వీరి రచనలు: 1. వివేక శతకము, 2. హయగ్రీవ శతకము, 3. ఋతుధ్వజ చరిత్ర, 4. రామస్తవరాజ సప్తసతి, 5. మానస బోధ, 6. నరసింహ వ్యాకరణము.

4) శ్రీ కళ్ళేపల్లి వేంకట నృశింహమూర్తి: కవీంద్రుడు, 1850 సం ||, వీరి రచనలు: 1. విచిత్ర రామాయణం (నిర్వచన కావ్యము), 2. డొంకాడ గోపీనాథ కవి వచన విచిత్ర రామాయణమునకు పద్య అనువాదము.

5) శ్రీ కళ్ళేపల్లి నారాయణ కవి: శ్రీకాకుళం, 1900 సం ||, వీరి రచనలు: 1. సిద్ధి వినాయక చరిత్ర, 2. కొండ కామేశ్వరి శతకము.

6) శ్రీ లక్ష్మీనారాయణ పాఠకులు: కొట్టుపాడు, 1922సం ||, వీరి రచనలు : 1. సన్మార్గ సంగ్రహము, 2. భక్తి హిత, 3. సర్వ విద్య, 4. ద్విపద దీపిక, 5. హరి స్తవము, 6. సప్తాంగ యోగము.

7) శ్రీ డబీరు తమ్మయ్య సిద్ధాంతి, మాల్కుదారు: వడ్డెవాడ సీపురము, జలుమూరు, 1905 సం ||, వీరి రచనలు 1. క్షీర సాగర శయన (సీస శతకము).

8) శ్రీ డబీరు కృష్ణమూర్తి సూరి, ముల్కుదారు: కృష్ణాపురం, జలుమూరు, 1900 సం ||, కళింగ మాస పత్రిక సంపాదకులు, వీరి రచనలు: 1. హనుమద్విలాసము, 2. అధమార్థాంధ భాస్కరము, 3. మదన సాయక, 4. కాంతిమతీ విలాసము, 5. విక్రమార్కము, 6. ఇంద్రస్తవము, 7. మార్కండేయ విలాసము, 8. కృష్ణసూరి ఘట్టములు, 9. వాశిష్ట రామాయణము, 10. మతత్రయ దీపిక, 11. హనుమంత శతకము, 12. సర్వమంగళా శతకము, 13. ముఖలింగ శతకము, 14. స్వయంభ్వీ శతకము, 15. మల్లికార్జున శతకము, 16. గాణా పత్ యము, 17. శ్రీ విక్టోరియా, 18. శ్రీ సుభద్రా పరిణయము, 19. చిత్ర నళీయము, 20. అనులోమ విలోమ శబ్దమాలిక, 21. ఆత్మ బంధు మొ ||.

9) శ్రీ డబీరు దాలయ్య పాఠకులు: డెప్యూటీ తహసీల్దార్, జలుమూరు, 1850 సం ||, వీరి రచనలు: 1. సంగ్రహ రామాయణం, 2. దుంగాష్టకము.

10) శ్రీ డబ్బీరు వేంకట కృష్ణ కవి, జలుమూరు, 1892 సం ||, 1. కేశవవ శతకము, 2. హనుమంత శతకము, 3. నీలకంఠ శతకము, 4. వినాయక దండకము, 5. నీలకంఠేశ్వర స్తోత్రము, 6. జారదర్పణ, 7 . మానస బోధ, 8. సువర్ణేశ్వర స్తోత్రము.

11) శ్రీ డబ్బీరు భాస్కర కవి: పారశెల్ల, 1887సం ||, వీరి రచనలు: 1 .వేంకటేశ్వర శతకము.

12.).శ్రీ బలివాడ వరహానరసింహము: శ్రీకాకుళం, 1878సం ||, వీరి రచనలు: 1. అమ్మవారి దండకము.

13). శ్రీ బలివాడ సింహాచల కవి: గారబంద, 1900 సం ||, వీరి రచనలు: 1. విరాట పర్వము, 2. నారాయణ శతకము.

14) శ్రీ బలివాడ భాస్కర కవి: గారబంద, 1900 సం ||, వీరి రచనలు: 1. వేణుగోపాల శతకము.

15) శ్రీ బలివాడ జగ్గరాట్కవి: సోంపేట, 1900 సం ||, వీరి రచనలు: 1. నారాయణ శతకము, 2. సీతారామ శతకము, 3. బుధా లింగేశ శతకము, 4. జాంబవతీ శతకము, 5. చంద్రశేఖర శతకము, 6. సోమేశ్వర శతకము, 7. దండకావళి, 8. చిత్రకేతోపాఖ్యానము, 9. సత్యభామ ప్రత్యుత్తరము, 10. శ్రీరామమంత్రస్తవ రాజము, 11. శ్రీ లక్ష్మీ స్తవ రాజము, 12. శ్రీ కోటిలింగేశ్వర పంచ చామర పద్యములు, 13. నవగ్రహ స్తోత్రము, 14. గణేశాష్టపది, 15. శతకీర్తి శతపత్ర మార్తాండము, 16. పతివ్రతా లక్షణ దర్పణము, 17. కావ్య సంగ్రహము, 18. చిత్ర విచిత్ర ప్రశ్నోత్తరమాల, 19. లక్ష్మీ శతకము.

16) శ్రీ వెంకయ్య సిద్ధాంతి: బూరవెల్లి, 1886 సం ||, వీరి.రచనలు: 1. రామాయణ చూర్ణికలు.

17) శ్రీ రామస్వామి: బూరవెల్లి, 1900 సం ||, వీరి రచనలు: 1. భాగవత కలాపము.

18) శ్రీ వేంకటకృష్ణకవి: వెదుళ్ళవలస, 1920సం ||, వీరి రచనలు: 1. అభిమన్యు వధ, 2. రామాయణ పదము.

**(ఈ అంశం వచ్చే నెలలో కొనసాగుతుంది)**

*–గుంపస్వామి కరకపలస*
*విశ్రాంత సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయుడు*
*విజయనగరం.*

# ఆలంబన క్షేత్రం

## దయచేసి ప్రతిఒక్కరూ మానవతా దృష్టితో ఎంతోకొంత సాయంచేయండి

మన శిష్టకరణ సభ్యుడు, కూర్మన్నపాలెం వాస్తవ్యులు శ్రీ యం వి యస్ నాగేశ్వరరావు పట్నాయక్ గారు గత పదిహేనురోజులుగా కిడ్నీ సంబంధిత వ్యాధితో విశాఖపట్నంలోని ఓమ్ని ఆర్కే హాస్పిటల్ లో చేరి చికిత్స పొందుతున్నారు. హాస్పిటల్ బిల్లుకట్టడానికి ఇబ్బందిపడుతున్నారు. భార్య, ఇద్దరు పిల్లల పోషణకు ఇబ్బందిపడుతున్నారు. ఇంటి కరెంటు బిల్లు కట్టలేక కరెంటు తీసివేయడం కూడా జరిగినట్లు తెలిసినది. డబ్బులేని స్థితిలో బాధపడుతున్నారు. వీరు కూర్మన్నపాలెం శిష్టకరణ సంఘం సభ్యులుగా ఉన్నారు. వీరిగురించి తెలిసి మన శిష్టకరణాలలోని దాతలు ముందుకొచ్చి సహాయం అందిస్తున్నారు. అయినాసరే వారు చేస్తున్న సాయం కష్టాలను గట్టెక్కించలేదు అన్నది సత్యం.

కావున ఈ సమయంలో ప్రతి ఒక్క శిష్టకరణమూ ఎంతోకొంత నగదు సాయాన్ని వారి స్వంత బ్యాంకు ఖాతాకు గానీ లేదా ఫోన్-పేకు గానీ పంపించవలసినదిగా కోరుచున్నా ము. ప్రాంతాలకతీతంగా, సంఘాలకతీతంగా, ఆ సంఘం మాదికాదు లాంటి మాటలాడకుండా శిష్టకరణము అన్న ప్రతి ఒక్కరూ నగదు పంపి సాయపడవలసినదిగా కోరుచున్నాము. మన వారికి చెందిన హాస్పిటల్స్ లేదా డాక్టర్లుగానీ మానవతాదృష్టితో ముందుకొచ్చి వైద్య సదుపాయాన్ని అందిస్తే బాగుంటుంది. అలాగే కంపెనీల వారెవరైనా కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ నిధులనుండి వీరికి కొంతసాయం అందించగలరని కోరుకుంటున్నాము.

వీరి బ్యాంకు ఖాతా వివరాలు.



Bank Ac. No. - 33069806063,

State Bank of India, Siripuram Branch, Vizag.

IFS Code - SBIN 0006846

వీరి ఫోన్ పే నెంబరు 9391794226

దయచేసి ప్రతిఒక్కరూ మానవతా దృష్టితో ఎంతోకొంత సాయంచేయండి.

## హెల్పింగ్ హాండ్స్ వారి 21 వ ఈవెంట్



శ్రీ గొడబ ప్రభాకర్ దాస్, వైజాగ్ వారి రిఫరెన్స్ తో శిష్టకరణ హెల్పింగ్ హాండ్స్ గ్రూప్ వారి 21 ఈవెంట్ మొదలు పెట్టడం జరిగింది. అనారోగ్య వైద్య ఖర్చులు నిమిత్తం శ్రీకాకుళం వాస్తవ్యులు శ్రీ వాండ్రంగి ప్రసాద్, వయస్సు 59, వీరికి గతంలో గుండెకు స్టంట్ వేసి వున్నారు. అయితే వీరికి ఇటీవల మెదడు కు సంబంధించిన బ్లాక్ ఏర్పడి దాని వైద్యం నిమిత్తం స్థానిక బగ్గు సరోజినీ హాస్పిటల్ లో వైద్యం నిమిత్తం సుమారు 75000/- ఖర్చు చేసి వున్నారు.

అయితే దీనికి వైద్య ఖర్చులకు నిమిత్తం నెలకు 3500/- ఖర్చు అవుతుందని తలకు మించిన భారం గా ఉందని మన మన శిష్టకరణం హెల్పింగ్ హ్యాండ్స్ గ్రూప్ ని ఆశ్రయించారు. శ్రీకాకుళం వాస్తవ్యులు శ్రీ బి.పి.సి.కె మోహన్ రాజు స్వయం గా వారి ఇంటికి వెళ్ళి వీరికి ఆర్థిక సహాయం అవసరమని మనకి తెలియజేశారు. కావున ప్రతి బంధువు సహృదయంతో స్పందించి ఆర్థిక సహాయం చేస్తారని ఆశిస్తున్నాము. సహాయం చేసే వాళ్ళు ఎప్పటిలానే శ్రీ ఉమా మహేశ్వర రావు పక్కి ఫోన్ పే లేదా గూగుల్ పే 9392234863 కు చెయ్యగలరు.

అడ్మిన్స్.

## విజయనగరం జిల్లా శిష్టకరణ సంఘం వారి సేవాకార్యక్రమం

ఉమ్మడి విజయనగరం జిల్లా శిష్టకరణసంఘం నాయకులు, కురుపాం పట్టణానికి చెందిన శిష్టకరణ నిరుపేద కుటుంబానికి నగదు సహాయం గా రూ 13500/- మరియు నిత్యావసర సరుకులు బియ్యం తదితరాలను అందజేశారు. ఈమధ్యను కురుపాంకు చెందిన శ్రీ పెదపెంకి వెంకటరమణ, ప్రైవేటు ట్యూషన్ టీచర్ గా జీవనం గడుపుతూ పరమపదించడం వలన వారి భార్య మరియు కుమార్తె ఆర్థికంగా చాలా ఇబ్బంది పడుతున్నట్టు తెలిసి, విజయనగరం జిల్లా శిష్టకరణం సభ్యులు ముందుకువచ్చి ఈ ఆర్థిక సహాయాన్ని వారి కుటుంబసభ్యులకు అందించడం జరిగింది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శిష్టకరణ సంఘం ప్రధాన కార్యదర్శి శ్రీ జయబాబు 3000/- ఆర్థిక సహకారం అందించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు శ్రీ సుధాకర్ పట్నాయిక్, జిల్లా అధ్యక్ష కార్యదర్శిలు శ్రీ M P గౌరీశ్వరరావు, శ్రీ రేగ సురేష్ (గోవింద), ఉపాధ్యక్షులు శ్రీ బగ్గాం శ్రీరామమూర్తి, శ్రీ కుదమ పరమేశ్వర రావు, కోశాధికారి శ్రీ వి.వెంకటేష్, శ్రీ MPతిరుపతి రావు, శ్రీ ATV ప్రసాద్, శ్రీ మానాపురం శివాజీ రావు, శ్రీ సతీష్ తదితరులు హాజరైనారు. వీరితోపాటు శ్రీ త్యాడ ప్రసాద్, శ్రీ బెహరా నాగభూషణం, శ్రీ బగ్గాం జోగారావు, శ్రీ ఆరికతోట తిరుపతి రావు, శ్రీ ప్రకాశరావు గారు, శ్రీ అరసాడ రాంప్రసాద్ మాష్టారు ఆర్థిక సహకారం అందించారు. కురుపాం శిష్టకరణ సంఘం ప్రధాన కార్యదర్శి శ్రీ శ్రీనివాస్ సూచనతో ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. వీరికి లేఖ అభినందనలు.





## చదువుకి ఆర్థిక సహాయం

వైజాగ్ కొత్తపాలెం చెందినవారే కొట్టిశ దుర్గాప్రసాద్ వారి అమ్మాయి చి: హిమబిందుకి మహతి స్కూల్ ఫీజు 18,000/ మహతి స్కూల్ వారి సర్టిఫికేట్ కొరకు మరియు చి. హిమ బిందుకి రేపు కాలేజ్ లో జాయిన్ చేయడానికి చివరి తేది. ఈ విషయం తెలుసుకున్న గోపాలపట్నం కి చెందిన శ్రీమతి కుప్పిలి పుష్ప, శ్రీమతి కీర్తి పట్నాయక్ కు తెలపగా వారు గ్రూప్ లో మేసేజ్ పెట్టడం జరిగింది వ్యక్తిగతంగా కూడా ఫోన్ లు చేయడం జరిగింది. వెంటనే మొదటి వితరణ శ్రీ అనంతప్రసాదు డొంకాడ, హైదరాబాద్ నగదు 10,000/ కొట్టిశ దుర్గాప్రసాద్ అమ్మాయి చి. హిమబిందుకి, 89 వ వార్డు శిష్టకరణ పెద్దలు శ్రీ బర్లీ రామానందం, ప్రెసిడెంట్, శ్రీ మంత్రి వెంకట్రావు, వైస్ ప్రెసిడెంట్, పక్కి శేఖర్, సెక్రెటరీ, శ్రీ గొడబ ప్రశాంత్, జాయింట్ సెక్రటరీ, శ్రీ కుప్పిలి నర్సింహ మూర్తి, కోశాధికారి, శ్రీ కుప్పిలి శర్మ, శ్రీమతి పుష్ప గారి ఆధ్వర్యంలో ఇవ్వడం జరిగింది.

శ్రీదేవి విజ్ఞాన జ్యోతి పరిష్కార్ చారిటబుల్ ట్రస్ట్ తరుపున శిష్ట కరణం బంధువులకి హృదయపూర్వక ధన్యవాదాలు తెలియచేశారు శ్రీమతి కీర్తి పట్నాయక్.



## లిఫ్టింగ్ హ్యాండ్ వారి 6 వ ఈవెంట్ ముగింపు



శిష్టకరణం లిఫ్టింగ్ హ్యాండ్ ఆరవ ఈవెంట్, ధుపైన శ్రీ మాధవ మహంతి చిరంజీవి- అరుణ దంపతులకు, 35 మంది ఆర్థిక సహకారలతో సభ్యులు ద్వారా కలెక్ట్ అయిన 25,800/-లలో, మిషన్ ఖరీదు 9000 రూపాయలు పోగా, మిగతా 16,800/- అమౌంట్, గ్రూప్ సభ్యుల తో శ్రీ త్యాడ ప్రసాద్ పట్నాయక్, శ్రీ కొట్టక్కి గోపాల్ , శ్రీ బగ్గాం జోగారావు సమక్షంలో అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఈవెంట్ గ్రహీతలు ఎంతో సంతోషాన్ని వ్యక్తపరిచారు. ఇంత హెల్ప్ చేస్తారని వాళ్ళు అనుకోలేదు. ఈ సందర్భంగా గ్రూపులో ఆర్థికంగా సహాయం చేసిన సభ్యులందరికీ పేరుపేరునా వాళ్ళు ధన్యవాదాలు తెలియజేశారు. ఆరో ఈవెంట్ కి కేవలం ముగ్గురు సభ్యులు హాజరు అయినా, విజయవంతంగా జరిగింది.

*- సంజుక్తా ప్రసాద్*

# ఆలంబన క్షేత్రం

## రక్తదాత శ్రీ ప్రసాద్ కు సన్మానం



విజయనగరం పట్టణంలో ఉన్న రక్తదాతలకు & వివిధ రక్తదాన శిబిర నిర్వాహకులకు పట్టణంలో ఉన్న న్యూ లైఫ్ బ్లడ్ బ్యాంకులో చిరు సన్మానం చేయడం జరిగింది. ఇందులో భాగంగా మదర్ తెరిసా సేవా సంఘం అండ్ బ్లడ్ డోనర్స్ క్లబ్ అధ్యక్షులు శ్రీ త్యాడ ప్రసాద్ కు, ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధి అయిన ఎయిమ్ కాన్సెప్ట్ స్కూల్ అధినేత కడగల ఆనంద్ గాంధీ బ్లడ్ డోనర్స్ క్లబ్ వ్యవస్థాపకులు అబ్దుల్ రవూఫ్ ల చేతుల మీదుగా సన్మానం చేయడం జరిగింది.

శ్రీ ఎం.పీ గౌరీశ్వర రావు వారి ట్రస్ట్ ద్వారా, నిరంతర రక్తదాతగా, మదర్ తెరిసా సేవా సంఘం అధ్యక్షులుగా ఈ కార్యక్రమంలో శిష్టకరణ సంఘ రాష్ట్ర అధ్యక్షులువారీ పోలుమహంతి ఉమామహేశ్వరరావు, శిష్టకరణ కార్పొరేషన్ డైరెక్టర్ సదాశివుని కృష్ణ, విజయనగరం జిల్లా శిష్టకరణ సంఘం ప్రధాన కార్యదర్శి శ్రీ రేగ సురేష్ చేతుల మీదుగా సన్మానం చేయడం జరిగింది.

## ఏ ఎస్ ఫౌండేషన్ – 300 మందికి అన్నదానం



యోగానంద రెడ్డి గారి జన్మదిన సందర్భంగా 300 మందికి అన్నదానం నిర్వహించిన ఏ ఎస్ ఫౌండేషన్ అధినేత శ్రీ అవిలాల శ్రీధర్. ఉదయగిరి శివప్రసాద్ ఆధ్వర్యంలో అవిలాల పిల్లారేశ్వర స్వామి ఆలయమునందు పూజ జరిపించి నైవేద్యం సమర్పించి రుయా హాస్పిటల్ గేట్ ముందర 300 మందికి సాంబార్ అన్నము, ఊరగాయ, మినరల్ వాటర్ అందజేయడం జరిగినది.

## బాలల సంరక్షణ కేంద్రం లో వితరణ

పి.వి.వి.ప్రసాదరావు పట్నాయక్ చైర్మన్, శ్రీ శుభ బలరాం చారిటబుల్ సేవా ట్రస్టు, వారి అబ్బాయి పి.కిషోర్ రామ్ పుట్టినరోజు సందర్భంగా, మొక్కలు నాటాడు. ఈ సందర్భంగా మన కుటుంబం చారిటబుల్ ట్రస్ట్, బాలల సంరక్షణ కేంద్రం పిల్లలకు స్నాక్స్ ఏర్పాటు చేశారు.



## కృష్ణాజిల్లాసంఘం – ఉచితంగా నోట్ పుస్తకాల పంపిణీ

జయవాడలోని కృష్ణాజిల్లా శిష్టకరణం అసోసియేషన్ అధ్వర్యంలో జరిగిన ఒక కార్యక్రమంలో శిష్టకరణం విద్యార్థులకు, జిల్లా అధ్యక్షులు శ్రీ గుమ్మ ఉమా శంకర్ పట్నాయక్ చేతులమీదుగా, శ్రీ దీప్తిమహంతి వరప్రసాద్ మరియు శ్రీ బలివాడ శివకుమార్ పట్నాయక్ సహకారంతో సంవత్సరంకి సరిపడా నోట్ బుక్స్ ను



ఉచితంగా అందజేయడం జరిగింది. ప్రతి యేడాది ఇలాంటి కార్యక్రమం నిర్వహిస్తున్న జిల్లా సంఘంవారికి అభినందనలు. జిల్లా సంఘం అధ్యక్షులు శ్రీ గుమ్మ ఉమా శంకర్ పట్నాయక్ , ప్రధానకార్యదర్శి శ్రీ బలివాడ శివకుమార్ పట్నాయక్ మరియు సభ్యులు శ్రీ దీప్తి మహంతి వరప్రసాద్ గార్లు మాట్లాడుతూ మన కమ్యూనిటీలో ఉన్నత స్థితిలో ఉన్నటువంటి బంధువుల నిధులు అందించి సహకరిస్తే ఇంకా మంచి శిష్టకరణ సేవా కార్యక్రమాలు చేయడానికి కృష్ణా జిల్లా సంఘం ముందుకొస్తుందని తెలిపారు. అంతేకాకుండా కరోనా కష్టకాలంలో డబ్బుయి కుటుంబాలకు మూడు నాలుగు విడతలుగా నిత్యావసరాలు కిట్లను కూడా అందజేయడం జరిగిందని తెలిపారు.

కృష్ణాజిల్లాసంఘం నాయకులకు అభినందనలు.

## మొక్కల వితరణ




శ్రీదేవి విజ్ఞాన జ్యోతి పరిష్కార్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో గత ఇరువది సంవత్సరాలుగా ఎన్నో సేవాకార్యక్రమాలు లో భాగంగా ఈరోజు పర్యావరణ పరిరక్షణ కోసం జింక్ దగ్గర కొండ మీద వున్న శివాలయం లో కమిటీ సభ్యులు అభ్యర్థన మేరకు విశాఖపట్నం హరిత వర్ధం గల విశాఖపట్నం గా వుండాలని, మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ శ్రీ సాయకాంత్ వర్మ గారు పిలుపు మేరకు నా వంతు కృషి కై నేను సైతం అంటూ, నీడని ఇచ్చె చెట్టులతో పాటు ఔషధ గుణాలు కలిగిన గంగిరేడు, వావిలాకు, వేప మొక్కలు 50 నాటడం జరిగింది. శ్రమదానం శివాలయం కమిటీ సభ్యులు, ప్రోత్సాహం మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ గారు, మొక్కలు , ట్రాన్స్పోర్ట్ వితరణ శ్రీదేవి విజ్ఞాన జ్యోతి పరిష్కార్ చారిటబుల్ ట్రస్ట్.

*ఇట్లు,*

***కుప్పిలి, కీర్తిపట్నాయక్, శ్రీదేవి విజ్ఞాన జ్యోతి పరిష్కార్ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షురాలు***

## జన్మదినం సందర్భముగా అన్నదానం



AISKA అధ్యక్షులు శ్రీ డి.వి. కృష్ణారావు శిష్టకరణం జన్మదిన వేడుకలు( 14.07.2023). ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర లో తిరుపతి, చిత్తూరు, నెల్లూరు జిల్లాల వారు కరణం-శిష్టకరణం ఐక్యవేదిక ఆధ్వర్యంలో ప్రధాన కార్యదర్శి శ్రీ అవిలాల శ్రీధర్ (తిరుపతి) నిరంజన్ (చిత్తూరు), శ్రీ ఏడుకొండలు (నెలూరు), కడప జిల్లా సభ్యులు తో క్రితం ఏడాది లా మరొక సారి జాతీయ అధ్యక్షులు గౌరవ కృష్ణా రావు శిష్ట కరణం జన్మదిన వేడుకలు జరిపి అన్నదాన కార్యక్రమం చేసినందుకు అభినందనలు.

# ఆలంబన క్షేత్రం

## పి.ఎం.పి హెల్ప్ ఆల్ అసోసియేషన్ ఆవిర్భావం





సామాజిక సేవలందించడమే లక్ష్యంగా పి.ఎం.పి హెల్ప్ ఆల్ అసోసియేషన్ ఆవిర్భవించింది. ఈ నేపథ్యంలో పీఎం పాలెం సంఘ కార్యాలయం లో మంగళవారం తొలి సమావేశం నిర్వహించి కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. పి.ఎం.పి హెల్పాల్ సంఘం అధ్యక్షులు, ఆంధ్రప్రదేశ్ శిష్టకరణ సంఘం కార్యదర్శి శ్రీ డొంకాడ అనిల్ కుమార్ ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశం లో సంఘ సమాజహిత మైన కార్యక్రమాలు నిర్వహించడానికి వీలుగా సూచనలు చేశారు. ఈ సమావేశంలో వాజరైన ప్రతి సభ్యునికి డొంకాడ అనిల్ కుమార్ ధన్యవాదాలు తెలుపుతూ తదుపరి కార్యాచరణ వివరించారు.

## చైర్మన్ జ్ఞాపకార్థం ఉద్యోగులకు నగదు



శ్రీ చైతన్య జూనియర్ కాలేజీ చైర్మన్ & వ్యవస్థాపకుడు, డా. బీ ఎస్ రావు గారు ఈ నెల జులై 13వ తేదీ న మరణించడం జరిగింది. అతని జ్ఞాపకార్థం శనివారం అనగా జులై 22వ తేదీన వైజాగ్ శ్రీ చైతన్య జూనియర్ కాలేజీ లో పనిచేసే దిగువస్థాయి ఉద్యోగస్తులు అందరికి ప్రిన్సిపాల్ శ్రీ డబ్బీరు వాజపేయ్ పట్నాయక్ చేతుల మీదుగా కొంత మొత్తము లో నగదు అందజేయడం జరిగింది.



## 100 రోజులు ఉచితముగా, కొరియర్ ద్వారా మందులు


SOLEN
PHARMACEUTICALS
Enriching lives......

1. Solcal - Calcium Citrate 1000 mg+Vitamin D3.200 IU+Mg+Zinc.
2. Solfer - XT - Ferrous Ascorbate 100mg+Folic acid 1.5mg (Iron).
3. S-Fenac -Acelofenac 100 mg+Paracetamol 350 mg.

- పైన పేర్కొన్నవి WHO-GMP సర్టిఫైడ్ మందులు.
- మీ డాక్టర్ ని సంప్రదించి, వారి ఆమోదాన్ని తీసుకోండి.
- ఈ ఆఫర్ శిష్టకరణ కుటుంబాలకు.
- మీ వివరాలు గోప్యం గా ఉంచ బడతాయి .

సంప్రదించండి : 8074800939


## "సుధారాణి చారిటబుల్ ట్రస్ట్" ద్వారా ప్రతిభా పురస్కారాలు



విజయనగరం పట్టణంలో "సుధారాణి చారిటబుల్ ట్రస్ట్" ద్వారా అధ్యక్షులైన ఎంపీ గౌరీశ్వరరావు, ప్రధాన కార్యదర్శి ఎం.పి. ఉపేంద్ర అధ్యక్షతన ప్రతిభ పురస్కారాలు ఇవ్వడం జరిగింది. శిష్టకర్ణ కుల బంధువులలో పదవ తరగతి & ఇంటర్మీడియట్ లో 2023 సంవత్సరములో అత్యధిక మార్కులు సాధించిన సుమారు 30 మందికి, నగదు పారితోషకం, మేమెంటో, ప్రశంసా పత్రంతో సత్కరించడం జరిగింది.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర అధ్యక్షులు శ్రీ పోలుమహంతి ఉమామహేశ్వరరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంచి మనసుతో అన్ని రకాల సేవా కార్యక్రమాలు చేస్తూ ముందుకు వెళ్తున్న సుధారాణి ట్రస్ట్ అధ్యక్షులు ఎంపీ గౌరీశ్వరరావును అభినందించారు. ట్రస్ట్ అధ్యక్షులు ఎంపీ గౌరీశ్వరరావు మాట్లాడుతూ గత పది సంవత్సరాలుగా ఈ ట్రస్ట్ ద్వారా ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుంది అని అన్నారు. ప్రతి సంవత్సరం లాగే ఈ ప్రతిభ పురస్కారాలు ఈ సంవత్సరం కూడా నిర్వహించడం జరిగిందని అన్నారు.

ఈ కార్యక్రమంలో శిష్టకరణ సంఘం కార్పొరేషన్ డైరెక్టర్ శ్రీ సదాశివుని కృష్ణ, శ్రీ సిహెచ్ త్రినాధ ప్రసాద్, జిల్లా శిష్టకరణ సంఘం నాయకులు శ్రీ ఆనంద్ పట్నాయక్, శ్రీ బి.బాల భాస్కర్, శ్రీ రేగ సురేష్, శ్రీ ఎం.పీ తిరుపతిరావు, శ్రీ వి. వెంకటేష్, శ్రీ ఎల్. ప్రభాత్ కుమార్, శ్రీ త్యాడ ప్రసాద్, శ్రీ పి. శంకర్రావు, శ్రీ బగ్గాం సుధాకర్, శ్రీమతి కూరడ శ్రీమతి సంగీత, ఈ నాగరాజు తదితరులు నాయకులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# సౌభ్రాతృత్వ పుట —ఏ.ఐ.ఎస్.కే.ఏ.

## ప్రతిభావంతులైన విద్యార్థులకు ఐస్కా ఆధ్వర్యంలో సన్మానం ప్రకటన

శ్రీ డి వి కృష్ణారావు గారు శిష్టకరణం, ప్రెసిడెంట్- AISKA & SSS, జూలై 10, 2023 న హైదరాబాద్‌లో సన్మానానికి ఎంపికైన ప్రతిభావంతులైన విద్యార్థుల పేర్లను ఈ క్రింది వివరాలతో ప్రకటించారు:

మీ అందరికీ నమస్కారాలు! 2023 బోర్డ్ ఎగ్జామినేషన్స్‌లో మీ పురోగతి/విజయాల గురించి నా ఆనందాన్ని పంచుకోవడానికి నేను చాలా సంతోషంగా ఉన్నాను. మూడు బోర్డుల యొక్క Xth మరియు XIIth స్టాండర్డ్ 2023 పరీక్షల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను సత్కరించే మా ప్రతిపాదనకు ప్రతిస్పందనగా, 31 పేర్లు మాకు వివిధ మూలాల నుండి నివేదించబడ్డాయి. షార్ట్-లిస్టింగ్ కోసం. AP, TS, KA, CG మరియు ఒడిశాలో పాల్గొనే 5 రాష్ట్రాల నుండి 15 మంది టాప్ స్కోరింగ్ విద్యార్థులను కమిటీ ఎంపిక చేసింది. ప్రతి రాష్ట్రంలో వారి స్కోర్‌ల ఆధారంగా అవి 2 స్థాయిలుగా విభజించబడ్డాయి, అంటే లెవెల్ A మరియు లెవెల్ B.

**Xth స్టాండర్డ్: LEVEL-A :**

(1) ఆంధ్ర ప్రదేశ్

1. కుమారి.ఎం దాక్షాయణి సాయి శిరీష (AP స్టేట్ బోర్డ్‌లో 99.16%) స్టేట్ టాపర్
2. మిస్ కుప్పిలి నేహిత (ICSEలో 98.33%),
3. మిస్టర్ బెహెరా సాయి ప్రణయ్ పట్నాయక్ (CBSEలో 96%)

(2) కర్నాటక

4. మిస్ మంత్రి రమిత (ICSEలో 97%)

(3) ఒడిస్సా

5. మిస్టర్ బలివాడ మోహిత్ (92.5% ఇన్ ICSE)

(4) తెలంగాణ

6. మిస్ వెంకుమహంతి స్నేహ (ICSEలో 94%) మరియు
7. మిస్టర్ డి రక్షిత్ (TSBIEలో 100%)

**Xth స్టాండర్డ్: LEVEL-B :**

(ఆంధ్రప్రదేశ్)

1. మిస్ శివం వెంకట లక్ష్మి ప్రసన్న (APBSEలో 99%)

**XIIth స్టాండర్డ్: LEVEL A :**

(1) చత్తీష్‌గఢ్

1. మిస్టర్ బలివాడ తనిష్క్ చంద్ర పాత్రో (CBSEలో 94.7%)

(2) ఒడిషా

2. శ్రీ ప్రశాంత్‌రాజ్ పాత్రో (CBSEలో 93%)

(3) ఆంధ్ర ప్రదేశ్

3. మిస్ ప్రణతి మార్కొండపట్నాయక్ (APBSEలో 98.8%)

(4) కర్నాటక

4. మిస్ హారిక మురళి (KSBలో 95%)

(5) తెలంగాణ

5. మిస్ వడదా లిఖిత (TSBIEలో 98.7%)

**XIIth స్టాండర్డ్: LEVEL B :**

(1) ఆంధ్ర ప్రదేశ్

1. మిస్టర్ జి మణికంఠ సాయి గణపతి (APBSEలో 97.4%)

(2) తెలంగాణ

2. మిస్ ఎస్ యశశ్రీ (TSBIEలో 96.17%)

పైన పేర్కొన్న 15 మంది విద్యార్థులు తమ సంబంధిత బోర్డులు/రాష్ట్రాలలో వారి మెరిటోరియస్ ఫలితాల టోకెన్‌గా వారి ప్రశంసా పత్రాలు మరియు గౌరవ వేతనాలను స్వీకరించడానికి ఆహ్వానించబడతారు.

సన్మాన కార్యక్రమం 2023 ఆగస్టు 13 ఆదివారం నాడు APలోని విజయవాడలో జరగనుంది. ఎంపిక చేసిన 15 మంది విద్యార్థులందరికీ సెకండ్ క్లాస్ రైలు ఛార్జీలు చెల్లించబడతాయి.

వేదిక మరియు ముఖ్య అతిథి పేరు వారి యొక్క వివరాలు త్వరలో మీకు తెలియజేయబడతాయి.

PS: ఆగస్ట్ 13, 2023న జరిగే ఈవెంట్‌కు సంబంధించిన మార్గదర్శకత్వం కోసం, దయచేసి సంప్రదించండి

1. శ్రీ బి విజయ్ కుమార్ (హైదరాబాద్) మొ: 99890 11577 మరియు / లేదా
2. శ్రీ గుమ్మా ఉమాశంకరరావు (విజయవాడ) మొ: 98481 11028

లేఖ ఆహ్వానితులకు అభినందనలు మరియు AISKA యొక్క చొరవకు శుభాకాంక్షలు తెలియజేస్తోంది.

*- డి.వి.కృష్ణారావు శిష్టకరణం, అధ్యక్షులు ఎ.ఐ.ఎస్.కె.ఎ. & ఎస్.ఎస్.ఎస్.*

## అత్యుత్తమ సమగ్ర AISKA

AISKA 1988లో స్థాపించబడి, రిజిస్టర్ చేయబడింది. ఇద్దరు వ్యవస్థాపకులు స్వర్గీయ శ్రీ AV జగన్నాథరావు మరియు స్వర్గీయ శ్రీ SV రమణ మూర్తి. ఆల్ ఇండియా శిష్టకరణం అసోసియేషన్ (AISKA) నెం. 117/ 88తో నమోదితమైన ఈ సంస్థ, ప్రస్తుతం తెలంగాణలోని హైదరాబాద్‌లో ఉంది. వారసత్వాన్ని ముందుకు తీసుకెళ్తూ, ప్రస్తుత అధ్యక్షుడు శ్రీ డబ్బిరు వెంకట్ కృష్ణారావు శిష్టకరణం, ప్రధాన కార్యదర్శి శ్రీ ఎ వి నాగార్జునతో కలిసి మా సంఘం యొక్క రంగులను హుందా మరియు గౌరవంతో నింపారు. ఒక శక్తివంతమైన సంఘంగా ఎదగాలని మరియు అభివృద్ధి చెందాలనే లోతైన దృక్పథంతో శ్రీ డి.వి. కృష్ణారావు భావితరాలకు ఆశలు మరియు నిరీక్షణల విస్తృత వర్ణపటాన్ని విస్తరించారు.

AISKA 2023 ఫిబ్రవరి 11 మరియు 12 తేదీల్లో హైదరాబాద్‌లో 2 రోజుల జాతీయ సమావేశాన్ని నిర్వహించింది. దేశవ్యాప్తంగా తన రెక్కలను విస్తరించాలనే లక్ష్యంతో వివిధ రాష్ట్రాల నుండి 63 మంది ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యులతో కోర్ కమిటీని ఏర్పాటు చేశారు. AISKA హైదరాబాద్ 2వ జాతీయ సమావేశానికి న్యూఢిల్లీలోని BJP యొక్క OBC మోర్చా అధ్యక్షుడిగా మరియు రాజ్యసభ ఎంపీ డాక్టర్ K లక్ష్మణ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. తెలంగాణ బీసీ కార్పొరేషన్ ఛైర్మన్ డాక్టర్ వకుళాభరణం కృష్ణమోహన్‌రావు గౌరవ అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా AISKA తన వెబ్‌సైట్‌ను ప్రారంభించింది.

వేడుకలు ఒకరి జీవితంలో చాలా ముఖ్యమైన స్థలాన్ని ఆక్రమిస్తాయి, ముఖ్యంగా సమాజం గురించి ఆందోళన చెందుతున్నప్పుడు. వివిధ బోర్డులలో 2022-23లో హై (SSC) మరియు హయ్యర్ సెకండరీ బోర్డ్ పరీక్షలలో అత్యధిక మార్కులు సాధించిన ప్రతిభావంతులైన విద్యార్థుల సన్మాన కార్యక్రమం ఊహించిన వివిధ సంక్షేమ కార్యక్రమాలలో ఉంది. ప్రతిభావంతులైన విద్యార్థులను సన్మానించడం ద్వారా ఉత్కృష్టత దిశగా అత్యుత్తమ సమగ్ర AISKA అడుగులు వేస్తోంది. ఇది ఒక ప్రముఖ విద్యావేత్త, ఛత్తీస్‌గఢ్‌లోని రాయ్‌పూర్‌కి చెందిన డాక్టర్ GS పట్నాయక్ మరియు డాక్టర్ చౌదరి ప్రసాద్ మరియు శ్రీమతి ద్వారా ప్రేరేపించబడిన తొలి ప్రయత్నం. రాజకుమారి పాత్రో మరియు AISKA & SSS కోర్ కమిటీ, శిష్టకరణం సేవా సమితి (SSS) స్థాపించబడింది మరియు దాని లక్ష్యాలను సాధించడానికి 6.6.2023 న హైదరాబాద్‌లో AISKA యొక్క సోదరి యూనిట్‌గా శ్రీ D V కృష్ణారావు మxరియు ఇతరులు నం. 515/2023తో నమోదు చేసుకున్నారు. స్కాలర్‌షిప్‌లను ప్రోత్సహించడం మరియు ఉన్నత ర్యాంకు పొందిన విద్యార్థులను సత్కరించడం కోసం దరఖాస్తులు ఆహ్వానించబడ్డాయి. ఐదు రాష్ట్రాలైన ఏపీ, టీఎస్, కర్ణాటక, ఛత్తీస్‌గఢ్ మరియు ఒడిశా నుంచి 31 మంది విద్యార్థుల ప్రొఫైల్స్ కోర్ కమిటీకి అందాయి. 10వ తరగతి నుండి 17 మంది విద్యార్థులు మరియు 12వ తరగతి నుండి 14 మంది విద్యార్థులు. పదిహేను ఉత్తమ సమర్థ ప్రొఫైల్‌లు అవార్డుల కోసం ఎంపిక చేయబడ్డాయి, వాటిలో 12 మంది విద్యార్థులకు ఒక్కొక్కరికి ₹10,000 బహుమతిగా ఇవ్వబడుతుంది మరియు ముగ్గురు విద్యార్థులు ప్రోత్సాహానికి చిహ్నంగా ₹5,000 అందుకుంటారు మరియు మరో 16 మంది ప్రశంసా పత్రాలు అందుకుంటారు.

అత్యంత ప్రతిష్టాత్మకమైన పోటీలలో మన విద్యార్థులు సాధించిన విజయాలను జరుపుకోవడానికి ఇది మన సంఘం గర్వించదగిన క్షణాలు.

A. N శిరీష AP EAPCET 1698 మరియు TG EAMCET 1860లో 532 / 720 స్కోరింగ్‌తో ప్రతిష్టాత్మకమైన NEET లో నిలిచింది.

B. పక్కి సాయి కౌషక్ (వైజాగ్, AP) గౌరవప్రదమైన IIT-JEE ర్యాంకింగ్ 925 మరియు AP CEPET 350 సాధించారు.

C. అగురు లిఖిత్ (కాకినాడ, AP) నీట్‌లో 710 స్కోర్ సాధించాడు.

D. హైదరాబాద్‌కు చెందిన డి. ఉద్ధవేలు శీర్షిక నీట్ కు ఎంపికైంది.

E. బలివాడ తనిష్క్ చంద్ర పాత్రో JEE ర్యాంకింగ్ 6880లో సీటు పొందాడు.

F. చి.ఆశ్రిత ఐఏఎస్ పరీక్షలో విజయం సాధించింది.

2023 ఆగస్టు 13న విజయవాడలో విద్యోతమానమైన కార్యక్రమం జరగనుంది. మన యువత ప్రతిభను, విద్యావేత్తలు మరియు వృత్తిపరమైన సాధకులను కూడా సాక్షులుగా చూడడానికి అందరు శిష్టకరణములూ ఆహ్వానించబడ్డారు.

విజయవంతమైన యువతీయువకులందరూ మనకి గర్వకారణం. వారు ఖచ్చితంగా మనల్ని గౌరవప్రదమైన సంఘంగా తయారు చేస్తారు. వారందరికీ పూర్తి విజయాలతో కెరీర్ విజయవంతం కావాలని కోరుకుంటున్నాము.

*- సంకలనం:ఆర్తి పట్నాయక్*

*డాక్టర్ చౌదరి ప్రసాద్ సూచనలతో*

# సౌభ్రాతృత్వ పుట —ఏ.ఐ.ఎస్.కే.ఏ.

## AISKA అధక్ష్యునిగా సంవత్సరం – కార్యక్రమాల వెల్లడి

9-7-2023 నాటికి అధ్యక్ష పదవి స్వీకరించి, ఒక సంవత్సరం సమయం పూర్తి చేసుకున్న సందర్భంగా గౌరవ ఆలిండియా శిష్టకరణ సంఘం(117/1988) అధ్యక్షులు శ్రీ డబ్బీరు వెంకటకృష్ణారావు శిష్టకరణం ఈ సంవత్సరంకాలంలో వారి నాయకత్వంలో శిష్టకరణాల అభివృద్ధికి చేపట్టిన వివిధకార్యక్రమాల గురించి ఒక ప్రకటన లో సంక్షిప్తంగా వివరించారు.
వీరికి " లేఖ" అభినందనలు.



మా ఆల్ ఇండియా శిష్టకరణం అసోసియేషన్ (ఐస్కా) అధ్యక్షుని సంవత్సరం సుదీర్ఘ ప్రయాణంలో మైలురాళ్ళు: 10.07-2022 నుండి 09.07.2023 వరకు

AISKA నాయకులందరికీ శుభాకాంక్షలు,

అధ్యక్షుడిగా గత ఏడాది (జూలై, 2022 నుండి జూలై, 2023) పదవీకాలంలో మా ప్రియతమ నాయకుడు శ్రీ డి.వి.కృష్ణారావు శిష్టకరణం చేసిన ప్రగతిశీల పరిణామాలు/చర్యల గురించి మీకు తెలియజేయడం మాకు (AISKA) ఎనలేని ఆనందాన్ని ఇస్తుంది. క్లుప్తంగా కాలానుగుణ బుల్లెట్‌లు క్రింది విధంగా ఉన్నాయి:

* *10.07.2022: వైజాగ్‌లో జరిగిన 3000 మందికి పైగా కమ్యూనిటీ ప్రజలు మరియు నాయకులతో జరిగిన భారీ సమావేశంలో ఆల్ ఇండియా సిస్టాకరణం అసోసియేషన్ (ఐస్కా) అధ్యక్షుడిగా శ్రీ డి.వి.కృష్ణారావు ఏకగ్రీవంగా గెలుపొందారు. (ఎ.పి)
* *25.07.2022: AISKA మరియు SWA సభ్యుల బృందంతో పాటుగా, మొదటి సమావేశాన్ని హైదరాబాద్‌లో శ్రీ తల్లోజు ఆచారి, సభ్యుడు- NCBC, Govt. భారతదేశం యొక్క, సిష్టకరణం సంఘం యొక్క దుస్థితి గురించి వివరించబడింది మరియు OBC హోదాను మంజూరు చేయడానికి ప్రాతినిధ్యాన్ని సమర్పించింది. ఆయన సానుకూలంగా స్పందించి హామీ ఇచ్చారు.
* *28.07.2022: హైదరాబాద్‌లో తెలంగాణ బీసీ కమిషన్ చైర్మన్ డాక్టర్ వకుళాభరణం కృష్ణమోహన్‌ను కలిశారు, శిష్టకరణం (తెలంగాణ BC-D)కి OBCకి సిఫార్సు చేయడం గురించి మెమోరాండం సమర్పించారు.
* *04.08.2022: హైదరాబాద్‌లో ఆంధ్రప్రదేశ్ బీసీ కమిషన్ చైర్మన్ జస్టిస్ శంకర నారాయణను కలిశారు, శిష్టకరణములకు (ఏపీ-బీసీడీ) ఓబీసీ సిఫార్సుకు సంబంధించి మెమోరాండం సమర్పించారు.
* 25.08.2022: ఆంధ్రప్రదేశ్ గౌరవనీయులైన ముఖ్యమంత్రి శ్రీ వై.యస్.జగన్ మోహన్ రెడ్డిని పెడన, మచిలీపట్నంలో వ్యక్తిగతంగా కలుసుకుని, OBCలో చేర్చడం మరియు A.P. (VSKP లేదా BZA)లో శిష్టకరణ భవన్ మంజూరు కోసం మెమోరాండం సమర్పించారు.
* *01.09.2022: ఒక ప్రతినిధి బృందానికి నాయకత్వం వహించి, OBC మోర్చా చీఫ్ డాక్టర్ లక్ష్మణ్, MP, హైదరాబాద్‌లో సమావేశమయ్యారు మరియు OBCలో శిష్టకరణాలను చేర్చడానికి మెమోరాండం సమర్పించారు. న్యూఢిల్లీలో సామాజిక న్యాయ శాఖ మంత్రి డాక్టర్ వీరేంద్ర కుమార్‌కు సిఫార్సు లేఖతో ఆయన వెంటనే స్పందించారు.
* *05.10.2022: శ్రీ ఆర్.కృష్ణయ్య, ఎంపీ (రాజ్యసభ)ని కలిశారు మరియు ఓబీసీలో సిష్టకరణం చేరికకు హామీ ఇవ్వడం ద్వారా సానుకూల స్పందన వచ్చింది.
* *07.11.2022: శ్రీ ఆర్.కె.సిన్హా మాజీ ఎంపీ (రాజ్యసభ) మరియు శ్రీమతి. నీరజా శాస్త్రి, ఎంపీ (బీజేపీ) హైదరాబాద్‌లో ఓబీసీ సమస్యపై చర్చించి వారి మద్దతు పొందారు.
* *13.11.2022- 18.11.2022: హైదరాబాద్‌ను సందర్శించి, దేశవ్యాప్తంగా శిష్టకరణం కమ్యూనిటీ అభివృద్ధి మరియు OBC సాధనకు వ్యూహం గురించి చర్చించిన కొత్తగా ఎన్నికైన AISKA నాయకులను సత్కరించారు.
* *25.11.2022: కాకినాడ, A.Pలో MP శ్రీమతి వంగా గీత మరియు శ్రీ వేణుగోపాల్ బీసీ మంత్రి (AP)ని కలిశారు మరియు శిష్టకరణం OBC కోసం మెమోరాండం సమర్పించారు.
* *22.12.2022: OBC సమస్యపై చర్చించేందుకు న్యూఢిల్లీలో ఛైర్మన్-NCBCని కలిశారు మరియు సానుకూల స్పందన లభించిన మెమోరాండం సమర్పించారు.
* *02.01.2023: హైదరాబాద్‌లో శ్రీ.తల్లోజు ఆచారి (NCBC)ని కలిశారు, OBC సమస్యపై అనుసరించాల్సిన చర్యల గురించి చర్చించారు మరియు ఆయన మద్దతు పొందారు.
* 11.02.2023 & 12.02.2023 హైదరాబాద్‌లోని NIMS-MEలో AISKA ఎగ్జిక్యూటివ్ బాడీ సభ్యుల 2-రోజుల జాతీయ కాన్ఫరెన్స్ విజయవంతంగా నిర్వహించబడింది మరియు రౌండ్ టేబుల్ కాన్ఫరెన్స్‌లో శిష్టకరణ కమ్యూనిటీ యొక్క ప్రెసిడెంట్, చీఫ్ ప్యాట్రన్, జనరల్ సెక్రటరీ అభివృద్ధికి OBC మరియు ఇతర ప్రధాన సమస్యలపై అనేక తీర్మానాలు చేశారు. ముఖ్య అతిథి డా.కె.లక్ష్మణ్ జీ, ఎంపీ (రాజ్యసభ) మరియు ఓబీసీ మోర్చా చీఫ్ ఈ సమావేశాన్ని ఉద్దేశించి ప్రసంగించారు మరియు ప్రభుత్వం నుండి అవసరమైన అన్ని సహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు. మా కమ్యూనిటీకి OBCని పొందడానికి డాక్టర్ వకుళాభరణం కృష్ణమోహన్, ఛైర్మన్-బిసి కమిషన్, తెలంగాణ రాష్ట్రం, శిష్టకరణం కమ్యూనిటీకి ఒబిసి కోసం తెలంగాణ ప్రభుత్వ సిఫార్సుకు హామీ ఇచ్చారు.
* *14.02.2023: హైదరాబాద్‌లోని కర్మన్‌ఘాట్‌లోని శ్రీ చిత్రగుప్త దేవాలయంలో BJP సీనియర్ నాయకుడు మరియు ఎంపీ (రాజ్యసభ) శ్రీ.R.K.సిన్హాతో సమావేశమయ్యారు మరియు OBC సమస్యకు సంబంధించి తదుపరి చర్యలు మరియు మద్దతు గురించి చర్చించారు.
* *మార్చి.2023: APలో చాలా రోజులు ఉండి విజయవాడ, రాజమండ్రి, తదితర ప్రాంతాల్లో పర్యటించి స్థానిక నాయకులను చైతన్యపరిచేందుకు సమావేశాలకు హాజరయ్యారు మరియు వివిధ సామాజిక సమస్యలపై AP రాష్ట్ర శిష్టకరణం అసోసియేషన్‌తో చర్చించారు.
* *ఏప్రిల్.2023: తెలంగాణ సిస్టాకరణ అసోసియేషన్ కమిటీ సమావేశాలలో సంఘం అభివృద్ధి చర్యలపై చర్చలు జరిగాయి మరియు అమలు చేయడానికి ప్రణాళికలను సూచించారు.
* *03.05.2023: హైదరాబాద్‌లోని హోటల్ రాడిసన్-బ్లూలో ఓబీసీ సమస్యపై చర్చించి, మెమోరాండం సమర్పించిన మాజీ ఎంపీ (రాజ్యసభ) శ్రీ ఆర్.కె.సిన్హా, మాజీ కేంద్ర హోంమంత్రి శ్రీ సుభోధ్కాంత్ సహాయ్‌లకు ఒక బృందానికి నాయకత్వం వహించారు.
* *05.05.2023: సంతాప సభలకు హాజరయ్యారు: వైజాగ్‌లో AP BC-కమీషన్ సభ్యుడు శ్రీ పక్కి దివాకర్ వర్ధంతి.
* *10.05.2023: A.P. రాష్ట్రంలోని అన్ని ప్రధాన శిష్టకరణం నాయకులతో పాటు A.P.లోని శ్రీకాకుళం జిల్లా, జలుమూరు గ్రామంలో “ఆత్మీయ సమ్మేళనం” నిర్వహించబడింది మరియు OBCతో సహా సంఘంలోని ప్రధాన సమస్యలపై చర్చించారు.
* *21.05.2023: శిష్టకరణం లెజెండరీ లీడర్ దివంగత శ్రీ.అగూరి జగన్నాధరావు జయంతి వేడుకల్లో పాల్గొన్నారు.
* *07.06.2023: శ్రీకాకుళంలో జరిగిన యువ నాయకుడు శ్రీ సదాశివుని రాజేష్ వర్ధంతికి హాజరయ్యారు.
* *09.06.2023: అఖిల భారతీయ కాయస్థ మహాసభ ఆధ్వర్యంలో కాన్స్టిట్యూషన్ క్లబ్ ఆఫ్ ఇండియా, న్యూఢిల్లీలో మా శిష్టకరణం సివిల్స్ సాధించిన శ్రీమతి అశ్రితా పట్నాయక్‌తో పాటు ఇతర కాయస్థ IAS / IRS సాధించిన (26 మంది సభ్యులు) సత్కరించారు.
* *25.06.2023: తెలంగాణ బీసీ కమిషన్ చైర్మన్‌ను కలిశారు మరియు ఒక మెమోరాండం సమర్పించారు. వెంటనే ప్రభుత్వం. శిష్టకరణములతో సహా కొన్ని కులాలకు OBCని సిఫార్సు చేసింది.
* *జాతీయ స్థాయి పోటీలో అడ్మిషన్లు పొందడంలో విజయం సాధించిన 5 మంది యువకులను (NEETలో 3 మంది మరియు JEE-IITలో 2 మంది) ప్రోత్సహించేందుకు AISKA సన్మానాలను ప్లాన్ చేస్తుంది. అలాగే, సివిల్ సర్వీసెస్ పరీక్షలలో ఇద్దరు యువకులు (1 IAS మరియు 1 IRS) ఎంపికయ్యారు.
* * AISKAకి సోదరి ఆందోళనగా శిష్టకరణం సేవా సమితి (SSS) రెగ్న్‌తో ఏర్పడింది. తెలంగాణ రాష్ట్రంలో నెం.515/2023, Dt.06.06.2023. ఉప-చట్టాలు ఖరారు చేయబడ్డాయి, బ్యాంక్ ఖాతా తెరవబడింది మరియు 2023లో ACBAS5200J పాన్ నంబర్ పొందబడింది.
* *అన్ని రాష్ట్రాల శిష్టకరణం సంఘాలు నమోదు చేసుకోవాలని (ఇప్పటికే పూర్తి చేయకపోతే), ఎన్నికలు నిర్వహించాలని మరియు వార్షిక జనరల్ బాడీ సమావేశాలను నిర్వహించాలని కోరారు, తద్వారా మేము AISKAను జాతీయ సంస్థగా నమోదు చేయడానికి అన్ని చట్టాలకు కట్టుబడి ఉంటాము.
* *29.06.2023: AISKA మ్యారేజ్ బ్యూరో సభ్యుల 1వ వర్చువల్ మీటింగ్ నిర్వహించబడింది, “వివాహ పరిచయ వేదిక” నిర్వహించడంపై విధివిధానాలను చర్చించారు మరియు అఖిల భారత దేశం నుండి కాబోయే వధూవరుల మాస్టర్ డేటా బ్యాంక్‌ను సంకలనం చేసారు.
* * అనేక వివాహాలు, అసోసియేషన్ సమావేశాలు, ఆఫీస్ బేరర్ల ఎన్నికలు, కుటుంబ వేడుకలు, శిష్టకరణం సంఘానికి సంబంధించిన శుభకార్యాలకు హాజరయ్యారు.

*- అనువాదం: రవి కరకవలస*

## సౌభ్రాతృత్వ పుట — ఏ ఐ పి ఎస్ కే ఏ

### వాట్సాప్ లో హంగామా













ఈ మాసంలో అఖిల భారత ప్రవాసాంధ్ర శిష్టకరణ అసోసియేషన్ వేదికల్లో హల్చల్: అఖిల భారత ప్రవాసాంధ్ర శిష్టకరణ అసోసియేషన్ సాహిత్య మరియు వనితా వేదికలు నిత్య నూతన కార్యక్రమాలతో హోటెక్కుతోంది. సభ్యులు అత్యుత్సాహంతో ఈ కార్యక్రమాలలో రోజూ పాల్గొంటున్నారు. ఈ వేదికల సంచాలకులు శ్రీ వాడాడ ఉమామహేశ్వర్ రావు గారు వేదికలను చక్కగా ముందుకు తీసుకువెళుతున్నారు.

ఈ నెలలో జరిగిన కార్యక్రమాలు "దత్తపదులు", "ధర్మ సందేహాలు", "న్యస్తాక్షరి", "చిత్ర కవిత" మొదలైనవి.







**తికమక అక్షరాలకు సరిచేసి అర్ధవంతమైన పదాలు తయారు చేయండి...**

నావీమాలూ
భారతీయశిక్షాస్మ్రతి
నేరవిచారణస్మృతి
రాధిపనిర
రంపుకొమలి
ర్ధువరంస్టూ
రంగంసంసాచదర
నాలుమలికు
పంభాకలామా
షినిధూవి
దితంభంరంఅందిఆకా
తరింపందీగో
మపుపకుంసుకు
వాలుకోరికడల
డుసుతాపవు
కుమగాడుఅయర
కలలిలుళత
యమాక్షంణకరాల్పవ్ర
మోగంరానహ
అణివర్షితమ్ర

*ఎ.ఐ.పి.ఎస్.కె.ఎ. వాట్సాప్ యాక్టివిటీస్‌లో పాల్గొనడానికి ఈ అవకాశాన్ని వినియోగించుకోండి !*

*ప్రియమైన లేఖ పాఠకులారా,*

*పైన ఇచ్చిన సవాళ్లకు మీ స్వంత సమాధానాలు/ప్రతిస్పందనలు ఇవ్వగలరా అని మీకు మీరే పరీక్షించుకోండి !!*

*వచ్చే సెప్టెంబర్ 2023 సంచికలో సమాధానాలు, ఎ.ఐ.పి.ఎస్.కె.ఎ. సభ్యుల ప్రతిస్పందనల కోసం ఎదురుచూడండి !!!*

## శిష్టకరణాల జాతిగీతం గేయరచన పోటీ (ఆగస్ట్ 10 లోగా)

శిష్టకరణాలకు మాత్రమే ఈ పోటీ

తెలుగువీర లేవరా దీక్షబూని సాగరా (అల్లూరి సీతారామరాజు సినిమాలోని పాట) లేదా పాడవోయి భారతీయుడా! ఆడి పాడవోయి విజయగీతికా! (వెలుగు నీడలు సినిమాలోని పాట) తెలుగు జాతి మనది నిండుగ వెలుగు జాతి మనది అనే సినిమా పాట లేదా బుచ్చబ్బాయ్ పనికావాలోయ్ సినిమాపాట లేదా ఇంకేదన్నా మీకు నచ్చిన తెలుగు సినిమా పాట బాణీలో మన శిష్టకరణ జాతి మీద ఒక చక్కని పాట (పల్లవి, మూడు చరణాలుండాలి), ఎప్పుడు శిష్టకరణాల సమావేశం, సభ, వేడుక అయినా పాడుకునేట్టుండాలి. పాట సాహిత్యం బాగుండాలి. ఆ పాటను టైపుచేసి మా వాట్సాప్ నెంబరుకి పంపాలి. దానితో పాటు మీరు ఆ పాటను పాడి ఆడియోగానీ లేదా వీడియోగాని వాట్సాప్ లోపంపాలి. మీ పాట శిష్టకరణ భావితరాలకు స్ఫూర్తినిచ్చేదిగ ఉండాలి.

మీరు స్వంతంగా రాసిన సరికొత్త గేయాన్ని మాకు 10-8-2023 లోగా పంపాలి. మీరు మాకు పంపుతున్నారంటే అది మీ స్వంతమేననీ, ఎక్కడా ప్రచురించబడలేదనిన్నీ, సోషల్ మీడియాలో పోస్టు చేయలేదనీ భావించబడుతుంది అని గమనించండి. పంపవలసిన వాట్సాప్ నెంబరు 9247783307. మాకు గడువులోపల అందిన పాట లేదా గేయాల్లో న్యాయనిర్ణేతలు ఎంపికచేసిన వాటికి నగదు బహుమతి విజేతలకు ఫోన్ పే/ గూగుల్ పే ద్వారా పంపించడం జరుగుతుంది.

ప్రథమ బహుమతి రూ 516/-, ద్వితీయ బహుమతి రూ 416/-. తృతీయ బహుమతి రూ 316/-, చతుర్థ బహుమతి రూ 216/-, పంచమ బహుమతి రూ 116/-, స్పాన్సర్ల చే ఇవ్వడం జరుగుతుంది. అందరూ పాల్గొని విజయవంతం చేయగలరు.

- పోలుమహంతి ఉమామహేశ్వరరావు

సాహితీవేత్త, కవి, రచయిత, ఆంధ్రప్రదేశ్ శిష్టకరణసంఘం, అధ్యక్షులు శ్రీకాకుళం.

తేది: 29-7-2023

ఈ పాట/గేయం/గీతం పోటీకి పంపేవి పెర్సనల్ గా 9247783307 కు మాత్రమే వాట్సాప్ లో పంపాలి. ఫలితాలు తెలిపేవరకు మరే గ్రూపులో గానీ, ఫేస్ బుక్ లోగానీ ప్రచురించడంగానీ చేయకూడదు. గమనించి పోటీలో పాల్గొనగలరు..

- నిర్వాహకులు

# సౌభ్రాతృత్వ పుట – తెలంగాణ

## శ్రీ నారాయణరావు సేవల కు డాక్టరేట్ పురస్కారం

జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో తెలుగు వెలుగులను ప్రసరింపజేస్తున్న తెలుగు వెలుగు సాహిత్య వేదిక,, జాతీయ ప్రధాన కార్యదర్శి,ఎస్ వీ ఫౌండేషన్ చైర్మన్ మోటూరి నారాయణరావు కు నేడు గౌరవ డాక్టరేట్ ప్రధానం జరుగుతుంది.. NATA (NORTH AMERICAN TELUGU ASSOCIATION) అనుబంధ సంస్థగా నడుస్తూ , DSTU (USA) Accredated సంస్థ ద్వారా గుర్తింపు పొందిన HSC యూనివర్సిటీ వారి ఆధ్వర్యంలో నేడు అనగా 29వ తేది శనివారం ఉదయం 11గంటలకు సికింద్రాబాద్ లోని అమ్ శ్రీ టవర్స్ లో గౌరవ డాక్టరేట్ ప్రధానం కార్యక్రమం జరుగనున్నదని తెలుపుటకు సంతోషిస్తున్నాము. ఇది తెలుగు వెలుగు సాహిత్య వేదికకు , గత రెండున్నర దశాబ్దాలుగా నాలోని జర్నలిస్టుకు , 15ఏళ్లుగా నిర్వహిస్తున్న సామాజిక సేవలకు లభించిన అరుదైన గౌరవంగా భావిస్తూ..ని శ్రీ మోటూరి నారాయణ రావు అన్నారు.

వారికి “లేఖ"అభినందనలు.



## ఉత్తమ కాంక్రీటు సరఫరాకు శ్రీ చక్రపాణికి ఎమ్మెల్యే సన్మానం

శిష్టకరణం వ్యాపారవేత్త మరియు కాంట్రాక్టర్, EC సభ్యుడు, తెలంగాణ రాష్ట్ర శిష్టకరణం అసోసియేషన్ (TSSKA), (గతంలో ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర శిష్టకరణం అసోసియేషన్-రెజి. నెం. 88/1965 అని పిలిచేవారు), హైదరాబాద్, శ్రీ డొంకాడ చక్రపాణి తన ఉత్తమ పనితీరుకు గానూ, 23-7-2023న హైదరాబాద్‌లోని హోటల్ దస్పల్లాలో జరిగిన బిల్డర్స్ మీట్‌లో, గౌరవ ఎమ్మెల్యే, BRS, మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కుత్బుల్లాపూర్ నియోజకవర్గం కె. పాండు వివేకానంద్ గౌడ్ చేతుల మీదుగా సత్కరించారు.

లేఖ నుండి శ్రీ చక్రపాణికి అభినందనలు



# సౌభ్రాతృత్వ పుట —ఆంధ్ర ప్రదేశ్



## ఘనంగా అనకాపల్లి శిష్టకరణ సమితి 53 వ వార్షికోత్సవం

అనకాపల్లి పట్టణంలో శిష్ట కర్ణ సమితి 53వ వార్షికోత్సవ వేడుకలు అధ్యక్షులు శేఖర్ మంత్రి వివిఎన్ పట్నాయక్, కార్యదర్శి జేవీ గోపీనాథ్ రావు పట్నాయక్ ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి.

1970 సంవత్సరంలో ప్రారంభించి నేటికీ 53 వసంతాలు పూర్తిచేసుకుని 54వ సంవత్సరంలోకి అడుగుపెడుతూ ఈ సమితిని దినదినాభివృద్ధి చేస్తూ ఎంతోమంది అధ్యక్షులు, కార్యదర్శులుగా పని చేస్తూ నేటికీ అనకాపల్లి శిష్ట కరణం సమితి యొక్క బ్యాంక్ బ్యాలెన్స్ రూ345000/- రూపాయలను నిల్వ ఉంచి ఎన్నో ఎన్నెన్నో మంచి మంచి కార్యక్రమాలు చేస్తూ విద్యారంగం వైద్య సహాయం పేదలకు వస్త్ర దానం సహాయం వివిధ రకాలుగా డొనేషన్స్ ద్వారా పై కార్యక్రమాలను చేస్తూ అనవసరమైన ఖర్చులకు పోకుండా మంచి క్రమశిక్షణ చర్యలతో ప్రతి సంవత్సరము వనభోజనాలు జనరల్ బాడీ సమావేశాలు ఈసీ మెంబర్స్ సమావేశాలు ఏర్పాటు చేసుకుంటూ వాటి కయ్యే ఖర్చులను పొదుపుగా చేసుకుంటూ దినదినాభివృద్ధి చెందుతూ ఈ స్థాయికి తీసుకువచ్చి గతంలో పనిచేసిన అధ్యక్ష కార్యదర్శులు ఇతర ఈసీ మెంబర్లకు లేఖ అభినందనలు.

ముఖ్యఅతిథిగా విచ్చేసిన శిష్టకరణ సాధికార సమితి రాష్ట్ర కన్వీనర్ శ్రీ అక్కు మహంతి రాజా మాట్లాడుతూ, మన జాతి BC హోదా పొందేందుకు కృషి చేసిన వారందరినీ స్మరించుకుందామని, OBC సాధనలో అన్ని సంఘాల వారు, రాజకీయాలకు అతీతంగా కృషి చేస్తున్నారని, ఈ అంశం కేంద్ర ప్రభుత్వ పరిధిలో ఉన్నది అని, పార్లమెంటు ఎన్నికల సమీపంలో OBC list లో ప్రకటించవచ్చని ఆశాభావం వ్యక్తం చేశారు.

అలాగే గత ప్రభుత్వం ఆధ్వర్యంలో పెడనలో అప్పటి ఎమ్మెల్యే శ్రీ కాగిత వెంకట్రావు కృషివలన మన కులస్తులకు ప్రత్యేక రుద్రభూమి కేటాయించారని, కమ్యూనిటీ హాల్ నిర్మాణం కూడా జరిగిందని, ప్రస్తుత ప్రభుత్వానికి కూడా మన కులానికి ప్రత్యేక కమ్యూనిటీ హాల్ కు భూమిని ఇప్పించేందుకు అభ్యర్థిస్తున్నామని చెప్పారు. శ్రీకాళహస్తిలో అన్ని కులాలకు ప్రత్యేక వసతి గృహాలు ఉన్నాయని, మన శిష్టకరణం కులానికి కూడా ప్రభుత్వం స్థలాన్ని కేటాయిస్తే, నిర్మించేందుకు దాతలు ముందుకు వస్తున్నారని చెప్పారు.

అనకాపల్లి జిల్లా నలుమూలల నుండి మన జాతికి చెందిన ప్రముఖులు హాజరయ్యారు. అనకాపల్లి మరియు కసింకోటలలో ఉన్న శిష్టకరణ కుటుంబ సభ్యులందరూ సకుటుంబ సపరివార సమేతంగా హాజరయ్యి కార్యక్రమం విజయవంతం చేశారు. సమావేశం అనంతరం చక్కని విందు, ఆ తర్వాత నూతన కార్యవర్గ ఎన్నిక జరుపబడింది. శిష్టకరణ కుటుంబ సభ్యులందరూ ఏకగ్రీవంగా తీర్మానించి శ్రీ సురేంద్రనాథ్ బెనర్జీ గారిని నూతన అధ్యక్షులుగా, శ్రీమతి రమాదేవి గారిని నూతన కార్యదర్శిగా మరి ఇతర సభ్యులతో నూతన కార్యవర్గం ఏర్పాటు జరిగింది. ప్రముఖులను, కుల పెద్దలను సన్మానించడం జరిగింది.







## శ్రీ రామ్మోహన్ నాయుడు కు కృతజ్ఞతా పూర్వక సన్మానం

30-7-2023 నాడు శ్రీకాకుళం విచ్చేసిన గౌరవ పార్లమెంటు సభ్యులు శ్రీ కింజరాపు రామ్మోహన్ నాయుడు గారిని కలిసి శిష్టకరణాల ఓబిసి సాధన లో విశేషంగా కృషి చేస్తున్నందుకు కృతజ్ఞతా పూర్వకంగా సత్కరించి ధన్యవాదాలు తెలియజేసుకుంటున్న మన శ్రీ కాకుళం జిల్లా శిష్ట కరణసంఘం అధ్యక్షులు శ్రీ డబ్బీరు శ్రీనివాస్ (శ్రీ దేవిగ్యాస్ వాసు ) గారు, శ్రీ బలివాడ మల్లేశ్వరరావుగారు, శ్రీ ఆర్ వి యన్ శర్మగారు మరియు ఇతర శిష్టకరణసంఘ పెద్దలు.





## శ్రీ జి వి ఎల్ కు ఘనంగా స్వాగతం





తే 29-07-2023 శనివారం ఉదయం 8-00 గంటలకు ఢిల్లీ నుండి వచ్చిన గౌరవనీయులు పెద్దలు, రాజ్యసభ సభ్యులు, దక్షిణాది రాష్ట్రాల బి.జె.పి. పార్టీ ఇంచార్జ్, సీనియర్ నాయకులు శ్రీ జి. వి. యల్. నరసింహారావు కి విశాఖపట్నం ఎయిర్ పోర్ట్ లో ఘనంగా స్వాగతం పలికి, సత్కరించిన శిష్టకరణ కులం, సొండి కులానికి చెందిన నాయకులు. శిష్టకరణ కులం నుండి శ్రీ కె వెంకటేశ్వర బెనర్జీ, శ్రీ ఆరికతోట చంద్రమౌళి, శ్రీ జయితి ఉమామహేశ్వరరావు, శ్రీ శేఖరమంత్రి శ్రీనివాస్ రావు, శ్రీ వంతరాం చంద్రమౌళి, శ్రీ బగ్గాం శ్రీనివాసరావు, శ్రీ డొంకాడ అనిల్ కుమార్, జయితి గోపీ, మహిళా ఉపాధ్యక్షురాలు శ్రీమతి యం. లక్ష్మి, శ్రీ వప్పంగి నాగేంద్ర, శ్రీ సిద్ధేశ్వర రావు, సురేష్, తదితర బంధువులు పాల్గొని తమ సంఘీభావం తెలిపారు.

## శ్రీమతి పురందేశ్వరి కు వినతిపత్రం





2023-7-29 నాడు విశాఖపట్నం విచ్చేసిన బిజేపి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షురాలు శ్రీమతి దగ్గుపాటి పురందేశ్వరి గారిని గాజువాక లో మర్యాదపూర్వకంగా కలిసిన సందర్భంగా గాజువాక శిష్ట కరణ సంఘం అధ్యక్షులు శ్రీ బలివాడ సత్యారావు గారు, సంఘం ఇతర పెద్దలు డా.డబ్బీరు శ్రీకాంత్ గారు, శ్రీ వెంకటేశ్వరరావు గారు, శ్రీ పొట్నూరు ఫణీంద్ర గారు, బీజేపీ రాష్ట్ర మహిళా కార్యదర్శి శ్రీమతి గొడబ ప్రేమకుమారి గారు తదితరులు శిష్ట కరణాలని కేంద్ర ఓబిసి జాబితాలో చేర్చే విధంగా సహకరించాలని కోరుతూ వినతిపత్రాన్ని అందించడం జరిగింది.

# సౌభ్రాతృత్వ పుట —ఆంధ్ర ప్రదేశ్

## కళింగ వైశ్య కన్వీనర్ తో భేటీ

శిష్టకరణం, కళింగ వైశ్య, సొండి మొదలైన కులాలను ఓబీసీ లో చేర్చడం కోసం ఢిల్లీ వెళ్లనున్న కళింగ వైశ్య బీసీ సాధికారిక కమిటీ కన్వీనర్ శ్రీ బోయిన గోవిందరాజులు ని కోటబొమ్మాళి లో శిష్టకరణం బీసీ సాధికారత విశాఖ జిల్లా కన్వీనర్ శ్రీ బలివాడ సత్యరావు కలిశారు. ఈ సందర్భంగా కోటబొమ్మాళి ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ డబ్బీరు గోవిందరావు ని సత్కరించారు.



## జానకమ్మలు మెమోరియల్ ఓపెన్ చెస్ టోర్నమెంట్




ఆగష్టు 5, 6 తేదీలలోశ్రీ చెస్ అకాడమి, ఆఫిలియేటెడ్ ఆల్ విశాఖ చెస్ అకాడమీ అసోసియేషన్, నాలుగవ ఏడాది జరుపుతున్న జానకమ్మలు మెమోరియల్ ఓపెన్ చెస్ టోర్నమెంట్ 2023 నిర్వహిస్తున్నారు. మొత్తం ప్రైజ్ మనీ రూ. 30,100/-. న్యూ జిమ్నాసియం ఆంధ్ర యూనివర్సిటీ, విశాఖపట్నంలో జరిగే ఈ టోర్నమెంట్ లో, ప్రవేశ రుసుము రూ.300/- తో, అన్ని వయసుల వారు ప్లగిన్ అవకాశం ఇస్తున్నారు. ఉదయం 9:00 గంటలకు ప్రారంభమై, సాయంత్రం 5 గంటల వరకు కొనసాగుతుంది. వివరాలకు శ్రీ వప్పంగి శ్రీకాంత్ 9989971232 ను సంప్రదించవచ్చు.

కీ శే వప్పంగి జానకమ్మలు జ్ఞాపకార్థం వారి కుమారుడు, శ్రీ వప్పంగి శ్రీకాంత్ఱ తి ఏడాది ఈ చెస్ టోర్నమెంట్ నిర్వహిస్తున్నారు. కీ శే జానకమ్మలు విశాఖ శిష్టకరణ సేవా సంఘం కంచరపాలెం మహిళా నాయకులు శ్రీమతి వప్పంగి రమామణి శ్రీధర్ అత్తగారు.

## రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు పూర్తి సహకారంతో క్షేత్రస్థాయిలో శిష్టకరణాల OBC సాధన –చైర్పర్సన్ అనూషా పట్నాయక్

శిష్టకరణాలను ఓబీసీలో చేర్చేందుకు వీలుగా రాష్ట్ర ప్రభుత్వం పూర్తి సహకారం అందించిదని, ఓబీసీ సాధించే కీలక దశలో, ఇక పై కూడా తప్పక అందిస్తుందనే ఆశాభావాన్ని ఏపీ శిష్టకరణ వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్పర్సన్ కె.అనుషా పట్నాయక్ వ్యక్తం చేశారు. ఓబీసీ జాబితా లో చేర్చేందుకు వీలుగా 36కులాల తో కూడిన లేఖ ను రాష్ట్ర బీసీ కమిషన్ కేంద్రానికి అందజేయడాన్ని తెలియజేసారు. ఈ లేఖలో శిష్టకరణ కులం ఉండటాన్ని అనూష పట్నాయక్ గుర్తు చేశారు. శిష్టకరణ కులాన్ని ఓబీసీ జాబితా లో చేర్చేందుకు వీలుగా శిష్టకరణ కార్పొరేషన్ తరపున చేసిన కృషి ని వివరించారు.

ఆగస్ట్ మొదటి వారంల వెనుక బడిన కులాల జాతీయ కమిషన్ (ఎన్సీబీసీ) ప్రజాభిప్రాయసేకరణ కు విజయవాడ వస్తున్న నేపథ్యంలో శిష్టకరణ కులాన్ని ఓబీసీ లో చేర్చాలని విన్నవించనున్నట్లు తెలిపారు. తదుపరి కార్పొరేషన్ చైర్ పర్సన్, డైరెక్టర్లు జాతీయ రాష్ట్ర శిష్టకరణ నాయకులతో కలిసి ఢిల్లీ వెళ్లే కార్యక్రమాన్ని రూపకల్పన చేసే ఆలోచనలో ఉన్నట్లు చైర్పర్సన్ కె.అనుషా పట్నాయక్ వ్యక్తం చేశారు.

ఈ సమావేశం లో కార్పొరేషన్ డైరెక్టర్లు శ్రీమతి పోతుమహంతి నాగమణి, శ్రీమతి ఊటపల్లి రాధ, నాయకులు శ్రీయుతులు శ్రీ జయితి శశిధర్, బగ్గం శ్రీనివాసరావు, డొంకాడ అనిల్ కుమార్, ఊటపల్లి గోవింద్, ఎం. లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.





## ఓబీసీ కమిటీ సభ్యుడు శ్రీ బెల్లాన కు వినతిపత్రం

ఓబీసీ సాధనకు తమ వంతు కృషి చేయాలని పార్లమెంటు సభ్యుడు, ఓబీసీ కమిటీ సభ్యుడు శ్రీ బెల్లాన చంద్రశేఖర్కు జిల్లా శిష్టకరణ సంఘం నాయకులు ఆయన నివాసంలో వినతిపత్రం అందజేశారు. శిష్టకరణాలను ఓబీసీ జాబితాలో చేర్చే విధంగా కేంద్ర ప్రభుత్వంలో ఓబి సీ వచ్చే విధ్యకృషిచేయాలని, పార్లమెంట్ శీతాకాల సమావేశంలో ప్రస్తావించాలని విజయనగరం జిల్లా శిష్ట కరణ సంఘ గౌరవ అధ్యక్షుడు శ్రీ రేగులవలస ఆనంద పట్నాయక్, కోశాధికారి శ్రీ వాండ్రంగి వెంకటేష్, ఉపాధ్యక్షుడుశ్రీ యల్. ప్రభాత్ కుమార్, మండల శిష్ట కరణ సంఘ అధ్యక్షుడు రఘుపాత్రునిశివ, ఉపాధ్యక్షుడు శ్రీ రఘుపాత్రుని శ్రీను, కోశాధికారి శ్రీ కుప్పిలి శ్రీను, సంఘం ముఖ్య సలహాదారులు శ్రీ సి. హెచ్. కేశవరావు ఎంపీని కోరారు. ఈ సందర్భంగా ఎంపీ. చంద్రశేఖర్ మాట్లాడుతూ పార్లమెంట్లో ఈ విషయాన్ని ప్రస్తావిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో శిష్ట కరణ సంఘం జాయింట్ సెక్రెటరీ శ్రీ ఉరిటి రమణ, గరివిడి సంఘ నాయకులు శ్రీ ప్రతాపరావు కృష్ణ, శ్రీ ఎం. సత్యనారాయణ, శ్రీ డొంకాడ రామచంద్రరావు తదితరులు పాల్గొన్నారు.



# సౌభ్రాతృత్వ పుట —ఆంధ్ర ప్రదేశ్

## శ్రీ జి వి ఎల్ తో కృతజ్ఞతా పూర్వక సమావేశం

2023-7-30నాడు ఢిల్లీ పార్లమెంటు సమావేశాలు చూసుకుని విశాఖపట్నం విచ్చేసిన గౌరవ రాజ్యసభసభ్యులు శ్రీ జి వి యల్ నరసింహారావు కి స్వాగతం తెలపడానికి, రాజ్యసభలో మన శిష్టకరణాల ఓబిసిగురించి కొశ్చన్ అవర్ లో అడిగినందుకు, దరిమిలా మనవారిద్వారా రాష్ట్రప్రభుత్వం సిఫార్సులతో లేఖను తెప్పించి, సంబంధిత యన్ సి బి సి కి అందించడంలో మార్గదర్శనం చేసినందుకు, కృతజ్ఞత తెలుపుటకు నిర్ణయించి శ్రీమతి కూరాడపావని అపాయింట్ మెంటు ఫిక్స్ చేసినతరవాత శ్రీ పోలుమహంతి ఉమామహేశ్వరరావు, శ్రీమతి కూరాడపావని, శ్రీ ప్రభాకరదాసు, కార్యదర్శి శ్రీ బలివాడ హరిబాబు, శ్రీ సన్మూర్తి, శ్రీ తుంబలి ప్రసాదరావు, శ్రీ పి యన్ మూర్తి పట్నాయక్ , శ్రీ శాలివాహన, శ్రీ దశమంతరావు కృష్ణ, శ్రీ సాలూరు మోహనరావు, శ్రీ సదాశివుని లక్ష్మణరావు, శ్రీ డబ్బీరు శ్రీకాంత్, శ్రీ జి వి శ్రీనివాసరావు, శ్రీ కోటిపాం రమాశంకర్ , శ్రీ గోపీనాథ్ పట్నాయక్, శ్రీ కిషోర్ బాబు, శ్రీమతి జి ప్రేమాపట్నాయక్, శ్రీ ఉర్లాం కృష్ణారావు, శ్రీ వి శ్రీనివాస్ పాత్రో, శ్రీ వై యస్ సి పాత్రుడు, శ్రీ ఉర్లాం సి యమ్ పట్నాయక్ తదితరులు కలిసి శ్రీ జి వి యల్ ని సన్మానించి కృతజ్ఞతలు తెలియజేశారు. సమావేశమనంతరం శ్రీ జి వి యల్ తో కలిసి కూచుని అందరూ అప్పుడే ప్రసారమవుతున్న గౌరవ ప్రధాని మోడీ గారి మన్ కీ బాత్ కార్యక్రమం తెలుగు అనువాదం వీక్షించారు.



## మెగా వివాహపరిచయ వేదిక విజయవంతం

తేది 16-07-2023 నాడు విజయనగరం జిల్లా శిష్ట కరణ సంఘం ఆధ్వర్యంలో ఆలిండియా శిష్ట కరణ సంఘం మరియు కంచరపాలెం శిష్ట కరణ సంఘం (విశాఖపట్నం) శ్రీ బలివాడ హరిబాబు సంయుక్తంగా జిల్లాలో మన కమ్యూనిటీ వధూవరుల పరిచయ వేదికను నిర్వహించారు. విజయనగరం జిల్లా గౌరవ అధ్యక్షులు శ్రీ ఆనంద పట్నాయక్, అధ్యక్షులు శ్రీ ఏం.పి. గౌరీశ్వరరావు, ప్రధాన కార్యదర్శి శ్రీరేగ సురేష్ కోశాధికారి వాండ్రంకి వెంకటేష్ మరియు సభ్యుల సహకారంతో ఘనంగా జరిగింది.

సుమారు 700 మంది రాష్ట్ర నలుమూలల నుండి మరియు ఇతర రాష్ట్రల నుండి శిష్టకరణ బందు మిత్రులు, సంఘసభ్యులు, కార్యవర్గ సభ్యులు అందరూ భాగస్వామ్యులు అయ్యి కార్యక్రమాన్ని విజయవంతం చేశారు .

ఈ సందర్భంగా అబ్బాయి/అమ్మాయి తల్లితండ్రులు పాల్గొని వివరాలను అందచేశారు. అబ్బాయి/ అమ్మాయి లు గల వివరాలతో కూడిన పుస్తకంను రాష్ట్ర శిష్ట కరణ సంఘం అధ్యక్షుడు శ్రీ పోలుమహంతి ఉమా మహేశ్వర రావు విడుదల చేసారు. వివాహం చేయాలి అనుకునే వారికీ వధు.వరుల పరిచయ బుక్ మీకు ఉచితంగా అందించారు.

ఈ కార్యక్రమంలో సర్వ శ్రీ త్రినాధ ప్రసాద్, సదాశివుని కృష్ణ, గోడబ ప్రభాకర్, యమ్. పి. తిరుపతి రావు, ఆల్ ఇండియా శిష్ట కరణ సంఘం మారేజ్ బ్యూరో ఛైర్మన్ హరిబాబు, కూరాడ పావని, విజయనగరం జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ బగ్గాం సుధాకర్ పట్నాయక్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పట్నాయకుని శంకర్రావు, జిల్లా




సంఘ ఉపాధ్యక్షులు ఎల్. ప్రభాత్ కుమార్, ఏ.టి వరప్రసాద్, కె.వరమేశ్వర రావు, బగ్గాం రామ జోగారావు, ఆర్గనైజర్ సెక్రెటరీ కోరాడ సంగీత, విజయనగరం శిష్టకరణం సంఘం పట్టణ శాఖ అధ్యక్షులు- కె .ఎం సంజీవరావు, ప్రధాన కార్యదర్శి త్యాడ ప్రసాద్, కోశాధికారి బలివాడ రమణారావు, కార్యవర్గ సభ్యులు కె.వి రమణమూర్తి, శోభ, రవికుమార్, బగ్గాం శివాజీ, కంచర పాలెం శిష్ట కరణ సంఘం సభ్యులు పాల్గొన్నారు.

హాజరయిన అతిథులందరికీ ఆత్మీయసత్కారంచేసిన విజయనగరం జిల్లా శిష్టకరణసంఘం వారికి "లేఖ" అభినందనలు.

## శ్రీ జివియల్ కు కళాశాల అలుమ్ని పుస్తకాలు అందచేత

గౌరవ రాజ్యసభ సభ్యులు శ్రీ జివియల్ నరసింహారావు ని విశాఖపట్నంలో వారి నివాసంలో కలిసి బాపట్ల వ్యవసాయ కళాశాల పూర్వవిద్యార్థులు పర్యవేక్షణలో డా. ఐ వి సుబ్బారావు స్మారక కమిటీవారు ప్రచురించిన కొత్తపుస్తకాలు, 1945 నుండి 2020 బ్యాచ్ లవారీగా సంక్షిప్త జ్ఞాపకాలు నిక్షిప్తపరిచిన "ఒకనేల అనేక ఆకాశాలు" అనే పుస్తకాన్ని, జీవితంలో ఉన్నత స్థాయిలను అందుకున్న పూర్వ విద్యార్థుల జీవన చిత్రాలు పొందుపరిచిన మూడు పుస్తకాలు "వెలుతురుతోవలు, వెలుగుపూలు" మరియు "వెలుగుదివ్వెలు" పుస్తకాలను కళాశాల 1979 బ్యాచ్ విద్యార్థి, రిటైర్డు ఇండియన్ బ్యాంకు ఛీఫ్ మేనేజరు శ్రీ సదాశివుని లక్ష్మణరావు అందించారు.







వెలుగుపూలు పుస్తకంలో 1981 బ్యాచ్ పూర్వవిద్యార్థి శ్రీ జివియల్ నరసింహారావు గురించి తెలపడంజరిగింది.

# సౌభ్రాతృత్వ పుట —ఆంధ్ర ప్రదేశ్

## రాజకీయాల్లో శిష్టకరణాలు – జులై 2023

1) విశాఖపట్నం బిజేపీ పార్టీ ఆఫీసులో బి జె పి పార్టీ విశాఖపట్నం పార్లమెంటరీజిల్లా అధ్యక్షులు శ్రీ మేడపాటి రవీంద్రగారి సౌజన్యంతో ఏర్పాటుచేయబడిన వాటర్ కూలర్ ను బిజెపి సీనియర్ మహిళానాయకురాలు శ్రీమతి కూరాడపావని గారి చేతులమీదుగా ప్రారంభించారు.

2) ఆంధ్రదేశ్ రాష్ట్ర తెలుగుదేశం శిష్ఠకరణ సాధికార సమితి కన్వీనర్ అక్కుమహాంతి రాజా సారధ్యంలో.... శిష్ఠ కరణ సాధికార సమితి తరపున భవిష్యత్ గ్యారంటీ - చంద్రన్న మీరే మా గౌరవం మరియు టీడీపీ మ్యానిఫెస్టో లో శిష్ఠ కరణ ప్రధాన డిమాండ్స్ కి సంబంధించిన కరపత్రాలు రాష్ట్ర తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గౌ..శ్రీ కింజరాపు అచ్చెన్నాయుడు గారికి చూపి వారి ఆమోదం తీసుకోవడం తదనంతరం వారి ద్వారా కరపత్రాలు పంపిణీ చేయడం జరిగింది . ప్రత్యేక అతిథిగా కృష్ణా జిల్లా తెలుగుదేశం అధ్యక్షులు,బందరు మాజీ ఎంపీ గౌ.. కొనకళ్ళ నారాయణ రావు గారు మరియు ఉమ్మడి కృష్ణా జిల్లా శిష్ఠకరణ అధ్యక్షులు లయన్ గౌ..శ్రీ గుమ్మా శంకర్ గారు మరియు పార్టీ నాయకులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం

3) అమదాలవలస పార్లమెంట్ నియోజకవర్గం బిసి సాధికరుత శిష్టకరణం పార్లమెంట్ కమిటి, అద్యక్షులుగా సదాశివుని వెంకటేశ్వరరావు, 14 కమిటి సభ్యులు గా నియమించబడినదని అని పార్లమెంట్ పార్టీ ఆద్యక్షులు కూన రవికుమార్ ఒక ప్రకటనలో తెలియజేశారు.

4) వైఎస్ఆర్ జన్మదిన కార్యక్రమాల్లో శ్రీ కల్లేపల్లి శంకర్ రావు,, భీమిలీ నియోజకవర్గ వైఎస్ఆర్సీపీ సోషల్ మీడియా కో కన్వీనర్, 7 వా సచివాలయం కన్వీనర్, భీమిలీ నియోజకవర్గం.

5) మీరే మా గౌరవం కరపత్రాలు ఇంటింటి కి పంచుతూ తెలుగుదేశం శిస్టకరణ సాధికార సమితి కన్వీనర్, గాజువాక సభ్యులు శ్రీ ప్రతప్రరావు శ్రీనివాస రావు. తెలుగుదేశం పార్టీ ద్వారా రాజకీయంగా వివిధ పదవులను చేపడుతున్న శిష్టకరణ శ్రీకాకుళం నాయకులకు శుభాకాంక్షలు.

6) భారతీయ జనతా పార్టీ జిల్లా కిసాన్ మోర్చా కార్యవర్గ సమావేశం :- 17/07/2023 సోమవారం ఉదయం 10 గంటలకు విశాఖ జిల్లా బిజేపి అధ్యక్షులు మేడ పాటి రవీందర్ రెడ్డి ఆదేశాల మేరకు విశాఖ జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షులు పి.వి.వి.ప్రసాదరావు పట్నాయక్,విశాఖ జిల్లా బిజేపి పార్టీ కార్యాలయం నందు సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. కార్యక్రమంలో భాగంగా కిసాన్ మోర్చ జిల్లా కార్యవర్గం ముఖ్య అతిథులు చేతుల మీదగా విశాఖ జిల్లా కిసాన్ మోర్చ అధ్యక్షులు పి.వి.వి. ప్రసాదరావు పట్నాయక్,సేవలను గుర్తించి, వారిని ఘనంగా సత్కరించారు.

7) ఒంగోలులో జరిగిన లోకేష్ యువ గళం పాదయాత్రలో భాగంగా జయహో బీసీ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ మంత్రివర్యులు కొల్లు రవీంద్ర గారు ఎమ్మెల్సీ దువ్వూరు రామారావు గారు రాష్ట్ర శిష్ట కరణ సాధికార సమితి కన్వీనర్ అక్క మహంతి రాజా.

8) విశాఖపట్నంలో జరిగిన భారతీయజనతాపార్టీ ఉత్తరాంధ్ర జోనల్ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరయిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బిజేపి అధ్యక్షురాలు శ్రీమతి దగ్గుబాటి పురందేశ్వరి గారిని వేదికవద్ద దుశ్శాలువను కప్పి ఘనంగా సత్కరించిన మన శిష్టకరణం మహిళారాజకీయవేత్త, బీజేపీ సీనీయర్ నాయకురాలు శ్రీమతి కూరాడపావనిగారు సమావేశమందిరంలో ముందువరసలో ఆసీనులైన పురందేశ్వరిగారు పక్కనే కూచుని ఉన్న స్థానిక నాయకురాలు పావనిగారినడిగి స్థితిగతులు తెలుసుకున్నారు.

9) ఆదివారం సెలవు దినాల్లో కూడా లెక్కచేయకుండా 34బూత్ ఇన్చార్జ్ రఘు పాత్రుని సుదర్శన్ రావు ఓట్లు వెరిఫికేషన్ చేయడం జరుగుతుంది.

*సేకరణ -జె.వి.చంద్రబాబు*



## టీడీపీ మ్యానిఫెస్టో లో శిష్ఠకరణ ప్రధాన డిమాండ్స్ కరపత్రాల పంపిణి

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర తెలుగుదేశం శిష్ఠకరణ సాధికార సమితి కన్వీనర్ శ్రీ అక్కుమహాంతి రాజా సారథ్యంలో మరియు విశాఖ జిల్లా శిష్ఠకరణ సాధికార కన్వీనర్ శ్రీ బలివాడ సత్యారావు ఆధ్వర్యంలో, శిష్ఠకరణ సాధికార సమితి తరపున భవిష్యత్ గ్యారంటీ చంద్రన్న మీరే మా గౌరవం మరియు టీడీపీ మ్యానిఫెస్టో లో శిష్ఠ కరణ ప్రధాన డిమాండ్స్ కి సంబంధించిన కరపత్రాలు ప్రారంభించడం జరిగింది.

ఈ శుభ తరుణంలో 2024 లో జరుగు ఎన్నికల్లో ప్రతి ఒక్క శిష్ఠ కరణ బంధువు గెలుపు కొరకు కృషి చెయ్యాలని తెలుగుదేశం పార్టీనీ మరలా అధికారంలోకి తీసుకువచ్చి మన ప్రధాన డిమాండ్స్ నీ పరిష్కరించుకోవాలని శ్రీ రాజా పిలుపు మేరకు, ముఖ్య అతిథిగా విశాఖ పార్లమెంట్ అధ్యక్షులు, గాజువాక నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు, శ్రీ పల్లా శ్రీనివాసరావు, మాజీ మంత్రివర్యులు, ప్రస్తుత శాసనసభ్యులు శ్రీ గంటా శ్రీనివాసరావు, మాజీ మంత్రివర్యులు శ్రీ బండారు సత్యనారాయణ, మాజీ శాసనసభ్యులు, సౌత్ నియోజకవర్గ ఇంచార్జి శ్రీ గండి బాబ్జి గార్లు హాజరైనారు.

ఈ కార్యక్రమం లో గాజువాక నియోజకవర్గ శిష్టకరణ తెలుగుదేశ బి. సి. సాధికారిక సమితి కన్వీనర్ శ్రీ ప్రతాపరావు శ్రీనివాసరావు, సర్వ శ్రీ బాసంగి తిరుపతి రావు, నాగుమహంతి వెంకటేశ్వరరావు, ముంగంటి సుబ్రహ్మణ్యప్రసాద రావు, పొట్నూరు ఫణీంద్ర, శివ్వం రమేష్, సాలూరు మోహనరావు, తిలక్ పట్నాయక్, బాసూరు శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.



## మంత్రి ధర్మాన ని కలిసిన జిల్లా శిష్టకరణ నాయకులు



శ్రీకాకుళం జిల్లా శిష్ట్రరణ సంఘ అధ్యక్షులు శ్రీ డబ్బీరు శ్రీనివాసరావు (వాసు), ప్రధాన కార్యదర్శి శ్రీ సదాశివుని కృష్ణ, ట్రెజరర్ శ్రీ ఉరిటి కిరణ్‌బాబు, రెవెన్యూమంత్రి శ్రీ ధర్మాన ప్రసాదరావును సోమవారం ఆయన :కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ మంచి టీం ఏర్పడిందని, కలిసికట్టుగా పని చేయాలని సూచించారు. కార్యక్రమంలో జిల్లా అసోసియేట్ అధ్యక్షులు శ్రీ జి.వినోద్, నాయకులు సర్వ శ్రీ బలివాడ మల్లేశ్వరరావు, ఆర్‌విఎన్ శర్మ, జి.మురళీకృష్ణ, కె.వెంకటేశ్వరరావు, భాను వెంకట్రావు, :రాజేశ్వరరావు, ఎమ్‌విజె మోహనరావు, ఆర్.వైకుంఠరావు తదితరులు పాల్గొన్నారు.

# సౌభ్రాతృత్వ పుట —ఆంధ్ర ప్రదేశ్



## నాటక రంగం సజీవం – అల్లెన రమణ మూర్తి


నాటక రంగం సజీవం

మొక్కలతో పర్యావరణ రక్షణ

BKPATNAIK AJNEWS

సినిమా, బుల్లి తెర, యూట్యూబ్‌ల వంటి ఎన్ని ఈ మాధ్యమాలు వచ్చినా ఎప్పటికీ వన్నె తగ్గనిది నాటక రంగమే అని ప్రముఖ రంగస్థల, వెండితెర, బుల్లితెర నటుడు శ్రీ అల్లెన రమణమూర్తి అన్నారు. 'స్పందన' కార్యాలయంలో సంస్థ అధ్యక్షుడు జి. గౌరీప్రసాద్ అధ్యక్షతన జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా మాట్లాడుతూ నాటక రంగం సజీవమైనదని అన్నారు. నాటకం ద్వారా విషయం ప్రేక్షలకు తొందరగా చేరుతుందని అన్నారు. మళ్లీ ప్రేక్షకులు నాటకాలను ఆదరిస్తున్నారని చెప్పారు. అనంతరం రమణమూర్తిని నిర్వాహకులు సత్కరించి జ్ఞాపికను అందజేశారు. ఈ కార్యక్రమంలో సంస్థ కార్యదర్శి వతివాడ తులసీదాస్, సాంస్కృతిక కార్యదర్శి కె.కె.ఎం. వట్నాయక్, బాలకృష్ణ పట్నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## రాజ్యసభ సభ్యులు శ్రీ జివియల్ గారిని కలిసిన శిష్టకరణ ప్రతినిధులు

గౌరవ రాజ్యసభ సభ్యులు శ్రీ జి వి యల్ నరసింహారావు కలిసి వినతిపత్రం అందించిన శిష్టకరణప్రతినిధులు. ఈ ప్రతినిధుల బృందంలో పాల్గొన్నవారు ఆంధ్రప్రదేశ్ శిష్టకరణ సంఘం అధ్యక్షులు శ్రీ పోలుమహంతి ఉమామహేశ్వరరావు, విశాఖపట్నం జిల్లా శిష్టకరణ సంఘం అధ్యక్షులు శ్రీ గొడబ ప్రభాకరదాసు, ఆర్గనైజింగు సెక్రటరీ డి కృష్ణ, ప్రముఖ శిష్టకరణనాయకులు శ్రీ తుంబలిప్రసాదరావు, శ్రీ సాలూరు మోహనరావు, శ్రీ శాలివాహన, శ్రీమతి కూరాడపావని, శ్రీ కే వి రమణ, శ్రీ పి వి వి ప్రసాదరావు, శ్రీ సన్మూర్తి పాత్రికేయులు శ్రీ యు వి రమణ, శ్రీ సదాశివుని లక్ష్మణరావు తదితర శిష్టకరణ బిజేపినాయకులు మరియు ఇతర శిష్టకరణపెద్దలుపాల్గొన్నారు.

శ్రీ జి వి యల్ నరసింహారావుగారు గత డిసెంబరులో కలిసినపుడు అడిగిన రిపోర్టులు, గణాంకాలు, మండల్ కమిషన్ రిపోర్టు ఒరిజినల్ పుస్తకంలోని 247 శిష్టకరణాలు గురించి రాసిన వివరాలన్నీ జిరాక్సు తీయించి వినతిపత్రంలో పొందుపరిచారు. మండల్ కమిషన్ పుస్తకాన్ని కూడా రాష్ట్ర అధ్యక్షులు శ్రీ పోలుమహంతి ఉమామహేశ్వరరావు వారికి చూపించి వివరించి ఓబిసి లో చేర్పించడానికి సిఫారసు చేయమని చెప్పగా సానుకూలంగా స్పందించారు.



ఈ సమావేశానికి ముందస్తుగా శ్రీ జివియల్ గారి అపాయింట్ మెంటు తీసుకున్నవారు శ్రీమతి కూరాడపావని.

బిజేపి శిష్టకరణనాయకులైన శ్రీ పి వి వి ప్రసాదరావు కూడా శిష్టకరణ ఓబిసిగురించి వివరంగా శ్రీ జి వి యల్ కి తెలిపారు.

## గురు పూజ లో శిష్టకరణాలు



1. 3-7-2023 సోమవారం ఉదయం గురుపూజోత్సవం సందర్భంగా, విశాఖ జిల్లా భీమిలి నియోజకవర్గం, ఆనందపురం మండలంలో, వెల్లంకి గ్రామం లో శ్రీ శుభ బలరాం చారిటబుల్ సేవ ట్రస్ట్ వ్యవస్థాపకులు పి. జాని కేశ్వరావు పట్నాయక్, బిజెపి విశాఖ జిల్లా కిసాన్ మోర్చ అధ్యక్షులు పి.వి.వి. ప్రసాదరావు పట్నాయక్, మాజీ సర్పంచ్ శ్రీమతి పిన్నింటి శైలజ గారు, కంటి మహంతి రామకృష్ణ గారు, వెల్లంకి రామాలయంలో శ్రీ షిరిడి సాయి బాబా సన్నిధిలో ఆలయ పూజారి గారికి, శాలువాతో సత్కరించి ఆయన ఆశీర్వాదం తీసుకున్నారు.
2. అరసవిల్లిలో గల ఎంసీఏ సంగీత శిక్షణ అకాడమీలో గురు పౌర్ణమి సందర్భంగా గురువు శ్రీ మణిపాత్రుని నాగేశ్వరరావు గిని వారి శిష్య బృందం ఘనంగా సన్మానించారు. అనంతరం గురు సాంప్రదాయం ప్రకారం పూజలు నిర్వహించి గురువుగారి ఆశీర్వచనములను శిష్యులు స్వీకరించారు. ఈ సందర్భంగా నాగేశ్వరావు గారు మాట్లాడుతూ ఉరుముకంగా నేర్చుకున్న విద్యలే రాణిస్తాయని అందరూ సంగీతంపై మక్కువ పెంచుకొని శ్రద్ధతో నేర్చుకుంటే ఉన్నత శిఖరాలకు అధిరోహిస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో కీబోర్డ్, గిటార్, తబలా, డప్పు, డోలక్, డ్రాయింగ్ లలో శిక్షణ పొందిన విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## రాష్ట్ర బీసీ కమిషన్ సిఫార్స్ లెటర్ని పరిశీలించిన ఓబిసి కమిటీ మెంబర్ M.P. బెల్లాన చంద్రశేఖర్



శిష్టకరణాలను ఓబీసీ జాబితాలో చేర్చేవిధంగా వైసీపీ ప్రభుత్వం పూర్తి సహకారం అందిస్తుందని, ఓబీసీ సాధన దిశ గా మరో కీలక అడుగు పడిందని ఏపీ శిష్టకరణ వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ఛైర్పర్సన్ అనూష శశిధర్ పట్నాయక్ అన్నారు. లోక్ సభ సభ్యులు, ఓబీసీ కమిటీ సభ్యులు బెల్లాన చంద్రశేఖర్ ను శుక్రవారం ఆయన నివాసం లో కలిసి ఓబీసీ విషయం పై వినతిపత్రం సమర్పించిన మేరకు ఆమె పై విధంగా వ్యాఖ్యానించారు. శిష్టకరణ రాష్ట్ర, వివిధ సంఘాల నాయకులు, ప్రతినిధులు ఆయనను కలిసి శిష్టకరణాలను ఓబీసీ జాబితా లో చేర్చాల్సిన ఆవశ్యకత ను తెలియజేసారు. ఇంత వరకు జరిగిన ప్రక్రియను, రాష్ట్ర ప్రభుత్వం అందించిన సహకారాన్ని వివరించారు. శిష్ట కరణాలను ఓబీసీ జాబితా లో చేర్చేందుకు వీలుగా వైసీపీ ప్రభుత్వం పూర్తి స్థాయి లో భరోసా ఇస్తూ, ఓబీసీ సాకారం అయ్యేవిధంగా వ్యూహాత్మకంగా ముందుకు వెళ్తుందన్నారు.

ఈ కార్యక్రమంలో ఎ. పి. శిష్టకరణ సంఘం రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి జయితి ఉమామహేశ్వరరావు, జయితి శశిధర్, జిల్లా అధ్యక్ష , కార్యదర్శిలు ఎం. పి గౌరీశ్వరరావు, రేగ సురేష్ (గోవింద), కోశాధికారి వి.వెంకటేష్, జిల్లా మాజీ అధ్యక్షులు ఎం.పి తిరుపతి రావు, టౌన్ కోశాధికారి బి.వి.రమణ, ఉపాధ్యక్షులు, కుదమ పరమేశ్వర రావు, గొట్టుపల్లి జగన్నాధరావు, స్వాతి ఇతర సంఘ నాయకులు పాల్గొన్నారు.



# సౌభ్రాతృత్వ పుట —ఆంధ్ర ప్రదేశ్

## శ్రీకాకుళం జిల్లా శిష్టకరణం సంఘం నూతన కార్యవర్గ ఎన్నిక

శ్రీకాకుళంపట్టణంలోని యస్ వి డి హొటల్లో ఘనంగా జరిగిన శ్రీకాకుళంజిల్లా శిష్టకరణంసంఘం వారి సర్వసభ్య సమావేశం మరియు ఎన్నికలలో ఏకగ్రీవంగా ఎన్నికయిన కొత్త కార్యవర్గ సభ్యులకు అభినందనలు తెలియజేద్దాం.

రాష్ట్ర శిష్టకరణ సంఘం అధ్యక్షులు శ్రీ పోలుమహంతి ఉమామహేశ్వరరావు ఎన్నికల పరిశీలకులు గా, ఎన్నికల అధికారులుగా శ్రీ పెదపెంకి శ్రీరామ్ కుమార్ , శ్రీ కల్లేపల్లి వెంకటేశ్వరరావు శ్రీ ఆర్ వి ఎన్ శర్మ మరియు డాక్టర్ బగ్గాం శ్రీనివాస్ పట్నాయక్ వ్యవహరించారు.



1) అధ్యక్షులు - శ్రీ డబ్బీరు శ్రీనివాస్ రావు

2) ప్రధాన కార్యదర్శి - శ్రీ సదాశివుని కృష్ణ

3) కోశాధికారి - శ్రీ ఉరిటి కిరణ్ బాబు

4) అసోసియేట్ అధ్యక్షులు - శ్రీ గజరావు వినోద్ కుమార్

5) ఆర్గనైజింగ్ సెక్రటరీ - శ్రీ సదాశివుని వెంకటేశ్వరరావు

6) గౌరవ అధ్యక్షులు - శ్రీ బలివాడ మల్లేశ్వరరావు మరియు శ్రీ ఇప్పిలి జగన్నాధ రావు ఏకగ్రీవంగా ఎన్నికయినారు.

అన్ని ప్రాంతాల శిష్టకరణ సంఘాలను కలుపుకొని ఆయా ప్రాంతాలకు ప్రాతినిధ్యం అందించేవిధంగా ఉపాధ్యక్షులుగా ఎనిమిది మందిని, సహాయ కార్యదర్శులు ఈ కార్యవర్గంలో ఎన్నిక కాబడ్డారు. మరియు పదిమంది ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ గా కార్యవర్గంలోకి తీసుకోవడం జరిగింది.

నూతన కార్యవర్గాన్ని అభినందిస్తూ రాష్ట్రఅధ్యక్షులు శ్రీ పి ఉమామహేశ్వరరావు, గౌరవ అధ్యక్షులు శ్రీ పి జగన్మోహన రావు, కొత్త కార్యవర్గసభ్యులచే ప్రమాణస్వీకారం చేయించి దుశ్శాలువతో సత్కరించారు.

వీరికి లేఖ అభినందనలు శుభాకాంక్షలు.

## మిలియన్ డాలర్ వాయిస్: వక్తృత్వ నైపుణ్యాన్ని జయించే రహస్యం

"మిలియన్ డాలర్ వాయిస్" పుస్తక రచయిత్రి శ్రీమతి యేలూరి స్వర్ణలత గారు. ఈమె శిష్టకరణానికి చెందిన వారు. వృత్తిరీత్యా కెమికల్ ఇంజనీర్. ఈమె ప్రేరణాత్మక వక్త. ఈమె తన పుస్తకంలో కొంత సమాచారాన్ని పంచుకున్నారు. ఆసక్తి గలవారు ఈపుస్తకాన్ని ఉచితంగా ఒక కాపీని అమెజాన్ ద్వారా పొందవచ్చు.




## మంత్రి ధర్మాన ని కలిసిన జిల్లా శిష్టకరణ నాయకులు

శ్రీకాకుళం జిల్లా శిష్ఠరణ సంఘ అధ్యక్షులు శ్రీ డబ్బీరు శ్రీనివాసరావు (వాను), ప్రధాన కార్యదర్శి శ్రీ సదాశివుని కృష్ణ, ట్రెజరర్ శ్రీ ఉరిటి కిరణ్‌బాబు, రెవెన్యూమంత్రి శ్రీ ధర్మాన ప్రసాదరావును సోమవారం ఆయన :కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ మంచి టీం ఏర్పడిందని, కలిసికట్టుగా పని చేయాలని సూచించారు. కార్యక్రమంలో జిల్లా అసోసియేట్ అధ్యక్షులు శ్రీ జి.వినోద్, నాయకులు సర్వ శ్రీ బలివాడ మల్లేశ్వరరావు, ఆర్‌విఎన్ శర్మ, జి.మురళీకృష్ణ, కె.వెంకటేశ్వరరావు, భాను వెంకట్రావు, :రాజేశ్వరరావు, ఎమ్‌విజె మోహనరావు, ఆర్.వైకుంఠరావు తదితరులు పాల్గొన్నారు.



## ఎంసీఏ సందర్శించిన నటుడు శంకర్

6-7-2023 సాయంత్రం 4 గంటలకు ప్రముఖ హీరో షకలక శంకర్ అరసవిల్లి లో గల ఎంసీఏ కార్యాలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు శ్రీ మని పాత్రు ని నాగేశ్వరరావు తో సంస్థ ద్వారా శిక్షణ ఇచ్చే వివిధ కార్యకలాపాల గురించి వివరాలు ముచ్చటించారు. శ్రీకాకుళం జిల్లాలో ఇలాంటి సంస్థలు నెలకొల్పి సినిమా నిర్మాతలకు కావలసిన సంగీతకారులు, సినీ దర్శకులను, నటులను శిక్షణ ఇచ్చి తయారుచేసి అందించడం చాలా గొప్ప విషయమని ప్రశంసించారు.




త్వరలో మేము నిర్మించిన సినిమాలలో ఈ శిక్షణార్థులకు అవకాశాలు కల్పిస్తామని అన్నారు. నాగేశ్వరరావు గారి డప్పు వాద్య ప్రదర్శన, కళా ప్రదర్శన విని ప్రసంశించారు. ఈ కార్యక్రమంలో ఎంసీఏ సభ్యులు పాత్రుని రామకృష్ణ, దమ్ము రామారావు, తిరుమల, జానీ మాస్టర్, లక్ష్మణ్ కొడ, మ్యూజిక్ మాస్టర్ రాజు తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి శ్రీ బొత్స జన్మదిన వేడుకల్లో విజయనగర సభ్యులు

9-7-2023 నాడు విజయనగరం పట్టణంలోని వారి నివాసంలో గౌరవ రాష్ట్ర విద్యా శాఖ మంత్రి శ్రీ బొత్స సత్యనారాయణ గారి జన్మదినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం లో విజయనగరం జిల్లా శిష్ట కరణ సంఘం అధ్యక్షులు శ్రీ ఎంపి గౌరీశ్వరరావు, కార్యదర్శి శ్రీ రేగ సురేష్, కోశాధికారి శ్రీ వాండ్రంగి వెంకటేష్, విజయనగరం టౌన్ శిష్టకరణ సంఘం అధ్యక్షులు శ్రీ కే సంజీవరావు, కార్యదర్శి శ్రీ త్యాడ ప్రసాద్, సహాయ కార్యదర్శి శ్రీ ఏ.టీ. వర ప్రసాద్, ఉపాధ్యక్షులు శ్రీ కుదమ పరమేశ్వర రావు, మాజీ అధ్యక్షులు శ్రీ ఎంపి తిరుపతి రావు, శ్రీ సతీశ్ తదితరులు పాల్గొని పుష్పగుచ్ఛాన్నిచ్చి, దుశ్శాలువ తో మంత్రి బొత్స సత్యనారాయణ కి సన్మానించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేసారు



# సౌభ్రాతృత్వ పుట —ఆంధ్ర ప్రదేశ్



## ఎంపీ మిథున్ రెడ్డి కి వినతిపత్రం

శిష్టకరణాలను ఓబీసీ జాబితాలో చేర్చేవిధంగా వచ్చే పార్లమెంట్ సమావేశాల్లో ప్రస్తావిస్తానని లోక్ సభ లో వైసీ పీ ఫ్లోర్ లీడర్, ఎంపీ మిథున్ రెడ్డి గారు అన్నారు. ఆదివారం విజయవాడ తాడేపల్లి లోని మిథున్ రెడ్డి నివాసం లో ఏపీ శిష్టకరణ వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్పర్సన్ అనూష పట్నాయక్, శిష్టకరణ జాతీయ, రాష్ట్ర, వివిధ సంఘాల నాయకులు, ప్రతినిధులు ఆయనను కలిసి శిష్టకరణాలను ఓబీసీ జాబితా లో చేర్చాల్సిన ఆవశ్యకత ను, ఇంత వరకు జరిగిన ప్రక్రియ ను, రాష్ట్ర ప్రభుత్వం అందించిన సహకారాన్ని వివరించారు. ఈ మేరకు వినతి పత్రం సమర్పించారు.ఈ నేపథ్యంలో స్పందించిన ఎంపీ మాట్లాడుతూ వచ్చే పార్లమెంట్ సమావేశాల్లో ఓబీసీ ని సాకారం చేసే విధంగా కృషి చేస్తామన్నారు.

ఈ కార్యక్రమంలో కార్పొరేషన్ డైరెక్టర్ శ్రీ చంద్రమౌళి, శిష్ట కరణ సంఘం అధ్యక్షులు శ్రీ కె. వెంకటేశ్వర బెనర్జీ గారు, ఎ. పి. శిష్ట కరణ సంఘం రాష్ట్ర అధ్యక్షులు శ్రీ ఎస్ ఎన్ కె మహంతి, శ్రీ జయితి శశిధర్, రాష్ట్ర ఎ. పి. శిష్ట కరణ సంఘం మహిళా అధ్యక్షురాలు ప్రశాంతి, రాష్ట్ర కార్యదర్శి శ్రీ డొంకాడ అనిల్, విశాఖ జిల్లా కోశాధికారి హరినాథ్, మండవకుర్తి లక్ష్మి ,మనాపురం శ్రీనివాసరావు, జయతి గోపి, రాష్ట్ర ఉపాధ్యక్షులు శేఖర్ మహంతి శ్రీనివాసరావు, వుట్టపల్లి గోవింద్, ఇతర సంఘ నాయకులు పాల్గొన్నారు.



## ఓబీసీ సాధన సమితి ఆధ్వర్యంలో జివీల్ సభ విజయవంతం





విశాఖపట్నంలో బిజేపి కార్యాలయంలో ఓబీసీ సాధన సమితి ఆధ్వర్యంలో సమావేశం జరిగింది.ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన గౌ|| రాజ్యసభ సభ్యులు శ్రీ జీవీఎల్ నరసింహారావు మన కులం ఓబీసీ గురించి ఆయన మాట్లాడు తూ పలుమార్లు మీరందరూ కలవడం జరిగింది అని కేంద్ర స్థాయిలో ఇప్పటివరకూ జరిగిన ప్రక్రియను ఆయన వివరించడం జరిగింది. ఈ సభకు విచ్చేసిన మీ అందరికీ పార్టీలకు అతీతంగా వచ్చినందుకు, ధన్యవాదాలు తెలియజేశారు. కేంద్ర స్థాయిలో ఓబిసి లేకపోవడం విద్యాపరంగా ఉద్యోగపరంగా శిష్ట కరణం కులం లో అనేకమంది విద్యార్థులు నష్టపోయారు అని అన్నారు. ఓబీసీ సాధించడం ద్వారా శిష్టకరణ కులం కి ఓబీసీ జాబితాలో శిష్టకరణం కులం వచ్చేటట్లు, ప్రయత్నం చేస్తామని భరోసా ఇచ్చారు.

ఈ సందర్భంగా ఓబీసీ సాధన సమితి అధ్యక్షులు శ్రీ ఎన్. గజపతిరావు ఆధ్వర్యం లో రాజ్యసభ సభ్యులు శ్రీ జీవీఎల్ నరసింహారావు కి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో భాగంగా నంది అవార్డు గ్రహీత శ్రీ బి.వి.ఎన్.పాత్రో కి శ్రీ జివిఎల్ చేతులమీదుగా ఘనంగా సత్కరించారు. శిష్ట కరణం సంఘం అధ్యక్షు లు కే. వెంకటేశ్వర బెనర్జీ, ప్రధాన కార్యదర్శి కే.ఏ.ప్రకాశ్, జిల్లా శిష్ట కరణం సంఘం ప్రధాన కార్యదర్శి మంత్రి నరసింహమూర్తి, రాష్ట్ర బీసీ వెల్ఫేర్ సంఘం ప్రధాన కార్యదర్శి డాక్టర్ కిషోర్, శ్రీ శుభ బలరాం చారిటబుల్ సేవ ట్రస్ట్ చైర్మన్, శ్రీ పి.వి.వి.ప్రసాదరావు పట్నాయక్, జిల్లా మెడికల్ అసోసియేషన్ అధ్యక్షులు సర్వ శ్రీ బగ్గాం శ్రీనివాసరావు, కే. శివ ప్రసాదరావు, గంగవరం గోపి, వి. చంద్రమౌళి, మరియు శిష్ట కరణం సంఘం బ్రాంచ్ అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు, ఉపాధ్యక్షులు, కార్యవర్గ సభ్యులు అందరూ హాజరయ్యారు.

## కోటబొమ్మాళి శిష్టకరణ సంఘ సమావేశం



శ్రీ రాజేష్ కుమార్ బెహరా అధ్యక్షతన కోటబొమ్మాళి శిష్టకరణ సంఘం, కోటబొమ్మాళి శిష్టకరణ సంఘ భవనంలో శిష్టకరణ సంఘ సర్వసభ్య సమావేశం జరిగింది. గత ఆదివారం జరిగిన శ్రీకాకుళం జిల్లా శిష్టకరణ సంఘం ఎన్నికలు లో ఉపప్రధాన కార్యదర్శి గా ఎన్నికైన శ్రీ నౌపడా హరిప్రభాకర్ ని సన్మానించుకోవడం జరిగింది. సంఘ పటిష్టత కు కావలసిన విషయాలు కోసం చర్చించడం జరిగింది. ఇలా ప్రతీ సమావేశానికి సభ్యులు తప్పకుండా హాజరు అయ్యి, కోటబొమ్మాళి శిష్టకరణ సంఘాన్ని పటిష్ట పరుస్తారని కోరుకుంటున్నానాని శ్రీ రాజేష్ కుమార్ బెహర ఆశాభావం వ్యక్తం చేశారు.

## చలో ఢిల్లీ విజయవంతమునకు పిలుపు

శ్రీకాకుళం (పీఎన్కాలనీ): ఓబీసీ సాధన కోసం రానున్న వర్షాకాల పార్లమెంట్ సమావేశాల సమయంలో నిర్వహించనున్న ఛలో ఢిల్లీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని శిష్టకరణ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు శ్రీ పోలుమహంతి ఉమామహేశ్వరరావు పిలుపునిచ్చారు. సంఘ భవన నిర్మాణానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. శ్రీకాకుళం నగరంలోని ఓ ప్రయివేటు ఫంక్షన్ హాల్లో ఆదివారం సంఘం నూతన కార్యవర్గం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓబీసీ సాధన కోసం ఇప్పటికే ప్రధాని మోదీ, ఎంపీలు, కేంద్ర మంత్రులను కలిశామని, మరికొద్ది రోజుల్లో లక్ష్యం నెరవెరబోతోందన్నారు. నిరుపేద శిష్టకరణాలకు ఆర్థికంగా చేయూతనిస్తామన్నారు. సభ్యత్వ నమోదుకు ప్రతి ఒక్కరూ ముందుకు రావాలన్నారు.

అనంతరం సంఘ నూతన జిల్లా అధ్యక్షునిగా డబ్బీరు శ్రీనివాసరావు (వాసు), అసోసియేట్ ప్రెసిడెంట్ గా గజరావు వినోద్, ప్రధాన కార్యదర్శిగా సదాశివుని కృష్ణ, కోశాధికారిగ ఉరిటి కిరణ్ బాబు లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

కార్యక్రమంలో బలివాడ మల్లేశ్వరరావు, పోలుమహంతి జగన్మోహన్‌రావు, ఇప్పిలి జగన్నాథరావు, సర్వశ్రీ డి.వెంకటరావు, ఆర్.వి.ఎన్ శర్మ, డాక్టర్ శ్రీనివాస పట్నాయక్, ఆరికతోట కనకరాజు తదితరులు పాల్గొన్నారు.

# సౌభ్రాతృత్వ పుట —ఆంధ్ర ప్రదేశ్



## శ్రీ ఆర్ కృష్ణయ్య కు వినతిపత్రం



శిష్టకరణాలను ఓబీసీ జాబితాలో చేర్చేవిధంగా వచ్చే పార్లమెంట్ సమావేశాల్లో ప్రస్తావిస్తానని గౌరవ రాజ్యసభ ఎం.పీ. ఆర్ కృష్ణయ్య అన్నారు. ఆదివారం విశాఖపట్నంలో కృష్ణయ్యని హోటల్లో ఏపీ శిష్టకరణ వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్పర్సన్ అనూష శశిధర్ పట్నాయక్, శిష్టకరణ రాష్ట్ర, వివిధ సంఘాల నాయకులు, ప్రతినిధులు ఆయనను కలిసి శిష్టకరణాలను ఓబీసీ జాబితాలో చేర్చాల్సిన ఆవశ్యకతను, ఇంత వరకు జరిగిన ప్రక్రియను, రాష్ట్ర ప్రభుత్వం అందించిన సహకారాన్ని వివరించారు. ఈ మేరకు వినతి పత్రం సమర్పించారు. ఈ నేపథ్యంలో స్పందించిన ఎంపీ మాట్లాడుతూ వచ్చే పార్లమెంట్ సమావేశాల్లో ఓబీసీ ని సాకారం చేసే విధంగా కృషి చేస్తామన్నారు.

ఈ కార్యక్రమంలో అఖిల భారత శిష్ట కరణ సంఘం అధ్యక్షులు శ్రీ కె. వెంకటేశ్వర బెనర్జీ, ఎ. పి. శిష్ట కరణ సంఘం రాష్ట్ర అధ్యక్షులు శ్రీ ఎస్. ఎన్. కె. మహంతి, శ్రీ జయితి శశిధర్, డబ్బీరు కుమార్ స్వామి, జాతీయ బీసీ సంక్షేమ సంఘం విశాఖ జిల్లా అధ్యక్షులు, వారణాసి అన్నాజీ రావు, ఉదందా రావు వెంకటగిరి, రాష్ట్ర ఎ. పి. శిష్ట కరణ సంఘం మహిళా నాయకురాలు మండవకుర్తి లక్ష్మి, రాష్ట్ర కార్యదర్శి శ్రీ డొంకాడ అనిల్, విశాఖ జిల్లా కోశాధికారి హరినాథ్, పక్కి భగవతి, పక్కి మౌనిక, పక్కి రవి, ఇతర సంఘ నాయకులు పాల్గొన్నారు.

## సీతమ్మధార సంఘం వివాహ పరిచయ వేదిక

విశాఖపట్నంలో సీతమ్మధార శిష్టకరణం వివాహ వేదిక కార్యక్రమం!

సీతమ్మధార శిష్టకరణం వివాహ పరిచయ వేదిక వేదిక ఆగస్టు 27 వ తేదీ న విశాఖపట్నం లో (వేదిక వివరాలు అందజేస్తాము) నిర్వహిస్తున్నాము.

తల్లిదండ్రులు తమ పిల్లల పూర్తి వివరాలు మేమిచ్చిన ఫార్మేట్ లో ఆగస్టు 20 వ తేదీలోగా మా మెయిల్ ఐడి seethammadharasistakaranam@gmail.com కు పంపించవలసినదిగా విజ్ఞప్తి. ఆ తర్వాత వచ్చిన వివరాలు పుస్తక ప్రచురణకు అందకపోవచ్చు




తల్లిదండ్రులు వివరాలతో పాటు తప్పనిసరిగా తమ ఫోన్ నెంబరును మాత్రమే ఇవ్వాలి.

ఈ మెసేజ్ మన బంధువులు అందరికీ ఎంతో అవసరమైనది కాబట్టి దయచేసి ప్రతి బంధువు తమతమ కుటుంబ గ్రూపులలో పెట్టి మరింతమందికి సహాయం అందించ ప్రార్థన.

మరిన్ని వివరాలకు సంప్రదించండి:

ప్రభాకర్ దాస్, 9059388899

రామశంకర రావు, 94904 80809

రమేష్, 98482 40057

మోహన్ రావు, 9849913457

శ్రీనివాసరావు, 94404 32817

*సీతమ్మధార శిష్టకరణం అసోసియేషన్*




## శ్రీ నరేంద్ర మోడీ దృష్టికి తీసుకువెళతా - శ్రీ పిల్లి సుభాష్

శిష్టకరణాలను ఓబీసీ లో చేర్చాల్సిన ఆవశ్యకత ను ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోడీ దృష్టికి తీసుకువెళతానని రాజ్యసభ సభ్యులు శ్రీ పిల్లి సుభాష్ చంద్రబోస్ అన్నారు. ఈ మేరకు లేఖ రాస్తానని తెలిపారు.

ఏపీ శిష్టకరణ వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్పర్సన్ శ్రీమతి అనూష శశిధర్ పట్నాయక్ ఆయనను కాకినాడలో కలిశారు. ఈ మేరకు వినతిపత్రం అందిస్తూ శిష్టకరణాలను ఓబీసీ లో చేర్చేందుకు వీలుగా రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సహకారం పట్ల కృతజ్ఞతలు తెలిపారు. ఇంత వరకు జరిగిన ప్రక్రియను వివరించారు.

ఈ కార్యక్రమంలో అఖిల భారత శిష్టకరణ సంఘం అధ్యక్షులు శ్రీ కె. వెంకటేశ్వర బెనర్జీ, ఎ. పి. శిష్ట కరణ సంఘం రాష్ట్ర అధ్యక్షులు శ్రీ ఎస్. ఎన్. కె. మహంతి, శ్రీ జయితి శశిధర్, మండవకుర్తి లక్ష్మి, రాష్ట్ర కార్యదర్శి శ్రీ డొంకాడ అనిల్ గారు, విశాఖ జిల్లా కోశాధికారి హరనాథ్ గారు, ఇతర సంఘ నాయకులు పాల్గొన్నారు.



# సౌభ్రాతృత్వ పుట- యూ.ఎస్.ఏ



## నాటా 2023 జ్ఞాపకాలు: డల్లాస్‌లో తెలుగు మహోత్సవం



డల్లాస్‌లో NATA 2023 (ఉత్తర అమెరికా తెలుగు అసోసియేషన్) జూన్ 30 నుండి జూలై 2 వరకు అద్భుతమైన తెలుగు కన్వెన్షన్. దర్శకులు RGV మరియు దశరథ్, మ్యూజిక్ మాస్ట్రోలు థమన్, DSP మరియు అనూప్ రూబెన్స్, అలాగే గీత రచయిత అనంత్ శ్రీరామ్ మరియు గాయని S.P శైలజ వంటి ప్రముఖులను కలవడం గొప్ప అనుభూతి. తమన్నా, డింపుల్ హయతి, సంయుక్తా మీనన్ మరియు లయ వంటి ప్రతిభావంతులైన హీరోయిన్లతో పాటు హాస్యనటుడు అలీ మరియు యాంకర్లు అనసూయ, విష్ణు ప్రియ మరియు రవిలతో ఈ ఈవెంట్ స్టార్-







స్టడ్ చేయబడింది. స్కిట్ యొక్క స్క్రిప్టింగ్‌లో, దర్శకత్వంలో నా మిత్రుడు హరి తో కలిసి పాల్గొనడం మరియు జబర్దస్త్ ఫేమ్ గెడ్డం నవీన్ మరియు రమణారెడ్డిలు దానిని ప్రఖ్యాతి గాంచిన ఈ రంగస్థలం పై ప్రదర్శించడం నాకు ఎనలేని ఆనందాన్ని మరియు ఏదో సాధించిన అనుభూతిని కలిగించింది. నా స్నేహితుడి కూతురు సంజు మిస్ నాటా గెలుపొందడం మరో ఆనందకర అంశం.

ఇది మరచిపోలేని అనుభవం, ఆహ్వానం మరియు ఏర్పాట్లకు నా స్నేహితుడు హరికి ధన్యవాదాలు. నేను మన లేఖ పాఠకులందరినీ కోరేదొక్కటే, భవిష్యత్తులో మీకు ఎప్పుడన్నా ఇలాంటి అద్భుతమైన కార్యక్రమాల్లో పాల్గొనే అవకాశం వస్తే వదులుకోవద్దు.

**- శ్రావణ్ రాయగడ, కొలంబస్, ఒహాయో, యు.ఎస్.ఎ.**

# సౌభ్రాతృత్వ పుట- కర్ణాటక



## బెంగళూరు శిష్టకరణాల సమావేశం



30-7-2023 ఆదివారంనాడు బెంగళూరు శిష్టకరణాల మీట్ (BESKAM) బెంగళూరులోని BEL ఆఫీసర్స్ క్లబ్ వేదికగా ఘనంగా జరిగినది. ఈ మీట్ కి వందమందికి పైగా శిష్టకరణాలు హాజరయారు. శ్రీ చౌదరిప్రసాద్ గారి ఆధ్వర్యంలో నిర్వహించబడిన ఈ మీట్ కి ముఖ్య అతిథులుగా ఆలిండియా శిష్టకరణం అధ్యక్షులు శ్రీ డబ్బీరు వెంకటకృష్ణారావు, సంఘం ఇతర నాయకులు శ్రీ శరత్కవి, శ్రీ గుమ్మా ఉమాశంకర్ పట్నాయక్, శ్రీ నరేష్, లేఖనుండి శ్రీ నరహరి హాజరయారు. వీరిని శ్రీ రామ్ జీ పట్నాయక్ గారు వేదికపైకి ఆహ్వానించారు.

ఉదయం 10 గం. ప్రారంభమైన సమావేశం చక్కని కార్యక్రమాలతో పిల్లల డాన్స్ మరియు పాటల ప్రోగ్రాములతో ఆకట్టుకుంది.. తదుపరి మధ్యాహ్నం 2గం. లంచ్ ఏర్పాటుచేయబడినది. ఈ సమావేశంలో శ్రీ డబ్బీరు వెంకటకృష్ణారావుగారు శిష్టకరణాల అభివృద్ధికి తీసుకుంటున్న చర్యలు, చేపడుతున్న కార్యక్రమాలగురించి వివరించారు. శ్రీ చౌదరిప్రసాద్ గారు అతిథులకు, హాజరయిన పెద్దలకు, బెంగళూరు శిష్టకరణాలందరికీ ధన్యవాదాలు తెలిపారు.



# సౌభ్రాతృత్వ పుట- ఒడిశా



## కటక్‌లోని KW స్కూల్‌లో శ్రీ రమేష్ పట్నాయక్ సన్మానం









కృష్ణమూర్తి వరల్డ్ స్కూల్ కటక్‌లో టీచర్స్ ఓరియంటేషన్ కార్యక్రమంలో శ్రీ రమేష్ పట్నాయక్‌ను KWS ప్రిన్సిపాల్ శ్రీ ప్రశాంత్ కుమార్ దాష్ సత్కరించారు. సెయింట్ జేవియర్స్ మరియు KWSలో పాల్గొన్న 80 మందితో తన జ్ఞానాన్ని పంచుకునే అవకాశం దొరికింది. డైనమిక్ ఫ్యాకల్టీతో అన్ని ఆధునిక మౌలిక సదుపాయాలు మరియు విద్యా ప్రమాణాలతో కూడిన అద్భుతమైన పాఠశాల నుండి ఈ గౌరవానికి అతను



## సౌభ్రాతృత్వ పుట- ఛత్తీస్గఢ్



# ఛత్తీస్‌గఢ్ శిష్టకరణం సమాఖ్య సమావేశం

16.07.2023న ఛత్తీస్‌గఢ్ శిష్టకరణం సమాఖ్య, భిలాయ్ యొక్క చిన్న కలయికలో, CG సిష్టకరణ సమాఖ్య ప్రెసిడెంట్ శ్రీ.మహేశ్వర్ నాగుమంత్రితో పాటు, సమాఖ్యలోని మరికొందరు





సభ్యులు శ్రీ కె.కె. పట్నాయక్, శ్రీ ఆర్.రమేష్ పట్నాయక్, శ్రీ భీంశంకర్ మరియు శ్రీ పి.కె.రావు అసోసియేషన్ పట్ల వారు చేసిన మంచి కృషికి సత్కరించారు.. శ్రీ.ఎం.సుందర్ పట్నాయక్ ధన్యవాదాలతో సమావేశం ముగిసింది.

## సౌభ్రాతృత్వ పుట- పశ్చిమ బెంగాల్



# ఖరగపూర్ "ఉపనయన" ఆహ్వానం

ఖరగపూర్ వాస్తవ్యులు శ్రీ బెహరా చరణ్ పట్నాయక్ ఆధ్వర్యంలో ఆగస్టు నెల ముప్పైవ తేదీన [30.8.2023] జంధ్యాల పౌర్ణమి శుభసందర్భంలో స్థానిక పాతకోలీ శ్రీ బాలాజీ మందిర సుందర ప్రాంగణంలో శిష్టకరణ యువకుల "సామూహిక ఉపనయన" కార్యక్రమం జరుగును.

ఈ కార్యక్రమంలో పాల్గొదలచిన యువకులు బాజా భజంత్రీలు మరియు పంతులు ఖర్చుల నిమిత్తం మూడు వేల రూపాయల మాత్రమే ఆగస్టు పదిహేనవ తేదీ [15.8.2023] లోగా జమా చేయ వలెను. పూజా సామగ్రి ఎవరికీ వారు తెచ్చుకోవలెను. ఉపనయనము చేయించు కోదలచిన యువకులు తమ తల్లిదండ్రులతో సహా మొత్తము పది మంది సభ్యులకు కార్యక్రమంలో తమతో పాటు తీసుకొని రావచ్చును. తల్లితండ్రులు లేని యువకులు ఎవరైనా ఒక జంటను తమతో పాటు తీసుకు రావలెను. ఆ జంట ఆ యువకుని ఉపనయన కార్యక్రమం జరిపిస్తారు.

ఈ కార్యక్రమం కేవలం శిష్టకరణ కులస్తులకు మాత్రమే పరిమితం. పూజ ఖర్చులు మరియు భోజనం ఉచితం.

పేర్లు నమోదు మరియు మిగతా వివరాలకై శ్రీ రఘుపాత్రుని దివాకర్ తో సంప్రదించవలెను.





# ఐక్యవేదిక సభ్యురాలు శ్రీమతి శిరీష సంస్మరణలో



శ్రీమతి శిరీష గారు ఖర్గపూర్ వాస్తవ్యులు అయిన శ్రీ కరకవలస రామ్మోహన్ పట్నాయక్ మరియు శ్రీమతి పద్మావతి దంపతులకు గారాల పట్టి. 23-03-1978 న జన్మించినారు. ఆమెకు ఒక తమ్ముడు కూడా ఉన్నారు. అతను ప్రస్తుతం ఈస్ట్రన్ రైల్వే తారకేశ్వర్ లో ఉద్యోగం చేయుచున్నారు. అయితే శిరీషగారికి చదువులందు ఆచంచలమైన శ్రద్ధా భక్తులు మరియు ప్రతి సంవత్సరం ఆవిడ ప్రతి సబ్జెక్ట్ లోను మంచి మార్క్స్ తో పాస్ అవుతూ తన తల్లిదండ్రులకు పేరు ప్రఖ్యాతులు సంపాదిస్తూ ఉండేవారు.

యుక్త వయస్సు వచ్చిన పిదప ఆమెకు మంత్రి బాలగంగాధర్ గారితో అరేంజ్డ్ వివాహం పెద్దల సమక్షం లో 23-01-1999 వ సం. ఖర్గపూర్ లో జరిపించినారు. ప్రస్తుతం శిరీషగారి భర్త గారు జూనియర్ ఇంజనీర్ గా ఖర్గపూర్ లో రైల్వేస్ లో ఉద్యోగం చేయుచున్నారు, మరియు ఆయన ఒక ట్రేడ్ యూనియన్ లీడర్. అదేవిధంగా శిష్ఠకరణ సమాజం యొక్క ఉనికిని నిరంతరం కాపాడుటలో ముందంజలో ఉన్న కుటుంబం. శిష్ట కరణ సమాజం యొక్క 101 ఇయర్స్ సెలబ్రేషన్స్ ఖర్గపూర్ లో వారి ఇరువురు దంపతులు ఖర్గపూర్ శిష్ఠ కరణ కుటుంబాలతో కలసి పిక్నిక్స్ జరిపించారు. ఆటలు పాటలు మొదలగు ఎన్నో కార్యక్రమాలు జరిపించియున్నారు. శిష్ట కరణ దసరా మహోత్సవాలు వెస్ట్ బెంగాల్ శిష్ట కరణ కుటుంబాలలో పిల్లల కళా ప్రతిభలు, సాంగ్స్, చిత్రాలేఖనం, స్పీచెస్ ఆన్ డిఫరెంట్ సబ్జక్ట్స్, నృత్యాలు మన లేఖలో కూడా ప్రచురితమైన విషయం మనందరికి విధితమే.

ఆమే ఎంతో సాంప్రదాయబద్ధంగా ఒక కూతురిగా ఒక అక్కగా, చెల్లిగా, ఒక కోడలుగా, ఒక మంచి ఉత్తమ ఇల్లాలుగా, ఒక తల్లిగా, ఒక మంచి స్నేహితురాలుగా, ఒక ఆదర్శ మహిళగా మరియు తెలివి తేటలు, పెద్దలయందు గౌరవం మరియు సాంఘిక, సామాజిక కార్యక్రమములయందు, చదువులయందు, ఎంతో క్రీడా స్ఫూర్తితో అంచేలంచలుగా గత 24 సం.లు గా సేవలు అందిస్తూ వచ్చినారు.

వీరికి ఒక పాప మంత్రి గౌతమి బి.టెక్., ఎం.బి.ఏ మరియు ప్రస్తుతం సాఫ్టవేర్ ఉద్యోగిని బెంగళూరులో ఉన్నారు. మరియు ఒక బాబు మంత్రి వెంకట్ రాజ్ బి.టెక్ 2వ సం. కోల్ కటా లో చదువుతున్నారు. మంత్రి శిరీషా గంగాధర్ ఇరువురి సంరక్షణలో వారి కుటుంబం దిన దినాభి వృద్ధి చెందుతూన్న తరుణంలో యువ నాయకురాలైనటువంటి శిరీష గారి అకాల మరణం, వారి కుటుంబానికి మరియు శిష్ట కరణ సమాజానికి, ఐక్య వేదిక ఆక్టివ్ సభ్యురాలు ఎన్నో జూమ్ మీటింగులు కు హాజరు అయ్యి వెస్ట్ బెంగాల్ మహిళా శిష్ఠకరణ ఆదర్శ మహిళలులో ఒకరైనటువంటి శిరీష గారిని మనమందరం కోల్పోవటం తీవ్రమైనటువంటి దిగబ్రాంతిని కలుగజేసినది.

ఆవిడ కాలం చెందారని తెలిసిన పిదప 700 మంది కి పై జనాలు వారి ఇంటికి తండపతండాలుగా వచ్చి వారి సంతాప దిగ్బ్రాంతులు తెలియజేసినారు.





దసరా వేడుకల్లో ర్యాంప్ వాక్




ఖరగ్‌పూర్ అసోసియేషన్ శతాబ్ది ఉత్సవాన్ని పురస్కరించుకుని పిక్నిక్‌లో కేక్ కటింగ్

# కలం స్నేహితులు

## చిత్ర కవితలు

మన గ్రూప్ నియమానుసారం ప్రతి బుధ వారం చిత్ర కవితలు జరుగుతాయి. రాత్రి 8 గం:లకు ముగించబడుతుంది. ఈలోగా సభ్య కవులు చిత్రాన్ని చూసి మంచి కవితలు రాసి పంపించగలరు. 10 లైన్స్ మించకుండా, చిత్రంపై మినికవితలు, అర్థవంతమైన పదాలతో ఎక్కువ భావాన్ని ఇచ్చే టట్లు రాయండి. (వ్యాసాలు రాసేటట్టు కాకుండ.) అభినందనల వెల్లువ ఈ కార్యక్రమము ముగిసిన తరువాతనే చెప్పండి.

*- గౌరిప్రసాద్ కరకవలస*
*చిత్రకవిత నిర్వాహకుడు*
*అడ్మిన్స్ బృందం కలం స్నేహితులు కళావేదిక*





(2023 ఆగష్టు నెలలో చిత్ర కవితలు కార్యక్రమానికి ఇచ్చిన చిత్రాలు ఇక్కడ ఉన్నాయి.)





## శేఖరమంత్రి ప్రభాకర్ కార్యక్రమాలు





1) కథా రవళి సభలో విశాఖలో రచయితలు బలభద్రపాత్రుని ఉదయ శంకర్, యశస్వి రమణ (గుంటూరు), జగన్నాథ శర్మ (ఆంధ్ర జ్యోతి పూర్వ సంపాదకులు) తో శేఖరమంత్రి ప్రభాకర్, విశాఖ.

2) భారత్ వికాస్ పరిషత్, రాష్ట్ర స్థాయి వర్క్ షాప్, 8-7-2023న విశాఖపట్నంలో.

3) రావిశాస్త్రి గారి శతజయంతి ఉత్సవాల సందర్భంగా సాక్షి పత్రికలో శాస్త్రి గారి గురించి నా అభిప్రాయం, నివాళి సహృదయ సాహితి విశాఖపట్నం తరపున ఈరోజు 30 జూలై, 2023


కథల కొండ, ఐదుగుల అంద
- శేఖరమంత్రి ప్రభాకర్

## కోట జన్మదిన మహోత్సవంలో బాసంగి




జూలై 10 న హైదరాబాద్ రవీంద్రభారతి లో కిన్నెర ఆర్ట్స్ థియేటర్స్ వారి ఆధ్వర్యం లో జరిగిన పద్మశ్రీ కోట శ్రీనివాసరావు గారి 80వ జన్మదిన మహోత్సవం లో నటుడు రచయిత బాసంగి సురేష్ పాల్గొన్నారు.

ఈ ఉత్సవానికి మహారాష్ట్ర పూర్వ గవర్నర్ శ్రీ సి హెచ్ విద్యాసాగరరావు, ప్రముఖ సినీ దర్శకులు రేలంగి నరసింహారావు, ప్రముఖ సంగీత దర్శకులు ఎం ఎం కీరవాణి, ప్రముఖ రంగస్థల, సినీ నటులు శ్రీ సుబ్బరాయ శర్మ అతిథులుగా విచ్చేశారు.

ఈ సందర్భంగా శ్రీ కోటశ్రీనివాసరావు గారిని శాలువాతో సత్కరించి, తాను రచించిన 'కవితా చిత్రమ్' పుస్తకాన్ని అందచేసారు బాసంగి సురేష్. తనకు ఈ అవకాశాన్ని కల్పించిన కిన్నెర రాధాకృష్ణ గారికి ధన్యవాదములు తెలియచేసారు.



## డా. శ్రీకాంత్ సాహిత్య ప్రశంసా పత్రాలు

కలం స్నేహితులు, నిత్య వ్యాస రచయిత డా.శ్రీకాంత్ డబ్బీరు జులై నెలలో పొందిన సాహిత్య ప్రశంసా పత్రాలు.


హిందూ భారతి
ప్రశంసాపత్రము


తెలుగు వెలుగు సాహిత్య జాతీయ వేదిక
ప్రశంసాపత్రం
డా.డబ్బీరు శ్రీకాంత్


హిందూభారతి జాతీయ సాహిత్య వేదిక
ప్రశంసాపత్రము
వందే భారత్ అంతర్జాల కవితోత్సవం


తెలుగు వెలుగు సాహిత్య జాతీయ వేదిక
ప్రశంసాపత్రం
డా.డబ్బీరు శ్రీకాంత్

# కలం స్నేహితులు

## శరత్కవి కవితావలోకనం



తెలంగాణ సారస్వత పరిషత్తు, హైదరాబాద్ లో శ్రీశ్రీ కళావేదిక వారి "శతాధిక కవి సమ్మేళనం"లో పాల్గొన్న శరత్కవి ని సన్మానిస్తున్న సంస్థ ఛైర్మన్ శ్రీ కత్తిమండ ప్రతాప్, జంటనగరాల అధ్యక్ష ఉపాధ్యక్షులు (తెలంగాణ సాహిత్య అకాడమీ అధ్యక్షుల ఆధ్వర్యంలో).

అఖిల భారతీయ ప్రజాపతి కుంభకార్ మహాసంఘ్ మరియు తెలుగు భాషా చైతన్య మహాసభ, హైదరాబాద్ వారి కవి సమ్మేళనంలో పాల్గొని సన్మానం అందుకున్న సందర్భంగా తెలంగాణ రచయితల సంఘం అధ్యక్షులు శ్రీ నాళేశ్వరం శంకరం గారు, 'నేటినిజం' పత్రిక సంపాదకులు, ప్రజాపతి కుంభకార్ మహాసంఘ్ అధ్యక్షులతో శరత్కవి.

కాలిఫోర్నియా సాహితీ సమావేశంలో నేనూ నా కవిత.

వైవిధ్యమైన "పంచమాంగళ్యాలు" (పసుపు కుంకుమ, మంగళసూత్రం, పూలు, గాజులు, మెట్టెలు) అంశంపై పంచ దినాల (12 - 16 జూన్ 2023) కవి సమ్మేళన పోటీ నిర్వహించి కవితా స్ఫూర్తి నింపి సృజనాత్మక కవితలు ప్రవహించేలా చేసిన శ్రీ గౌతమేశ్వర సాహితీ కళా సేవా సంస్థ వారి సాహితీ యజ్ఞంలో.

9.07.2023 తేదీన తెలంగాణ సారస్వత పరిషత్తులో శ్రీ శ్రీ కళావేదిక "లైఫ్ ఈజ్ బ్యూటిఫుల్" అంశంపై నిర్వహించిన కవితా పోటీలో అందాలే ఆనందాలు శీర్షికన

తెలంగాణ దశాబ్ది ఉత్సవాల సందర్భంగా "జై భారత్ సేవా సమితి" నిర్వహించిన కవితా పోటీలో “నా గానమే తెలంగాణము”

జూమ్ వేదికద్వారా తెలంగాణా ప్రాంత ప్రజల గొప్ప పండుగ "బోనాలు" ఉత్సవాల సందర్భంగా ఆర్ట్ ఫౌండేషన్ వారి సౌజన్యంతో "కవిసేన" మరియు "అక్షర స్వరం" సంస్థలు నిర్వహించిన అంతర్జాల కవి సమ్మేళనంలో "బోనం మన భాగ్యం" శీర్షికతో స్వంతంగా రాసిన కవితను చదివినందుకు నిర్వాహకుల , సాటికవుల మన్ననలందుకుని నిర్వాహకులనుండి ప్రశంసా పత్రం అందుకున్నారు .

















# సౌందర్యమస్తు

## నెక్లెస్-నెక్లైన్ గైడ్




## లిప్ స్టిక్ షేడ్స్ కు సరిపడే ఐ షాడో ఆప్షన్ లు



# వివాహ వేదిక



Vivaha Vedika

వివాహ వేదిక

వివహ వేదిక లేఖ తరపు నుండి ఒక వినూత్న ప్రయత్నం. పెళ్లి సంబంధాలు ఒక సున్నితమైన విషయం గనుక మేము కొంత జాగ్రత్తతో వ్యవహరించడానికి ప్రయత్నిస్తున్నాము. మేము కేవలం కొద్దిమంది భావి వధూవరులతో ప్రారంభిస్తున్నాము. ఏవైనా దోషాలు, మినహాయింపులు లేదా తప్పు సమాచారం ఉంటె మమ్మల్ని మన్నించండి. సమయం వెళుతున్న కొద్దీ ఈ ప్రయత్నాన్ని మరింత మెరుగుపడతాం.

## భావి వధూవరులు



| | |
|---|---|
| పేరు | సౌజన్య |
| ఇంటిపేరు | డొంకాడ |
| తండ్రి పేరు | డి.రాంప్రసాద్ |
| గోత్రం | భరద్వాజ |
| పుట్టిన తేది | 12-Apr-1989 |
| నక్షత్రం | ఆరుద్ర |
| ఎత్తు | |
| రంగు | తెలుపు |
| వృత్తి | వైద్యుడు |
| పనిచేసే స్థలం | రైల్వే శ్రీకాకుళం |
| విద్యార్హత | |
| ప్రాధాన్యత | 2వ వివాహం |

| | |
|---|---|
| పేరు | చెరిష్మా |
| ఇంటిపేరు | మునగవలస |
| తండ్రి పేరు | విజయ్ కుమార్ |
| గోత్రం | ఆత్రేయస |
| పుట్టిన తేది | 17-Jul-1998 |
| నక్షత్రం | అశ్విని |
| ఎత్తు | 5' 5" |
| రంగు | గోధుమ రంగు |
| వృత్తి | ప్రై. ఉద్యోగి కాగ్నిజెంట్ |
| పనిచేసే స్థలం | హైదరాబాదు |
| విద్యార్హత | BE / B.TECH |
| ప్రాధాన్యత | బీటెక్, వైజాగ్, విజయనగరం, శ్రీకాకుళం |

| | |
|---|---|
| పేరు | హారిత పట్నాయక్ |
| ఇంటిపేరు | దవ్వీరు |
| తండ్రి పేరు | డి.మన్మధరావు |
| గోత్రం | కణ్వ |
| పుట్టిన తేది | 5-Oct-1996 |
| నక్షత్రం | పునర్వసు |
| ఎత్తు | 5' 5" |
| రంగు | తెలుపు |
| వృత్తి | పని చేయటం లేదు |
| పనిచేసే స్థలం | |
| విద్యార్హత | BCA |
| ప్రాధాన్యత | |



| | |
|---|---|
| పేరు | చంద్ర మౌళి |
| ఇంటిపేరు | ఆదివిష్ణు |
| తండ్రి పేరు | ఎ.వి.సాంబశివరావు |
| గోత్రం | కౌశపాత్రస్య |
| పుట్టిన తేది | 1-Jan-1979 |
| నక్షత్రం | శ్రావణ |
| ఎత్తు | 5' 8" |
| రంగు | గోధుమ రంగు |
| వృత్తి | ప్రభుత్వ సర్వీస్ ఎలక్ట్రికల్ డిపార్ట్మెంట్. |
| పనిచేసే స్థలం | ఏలూరు పశ్చిమ గోదావరి |
| విద్యార్హత | ME / M.TECH |
| ప్రాధాన్యత | 2వ వివాహం, సంతానం లేని వితంతువు |

| | |
|---|---|
| పేరు | భరద్వాజ్ |
| ఇంటిపేరు | డొంకాడ |
| తండ్రి పేరు | సత్యనారాయణ |
| గోత్రం | భరద్వాజ |
| పుట్టిన తేది | 20-Feb-1982 |
| నక్షత్రం | పూర్వాషాడ |
| ఎత్తు | 5' 8" |
| రంగు | గోధుమ రంగు |
| వృత్తి | ప్రై. ఉద్యోగి లా కాలేజ్ |
| పనిచేసే స్థలం | సబ్బవరం |
| విద్యార్హత | B.ED |
| ప్రాధాన్యత | DOB - '83-87 , డిగ్రీ పైన, పాన్-ఇండియా |

| | |
|---|---|
| పేరు | అచ్యుతరావు (రవి) |
| ఇంటిపేరు | పోరం |
| తండ్రి పేరు | పి.వి.ఎ.ఎస్.ఎన్.నారాయణ |
| గోత్రం | గౌతమ |
| పుట్టిన తేది | 21-Jul-1984 |
| నక్షత్రం | అశ్విని |
| ఎత్తు | 5' 8" |
| రంగు | గోధుమ రంగు |
| వృత్తి | ప్రై. ఉద్యోగి ప్రైవేట్ పాఠశాల + వ్యాపారం |
| పనిచేసే స్థలం | గజపతినగరం |
| విద్యార్హత | B.SC |
| ప్రాధాన్యత | DOB-"85-"90, గృహిణి |

| | |
|---|---|
| పేరు | అనిల్ కుమార్ |
| ఇంటిపేరు | కుప్పనగరి |
| తండ్రి పేరు | స్వర్గీయ షణ్ముఖ రావు |
| గోత్రం | ఉలిశెట్టిశ్వర |
| పుట్టిన తేది | 9-Nov-1986 |
| నక్షత్రం | శ్రావణ |
| ఎత్తు | 5' 8" |
| రంగు | గోధుమ రంగు |
| వృత్తి | వ్యాపారం పంపిణీ & పాడి పంట్ల విక్రేత |
| పనిచేసే స్థలం | శ్రీకాకుళం |
| విద్యార్హత | B.COM |
| ప్రాధాన్యత | పాన్-ఇండియా, స్నేహపూర్వక కుటుంబం |

| | |
|---|---|
| పేరు | హరి నరసింహ రావు |
| ఇంటిపేరు | పక్కి |
| తండ్రి పేరు | స్వర్గీయ పక్కి ప్రసాద్ రావు |
| గోత్రం | భరద్వాజ |
| పుట్టిన తేది | 25-Jan-1989 |
| నక్షత్రం | ధనిష్ఠ |
| ఎత్తు | 5' 8" |
| రంగు | తెలుపు |
| వృత్తి | ప్రై. ఉద్యోగి ఎఫ్ ఐ ఎస్ |
| పనిచేసే స్థలం | బెంగుళూరు |
| విద్యార్హత | 10TH / SSC |
| ప్రాధాన్యత | DOB-"92-"95, పాన్-ఇండియా |

### మరిన్ని ప్రొఫైల్స్ ఆన్ లైన్ లో

ఈ పేజీలో కొన్ని ప్రొఫైల్స్ మాత్రమే ఇవ్వడం జరిగింది, కేవలం మీకు ఒక అవగాహన ఇవ్వడానికి. ఇంకా అనేక ప్రొఫైల్స్ కొరకు సందర్శించండి:

https://skiv.online/VivahaVedika/

SISTAKARANAM IKYAVEDIKA
ONE DIGITAL PLATFORM FOR ALL SISTAKARANAMS

*ఇంకా అనేక ప్రొఫైల్స్ కొరకు సందర్శించండి: https://skiv.online/VivahaVedika/ ... వివరాలకు సంప్రదించండి: నరేష్ దశిమంత్రి - 96405 67625*

# సౌందర్యమస్తు

## హెల్త్ ఎవేర్ నెస్ సీరీస్ – 4

### థైరాయిడ్ వ్యాధిపై అవగాహన - డాక్టర్ కుప్పిలి సురేష్ బాబు

**( World Thyroid Day May 25)**



ఇటీవల కాలంలో చాలా వ్యాధులు జనాలను ఇబ్బందులు పేడుతున్నాయి అందులో ప్రధానమైనది థైరాయిడ్ వ్యాధి. శరీరంలోని ముఖ్యమైన గ్రంధిల్లో థైరాయిడ్ గ్రంధి ఒకటి. ఇది సీతాకోక చిలుక ఆకారంలో గొంతు మధ్య భాగంలో మెడ ముందు భాగంలో ఉంటుంది. ఇది శరీరంలో ప్రతి కణానికి కావాల్సిన హార్మోనులను అందిస్తుంది, అయితే ఈ థైరాయిడ్ హార్మోను ఎక్కువ లేదా తక్కువ అయిన దాన్నిబట్టి ఆరోగ్యంపై ప్రభావం పడుతుంది. సాధారణంగా ఏ వ్యాధి నుండి నైనా ఇబ్బందులు ఎదురరోకోకుండ ఉండాలంటే తగిన జాగ్రత్తలు తీసుకోవాలంటే దానికి సంబంధించిన అవగాహన ఉంటేనే అప్పుడు మాత్రమే దానిని నియంత్రించగలము.

థైరాయిడ్ గ్రంధి శరీర జీవన క్రియలను క్రమబద్ధం చేస్తుంది. థైరాయిడ్ హార్మోను తగ్గితే దానిని హైపోథైరాయిడిజం అని అంటారు. అలాగే థైరాయిడ్ హార్మోన్ పెరిగితే దాన్ని హైపర్ థైరాయిడిజం అంటారు. హైపర్ థైరాయిడిజం లక్షణాలు ఏమనగా - గుండె దడ, గుండె వేగంగా కొట్టుకోవడం, ఆకలి పెరగడం, జ్వరంగా ఉండడము, మనిషి సన్నంగా ఉండడం, రోజుకి విసర్జన మూడు నాలుగు సార్లు రావడం, ఒళ్ళు వేడిగా ఉండడం, కాళ్లు చేతులు వణకడం, కాళ్లవాపులు, చర్మం పొడిబారడం, నెలసరి సరిగా రాకపోవడం, జుట్టు రాలిపోవడం, కండరాలు, ఎముకలు క్షీణించడం, అలాగే హైపోథైరాయిడిజమ్ లక్షణాలు ఏమనగా - అలసట, ఆయాసము, నిరాశ నిస్పృహలు, చలిని తట్టుకోలేకపోవడం, ఏకాగ్రత లోపించడం, మలబద్ధకము, చర్మము, జుట్టు పొడి బారడం, కాళ్ళు చేతులు తిమ్మిర్లు, ఆ కారణంగా బరువు పెరగడం, జీవక్రియలలో అసమతుల్యత, ఏర్పడడం, థైరాయిడ్ వ్యాధి కారణాలు ఏమనగా - అనువంశికంగా అనగా వారసత్వంగా రావడం, జీన్స్ లోపం వలన, మానసిక ఒత్తిడి, ఆందోళన, పిట్యూటరీ గ్రంధి స్రావాలు లోపము.

థైరాయిడ్ వ్యాధి యొక్క పరిణామాలు అన్ని అవయవాలపై ఉండును ముఖ్యంగా బి.పి పెరగడం, షుగర్ రావడం, గొంతు బొంగురు పోవడం, నెలసరులు సరిగ్గా రాకపోవటం, గర్భవతుల్లో థైరాయిడ్ వస్తే గర్భస్రావం అయ్యే అవకాశం ఉంటుంది, ఈ వ్యాధి ప్రభావం గుండె పైన, కాలేయం, పైన మూత్రపిండాలపైన, చర్మంపైన, థైరాయిడ్ గ్రంథిలో వాపు రావడాన్ని గాయిటర్ అంటారు. ఈ వాపు థైరాయిడ్ రెండు లోబ్స్ కు సంబంధించి ఉంటే దానిని మల్టీ నొడ్యు లర్ గాయిటర్ అంటారు. ఒక్కొక్కసారి థైరాయిడ్ గ్రంథిలో చిన్న చిన్న కాయలు ఏర్పడి అవి థైరాయిడ్ క్యాన్సర్ గా మారే అవకాశం ఉంది. ఇది మహిళల్లో ఎక్కువ వస్తుంది.

వ్యాధి నిర్ధారణ పరీక్షలు ఏమనగా - టి3, టి4, టి ఎస్ హెచ్ రక్త పరీక్షలు, థైరాయిడ్ ఆల్ట్రాసౌండ్ స్కానింగ్, వివిధ రకాల రక్తపరీక్షలు, fnac, బయాప్సీ పరీక్షలు. వ్యాధి నివారణ చికిత్స ఏమనగా - వ్యాధిని ముందుగానే గుర్తించి వైద్యం చేసుకుంటే ఇది ప్రాణాంతకమైన వ్యాధి కాదు. తల్లికి ఉంటే బిడ్డకు కూడా వచ్చే అవకాశం ఉంటుంది. దీనిని కంజెనిటల్ హైపోథైరాయిడిజమ్ అని అంటారు, కనుక తల్లి గర్భవతిగా ఉన్నప్పుడే వైద్యుని సంప్రదించి తగిన జాగ్రత్తలు తీసుకోవాలి, అవసరమైతే థైరాయిడ్ ఆపరేషన్ చేస్తారు. మరీ అవసరమైతే రేడియో అయోడిన్ థెరపీ చేస్తారు,

అన్ని రకాల క్యాన్సర్ లాగా థైరాయిడ్ క్యాన్సర్ కూడా ఉంది, ప్రపంచ థైరాయిడ్ వ్యాధి దినోత్సవము సందర్భంగా సమాజ సేవలో భాగంగా ది పిఎంపి అసోసియేషన్ ఆఫ్ ఇండియా విశాఖ జిల్లా- కన్వీనర్ - ప్రజా వైద్యులు - డాక్టర్ కుప్పిలి సురేష్ బాబు థైరాయిడ్ గ్రంధి యొక్క లక్షణాలు, కారణాలు, నివారణ, చికిత్స, పరీక్షల గురించి విపులంగా తెలియజేశారు, తన వైద్య సేవలు 24 గంటలు అందుబాటులో ఉంటాయని తెలిపారు.

## కర్బూజాపండు గురించి మీకు తెలుసా?

కర్బూజా సహజమైన వ్యాకులత నివారిణిగా పేరు పొందింది. అధిక పొటాషియం కంటెంట్ కారణంగా, ఈ పండు హృదయ స్పందనను సాధారణీకరించడంలో సహాయపడుతుంది మరియు మెదడుకు మరింత ఆక్సిజన్‌ను తీసుకునేలా శరీరాన్ని ప్రేరేపిస్తుంది.




## లవంగం టీ యొక్క ప్రయోజనాలు

ఈ సింపుల్ లవంగం టీ నోటిలోని బ్యాక్టీరియాను చంపుతుంది, ఊపిరితిత్తుల నుండి శ్లేష్మాన్ని బయటకు తీస్తుంది, మరియు రోగనిరోధక శక్తిని ఇస్తుంది.

తయారు చేయు విధానం: 1/2 అంగుళాల అల్లం, 1 దాల్చినచెక్క కర్ర మరియు 1/4 టీస్పూన్ లవంగాలను 3 కప్పుల మరుగుతున్న నీటిలో వేయండి. మితంగా ఉడకబెట్టండి మరియు 5 నిమిషాల పాటు నాననివ్వండి. వడకట్టి చల్లారనివ్వండి. కొద్దిగాతేనె కలిపి (కావాలంటే), ఆనందించండి!



# మీ మాట!

## లేఖ పాఠకులకు పిలుపు

- "మీ మాట" అనేది పాఠకులు వారి సంతోషం, కోరిక, సూచనలు, భావోద్వేగాలు, వేదన, విమర్శ మొదలైనవాటిని పూర్తిగా శిష్టకరణాల అభివృద్ధికి సంబంధించిన ఒక పేజీ.
- మన కమ్యూనిటీ ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని అభిప్రాయాలు, సూచనలు మరియు లేఖ నుండి అంచనాలను కూడా వ్యక్తపరచవచ్చు.
- మీ ఉత్తరము మీకు అనుకూలమైన ఆంగ్లం, తెలుగు లేదా రెండింటిలోనూ ఉండవచ్చు. విషయానికి శీర్షిక (హెడ్డింగ్) ఉండాలి. పంపినవారు తప్పనిసరిగా అతని/ఆమె పూర్తి పేరు, SK అసోసియేషన్‌లో పదవి ఏదైనా ఉంటే, స్థలం మరియు ఫోన్ నంబర్‌ను తప్పనిసరిగా పేర్కొనాలి.
- ప్రచురణ నుండి ఏదైనా ఉత్తరాన్ని తిరస్కరించే హక్కు "లేఖ"కి ఉంది.
- మీరు మీ ఉత్తరాన్ని ఈమెయిల్‌కి lekha@skiv.online లేదా WhatsApp 8712715448 లేదా 8074800939 పంపవచ్చు.

## లేఖ తరువాతి తరాలవారికి స్ఫూర్తినిస్తుంది

డాక్టర్ మనోజ్ పట్నాయక్ గారి అభిప్రాయం:

కుటుంబ వాట్సాప్ గ్రూప్ నుండి ప్రతినెలా పంపించే "లేఖ"ను నేను గత 2, 3 సంవత్సరాలు, అంతకన్న ఎక్కవ రోజులనుండి ఆసక్తిగా చదువుతుంటాను. కుటుంబ వాట్సప్, NRI సిష్టకరణం వాట్సప్ గ్రూప్, ఫేస్ బుక్ మరియు మీ వెబసైట్ నుండి పంపించే లేఖ కోసం ఎదురు చూస్తూవుంటాను.

వందన ఆదివిష్ణు గారి అమోఘమైన ఆలోచన, కృషి, సమయం అమూల్యమైనవి. నేను నా తల్లదండ్రులతో, కుటుంబ సభ్యులతో, బంధువులతో మరియు సంఘ సభ్యులతో లేఖ కు సంబంధించిన విషయాలను పంచుకుంటుంటాను.

గత నెల ప్రచురింపబడిన లేఖలో నా కుమారుడు శ్రీ నంద్ పట్నాయక్ ని ప్రతిభను గుర్తించినందుకు ధన్యవాదాలు. ఈ విధమైన గుర్తింపు తరువాతి తరాలవారికి స్ఫూర్తినిస్తుంది. మన సంఘం గొప్పగా కీర్తింపబడుతుంది. మరోసారి లేఖ కుటుంబానికి ధన్యవాదాలు.

*-డాక్టర్.మనోజ్ పట్నాయిక్, ఎమ్. డి.(డబ్బీరు)*
*ఇంటర్నల్ మెడిసిన్ ఫిజిషియన్, న్యూయార్క్. యు.ఎస్. ఎ.*

## కుల సంఘాలు జనగణన చేయాలి

లేఖ ఎడిటోరియల్ టీం వారికి నమస్కారం.

గత కొన్నేళ్లుగా మీరు చేస్తున్నటువంటి ఈ డిజిటల్ పత్రిక ఎంతో ప్రాచుర్యాన్ని పొందడమే కాకుండా శిష్టకరణ కులాన్ని తేజవంతం చేస్తుంది అనడంలో సందేహం లేదు.

మీ ద్వారా మన కుల సభ్యులందరికీ ఒక మనవి చేసుకుంటూ ఉన్నాము. ఒక పాఠశాలలో ఎంత మంది విద్యార్థులు ఉన్నారో అని తెలిస్తే వారికి అందించే మిఠాయిలు సంఖ్య తెలిసి అన్ని స్వీట్స్ కొంటాము. అదేవిధంగా ఒక కులంలో నిరుపేదలు ఎంతమంది ఉన్నారు, విద్యావంతులు ఎంతమంది ఉన్నారు, ఇటువంటి లెక్క తెలిస్తే వారికి అవసరమైన సదుపాయాలు కల్పించడానికి కుల సంఘాలకు వీలవుతుంది. ప్రభుత్వానికి ఒక మెమొరండం ఇవ్వడానికైనా మన కులం బలం ఎంతో తెలియాల్సిన అవసరం ఎంతైనా ఉంది. అందువలన ప్రతి జిల్లాలోనూ ప్రతి మండలంలోనూ మన శిష్టకరణం కుల సంఘాలు ఆయా పరిధిలోని జనగణన చేయాలి అని నేను విజ్ఞప్తి చేస్తున్నాను.

*ఇట్లు*
*మానాపురం సురేష్ కుమార్*
*ఫౌండర్ చైర్మన్ శిష్టకరణం ఫౌండేషన్*

## మన వారి బిసినెస్ న్యూస్ కూడా కవర్ చెయ్యాలి

శిష్టకరణంలేఖ జూలై2023 సంచిక బోలెడు వార్తలను మోసుకొచ్చింది.బెంగళూరుకు చెందిన శ్రీ రాజేటి రామ్ జీ పట్నాయక్ గారితో ముఖాముఖి స్ఫూర్తిదాయకం, ఐయేయస్ 315 ర్యాంకర్ చి. నౌపడ ఆశ్రిత గురించి లేఖ కవరేజికూడా యువతీయువకులకు స్ఫూర్తిదాయకం.

శిష్టకరణఓబిసిగురించి ముఖ్యమైన అభిప్రాయాలను మొదటిపేజీలో క్లుప్తంగా తెలపడంబాగుంది.

కాలం అన్నిటికి సమాధానం చెబుతుంది. ఉందిలే మంచికాలం ముందుముందునా అంటూ శ్రీ జె వి చంద్రబాబు రాసిన చక్కని సంపాదకీయం హైలైట్. రాజకీయాల్లో మనవాళ్ళు, శిష్టకరణాలలో రచయితలు ఎంతమందున్నారో తెలిపిన వ్యాసం బాగున్నాయి. హెల్త్ సీరీస్ లో గుండెనొప్పి లేదా గ్యాస్ట్రిక్ నొప్పిని ఎలా గుర్తించవచ్చునో వివరంగాతెలిపారు. మన శిష్టకరణ చిన్నారుల ప్రతిభ కవరేజి బాగుంది.

అయితే ఈ సంచికలో బాగా వెలితి, ఒక్క బిజినెస్ మేన్ నిగాని, బిజినెస్ వార్తలుగానీ కవర్ చేయకపోవడం గమనించాలి. ప్రతినెలా తప్పక ఒక అరపేజీ అన్నా మన శిష్టకరణ సక్సెస్ ఫుల్ బిజినెస్ మేన్ లగురించి కవరేజి ఇస్తే కొత్తగా వ్యాపారాలు ప్రారంభించేవారికి స్ఫూర్తిగా ఉంటుంది.

*సదాశివుని లక్ష్మణరావు*
*విశాఖపట్నం92477-83307*
*2-7-2023*

## మునుపటి లేఖ సంచికలు

లేఖ మునుపటి సంచికలను శిష్టకరణం ఐక్యవేదిక వెబ్‌సైట్‌లో ఇక్కడ చూడవచ్చు.

# ఐక్యవేదిక విశేషాలు

## శిష్ట కరణం ఐక్యవేదిక - ఒక యథార్థ ప్రపంచ వేదిక

### వెబ్ సైట్

https://skiv.online




2021 లో ఉగాది రోజున ప్రారంభించిన మన వెబ్ సైట్ శిష్టకరణ సమాజ విశేషాల ఒక భారీ భాండాగారం. ఇందులో తాజా వార్తలు, వివిధ సంఘాల కార్యకలాపాలు, ప్రముఖుల వ్యక్తిత్వవర్ణన, మన చారిత్రక విషయాలు, మరెన్నో ఇతర విశేషాలు క్రమం తప్పకుండా అప్డేట్ చేయబడుతున్నాయి.



వెబ్ సైట్ కు సంబంధించిన ఏవైనా వివరాలకు భరత్ వికాస్ (82976 71717) ను సంప్రదించండి.

### ఫేస్ బుక్ పేజీ

https://www.facebook.com/sistakaranam.community

నవంబర్ 2020 లో మన పేస్ బుక్ పేజీని ప్రారంభించడం ఐక్యవేదిక మొదటి డిజిటల్ ప్రయత్నాలలో ఒకటి. నేడు వందలాది మంది ఫాలోవర్స్ ఉన్న ఈ పేజీ, మన చుట్టూ జరిగే వివిధ సంఘటనలపై తరచూ పోస్టులు పెట్టే క్రియాశీల పేజీ.






ఫేస్ బుక్ పేజీకి సంబంధించిన వివరాలకు యజ్ఞ వివేక్ (63018 56878)ను సంప్రదించండి.

### వివాహ వేదిక

https://skiv.online/VivahaVedika

మన వెబ్ సైట్ లో భాగమైన వివాహ వేదిక ఇప్పుడు 500కు పైగా ప్రొఫైల్స్ తో, విలక్షణ మైన సెర్చ్ ఫీచర్లు, వినియోగ దారులు నేరుగా ప్రొఫైల్స్ అప్ లోడ్ చేసే సదుపాయాన్ని కలిగి ఉంది.





వివాహ వేదికకు సంబంధించిన ఏవైనా వివరాలకు నరేష్ దశిమంత్రి (96405 67625)ను సంప్రదించండి.

## శిష్టకరణం లేఖ డిజిటల్ మాసపత్రిక జూలై 2023 నెలది చూశారా? ప్రత్యేకత గమనించారా?

దేశవిదేశాలనుండి ఎంతో మంది శిష్టకరణ పాఠకుల్ని కలిగి ఉన్నతమైన విలువలతో, నలుమూలలనుండి సేకరించిన సమాచారంతో క్రమం తప్పకుండా ప్రతి నెలా మొదటి ఆదివారంనాడు ప్రత్యక్షమయే మన శిష్టకరణం లేఖ కొత్తగా పాఠకులైన మీయొక్క అమూల్యమైన అభిప్రాయాలు, సూచనలు, సలహాలు తెలుసుకునేందుకు మీ మాట SPEAK OUT అనే శీర్షికను ప్రారంభించినది. పాఠకులు తమ అభిప్రాయాలను ఫీడ్ బ్యాక్ ను సంక్షిప్తంగా రాసి పంపండి.

వివరాలకు జూలై2023 నెల లో పేజి 23 ను చూడండి. ఇది ప్రతి నెలా ఉపాంత్య పేజీ (చివరకు ముందటి పేజీ) లో వస్తుందని భావించవచ్చు.

మీరు మన లేఖపై ఫీడ్ బ్యాక్ ని ఈమెయిల్ lekha@skiv.online కుగానీ లేదా WhatsApp 8712715448 లేదా 8074800939 కు పంపించండి. (తెలుగులోగానీ, ఇంగ్లిషులోగాని.)

*సదాశివుని లక్ష్మణరావు*

*విశాఖపట్నం*

*3-7-2023*

## ఐక్యవేదిక సభ్యులు, ఇతర లేఖ సహకర్తలు


సురేష్ డబ్బీరు
96749 74097


మహేశ్వర్ నాగుమంత్రి
98930 31580


శ్రీనివాస లుంబూరు
78694 79400


బాల గంగాధర్ మంత్రి
90467 86101


చంద్రమౌళి డబ్బీరు


అవిలాల శ్రీధర్


అనంత ప్రసాద్ డొంకాడ


విజయ కుమారి జె


రష్మీ పట్నాయక్


జలజ బెహరా


శశికళ పట్నాయక్


శ్రవణ్ రాయగడ

## లేఖ సంపాదకీయ బృందం

ముఖ్య సంపాదకులు


చంద్రబాబు జేవీ
80748 00939

గౌరవ సంపాదకులు


సదాశివుని లక్ష్మణ రావు
92477 83307

ముఖ్య ప్రచురణ కర్త


వందన ఆదివిష్ణు
80560 18566

ఉప ప్రచురణ కర్త


దశమంతరావు శిల్ప

సహ సంపాదకులు


రవి కరకవలస
96522 33372


నరసింహారావు మంత్రి
87127 15448


ఆర్తి పట్నాయక్
83191 11213

స్థాపక ప్రచురణ కర్త


నరహరినాథ్ శేఖరమంత్రి
98814 03533